2.	High Level Reservoir (Water Works) ...	11,154.91
3.	Street Lights ...	9,521.65
	Total ...	39,563.23

The supply is being continued and no further notice of disconnection has been issued.

The statement of the Hon. Member that a payment of Rs. 50,000 was made by the Municipality towards the cost of street lights extensions is not correct. The Municipality actually paid the following amounts on two occasions towards the cost of street lights extensions.

		Rs. nP.	
1.	In the year 1952 ...	26,408.57	(equivalent to O. S. Rs. 30,810).
2.	In the year 1959 ...	7,300.00	
	Total ...	33,708.57	

The above amount collected towards cost of street light extensions are not adjustable towards C. C. charges

as per the procedure in existence in Telangana area before 1-3-1963. A representation has been received from the Municipality for the adjustment of an amount of Rs. 20,000 out of Rs. 26,408.57 nP. paid by them during 1952 towards consumption charges and the issue is under examination of the State Electricity Board.

శ్రీ సి. వాసుదేవరెడ్డి (హసన్‌పర్తి) :— అధ్యక్షా, పోయినమాసం జూన్‌లో సమితి ఎలక్షన్లు జరిగినపుడు జరిగిన దురదృష్టకరమైన సంఘటన అక్కడ పోలీసువారు పూర్తిగా అధికార వర్గానికి సహకరించడానికి నిర్ణయం చేసుకుని పంచాయితీ బోర్డులో రానివానిని సమితి ప్రెసిడెంటుగా చేయడానికి ప్రయత్నం చేశారు. ఆందులో అమాయకులైన ప్రజలపై లాఠీచార్జిచేసి బాధ పెట్టడం జరిగింది. ముందు నుంచి సర్‌పంచ్‌లను తీసుకుపోవడం జరిగింది. 25 వరకు భార్యా బిడ్డలకు బంధువులకు ఎక్కడ వున్నది తెలియదు. దానినిబట్టిచూస్తే అధికారవర్గం ఎన్నికలు ఎట్లా జరిపినది తేటతెల్లం అవుతుంది. ఇటువంటి విషయాలు దృష్టికి తెస్తే చర్య తీసుకుంటామని ప్రతిమంత్రి ఇక్కడ floor మీద చెబుతూంటారు, కాని ఇక్కడ ఉన్న కేబినెట్ మంత్రులకే చేయి ఉందని చెప్పక తప్పదు.

Re :— Lathi charge by Police in Parkal.

The Minister for Law (Sri P. V. Narasimha Rao) :— Sri P. Dharma Reddy, Chairman, Zilla Parishad of Warangal District, presented a petition on 15-6-1964 to the Superintendent of Police complaining that his rival group headed by Sri K. Indrasena Reddy was contemplating to do harm to him and his supporters while going from Hanumakonda to Parkal for participating in the Parkal Panchayat Samithi elections on 26-6-1964. As verification corroborated the apprehension, the Police sent an escort party consisting of half-section of Armed Reserve under the charge of Town Inspector of Warangal to escort the jeep and a private bus in which Sri Dharma Reddy and his followers were going. Adequate bandobust arrange-

ments were also made at Parkal. When the followers of Dharma Reddy were getting down from the bus and going into the Office of the Block Development Officer at about 9-50 a. m. on 20-6-1964, the rival group headed by Sarvashri K. Indrasena Reddy, B. Rami Reddy, Ramabrahmam, D. Lakshmana Rao and K. Suguna Reddy and others, who were already waiting there attacked Dharma Reddy and Ramireddy of Hanumakonda and beat him. People from all directions rushed to the scene and there was pandemonium. Sri Suguna Reddy received a simple injury in that pandemonium. The S. I., Parkal, S. I, Mogullapalli, the Town Inspector of Warangal and the Circle Inspector, Parkal, rushed to the spot and pushed back the crowd and allowed only Sarpanches to enter the office of the B. D. O. for Samithi elections. The Police did not resort to lathi charge. The allegation that the people were beaten indiscriminately by the Police is not true.

Sri Dharma Reddy was co-opted as Member of the Parkal Panchayat Samithi thereafter and he was declared elected as President of the Parkal Panchayat Samithi.

re : Spreading of Cholera in Khammam and surrounding villages

శ్రీ ఎన్. మోహనరావు (ఘన్‌పూర్) :—అధ్యక్షా, రాష్ట్రంలో రెండు జిల్లాలలో కలరా ప్రారంభమైనది. ఏడెనిమిది మంది చనిపోయారు, భువనగిరి ఖమ్మంలో. ఇది తీవ్రమయిన వ్యాధిగా రాకముందే రాష్ట్ర వ్యాప్తంగా చర్య తీసుకోవలసిన అవసరముంది. ఎందుకంటే ఈ సంవత్సరం మొత్తం దేశవ్యాప్తంగా కలరావచ్చే ప్రమాదం ఉందని కేంద్రప్రభుత్వానికి సంబంధించిన ఆరోగ్యశాఖవారు ప్రకటించడం జరిగింది. ప్రక్క రాష్ట్రాలైన బొంబాయి, మైసూరు రాష్ట్రాలలో కలరా ఉన్నట్లు వార్తలు చదివాము. పూర్తిగా ఆయిపోయిన తరువాత చర్య

తీసుకోవడం కాకుండా వెంటనే చాల త్వరగా గ్రామాలలో ప్రజలకు కావలసిన సహాయం చేయడంకోసం ప్రభుత్వం కదలాలని చర్య తీసుకోవాలని, ప్రత్యేకంగా ఆరోగ్యశాఖవారు తీసుకోవలసిన చర్యలు చాలా ఉన్నాయి. మొదట తాత్కాలం చేయడం తరువాత కదలడం అలవాటుగా ఉంది. వెంటనే కదలవలసిన అవసర ముంది.

శ్రీ ఎన్. ప్రసాదరావు:— అధ్యక్షా, ఖమ్మంలో ప్రత్యేకంగా, మొత్తం జిల్లా వ్యాప్తంగా ప్రమాదకరంగా తయారైనది. దప్పటికి దాదాపు 15–20 కేసులిలాగ రిపోర్టు అయినవి. సువ్వలగూడెం, నేలకొండపల్లి, ఖమ్మం, కొండవనమూన మొదలైన అనేక గ్రామాలలో కలరా వ్యాధి తీవ్రంగా వ్యాపించడం జరిగింది. ముందుగా ఆరోగ్యశాఖాధికారులు ప్రమాదం ఉంది. జాగ్రత్తఅని హెచ్చరించినప్పటికి ప్రజలు తమంతట తాము జాగ్రత్తలో ఉన్నా ప్రభుత్వము ఎక్కువ జాగ్రత్తి తీసుకోవలసినబాధ్యత ప్రభుత్వంపైన ఉంది. అవసరమైన మందులు గాని staffగాని ఈ ప్రమాదాన్ని ముందుగా నివారించడానికి ప్రభుత్వం సక్రమమైన చర్యలు తీసుకోనందున అనేక గ్రామాలకు వ్యాపించే ప్రమాదం ఉంది. మరణాల దృష్ట్యాగాని వ్యాధి వ్యాపించే దృష్ట్యాగాని staffను medicineను ఎక్కువగా పంపించాల్సిన అవసరముంది కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా దీనిమీద ఆలోచించాలని కోరుతున్నాను.

The Minister for Health (*Sri Y. Sivarama Prasad*):-Mr. Speaker, Sir, the outbreak of Cholera in Khammam Town has been reported to the District Health Officer on 22–6–1964. On 21–6–1964 the first case has occured and probably has infected the river water supply which is the main source of water supply to the town. Upto 6–7–1964 the total attacks were 95 and deaths were 13. 13,989 inoculations have been carried out in and around Khammam. The District Health Officer has arranged inoculations in 25 villages which covers not only 5 miles area but also villages outside the 5 miles area. All the wells in the infected locality have been chlorinated. Arrangements for

isolation of patients have been done in the District Headquarters Hospital in the building available for establishment of Tuberculosis ward A lakh doses of anti-cholera drugs have been kept with the District Health Officer always for immediate supply to the District Health Staff. Analysis of sample of motion sent from cases has been reported to be negatived by the Director, Institute of Preventive Medicine, Hyderabad after biological examination. Water samples have been taken from the river and also from the terminal taps in the locality and the bacteriological analysis is in progress. Arrangements have been made within the blocks of the District for the purchase of medicines and bleaching powder and other ancilliary drugs by the District Health Officer. There is no inadequacy of the staff in the District and the District Health Officer has mobilised the district staff in and around Khammam and taken preventive measures.

As regards villages around Khammam, three villages have been reported including Nelakondapalli, Guvvalagudem. Till 10-7-64 in the villages 15 cases and 2 deaths have been reported. The Assistant Director of Public Health from the Directorate of Public Health was deputed to supervise and guide the District Health Officer. The Regional Assistant Director of Public Health and the Assistant Director of Public Health, B. C. G. also visited the District during the outbreak. It has been reported that there is adequate stock of anti-cholera drugs and the District Health Officer has been organising control measures quite effectively. The Public Health Directorate is also watching the situation which is not at present so severe.

Regarding Nalgonda District there is no report of cholera in Devarakonda Taluk. There are sporadic incidents of cholera in Bhongir Taluk and Peddavura Samithi of Miryalguda Taluk. The Assistant Director of Public Health, National Small-Pox Eradication Programme has personally visited the cholera-affected areas and reported that action by the District Health Officer is up to the mark. The District Health Officer is camping in the affected areas supervising the control measures, assisted by the Health Officer in charge of primary health centres and the reserve epidemic staff. Since there were sporadic cases in camp areas of Nagarjunasagar Canals, the Asst. Director of Public Health, Nagarjunasagar has organised preventive measures and he himself is camping in the inefected localities and supervising the control measures. Arrangements have also been made for shifiting the cholera patients to the Isolation Hospital at Nagarjunasagar both from the camp sites as well as the nearby villages when cases are reported. Intensive action has been taken to control cholera and all the staff have been pooled and they are camping in the infected localities supervising the preventive measures themselves.

re : Non-transfer of Cattle pounds and Porambokes to Gram Panchayats in some districts

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— అధ్యక్షా, ఇది Law ప్రకారంగా cattle poundsను, Hill porambokesను గ్రామ పంచాయితీలకు వెళ్ళాలని ఉన్నప్పటికికూడా ఏదో notification లేదనో లేకపోతే instructions లేవనో కొంపైన పంచాయితీలకు ఈ cattle pounds, Hill po-

rambokes రిసిన్యూ డిపార్ట్‌మెంటువారు యివ్వడం లేదు. అందుకోసం గవర్న్‌మెంటు దృష్టికి తీసుకురావడంకోసం ఇది ప్రతిపాదన చేశాను.

శ్రీ యం. యన్. లక్ష్మీనరసయ్య :—ఇదివరకు రెండు ఆక్టులు ఉండేవి. తెలంగాణా గ్రామ పంచాయితీ ఆక్టు అండ్ ఆంధ్ర గ్రామ పంచాయితీ ఆక్టు. తెలంగాణా ఆక్టు ప్రకారం ఈ cattle pounds అన్నీ Village Panchayat కే ఉండె. కాని ఆంధ్ర ఆక్టు ప్రకారం లేకుండె. Integrated Bill తెచ్చుకున్నామే అందులో సెక్షను 61 ప్రకారంగా cattle pounds అన్నీ గ్రామ పంచాయితీల ఆధీనంలో ఉంటాయని పెట్టుకున్నాం. వేరుగా ఆజ్ఞలు పంపవలసిన అవసరం లేదు. అందరూ అమలులో పెట్టవలసినదే, పెడుతున్నారు, complaints రాలేదు. కాని విశ్వనాధంగారు కృష్ణాజిల్లాలో ఇటువంటిది నా దృష్టికి వచ్చిందని చెప్పినారు. ఆక్టు అమలు వచ్చినప్పటినుంచి తప్పకుండా ఆంధ్రలో కూడ అమలులో పెట్టారు, అయినప్పటికీ వారు లెటరు యిచ్చినతరువాత మేము immediateగా ఆర్డర్సు కృష్ణా కలెక్టరుకేకాకుండా ఇతర కలెక్టర్సుకి మీరు implement చేస్తున్నారు కనుక ఒకవేళ చేయకపోతే తప్పకుండా చేయవలసిందని ఆర్డర్సు యిచ్చినాము.

శ్రీ యం. యన్. లక్ష్మీనరసయ్య :— తరువాత పోరంబోకులు విషయము వుంది. తక్షణమే విలేజి పంచాయితీలకు hand over చేయాలని orders ఇచ్చాము.

re: Incident that occurred during the Consumer Co-operative Society elections in Vijayawada.

శ్రీవి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, ఈ నెల 6వ తారీఖున విజయవాడ సెంట్రల్ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు జరిగినవి. నిన్న మంత్రిగారు సమాధానము చెబుతూ 2 sets of elections జరిగినవి. మేడపై భాగములో ఒక set, క్రింది భాగములో ఒక set ఎన్నికలు జరిగినవని చెప్పారు. ఈ సెంట్రల్ కో ఆపరేటివ్ స్టోర్సులో 2700 మంది మెంబర్లు ఉన్నారు. కాని అక్కడ నిర్ణయించిన స్థలము చాల తక్కువగా వుంది. సుమారు 398 మంది పట్టే స్థలములోనే 2700 మంది సమావేశము కావాలని నిర్ణయించారు. సంవత్సరము క్రితము ప్రభుత్వము ఒక బోర్డును nominate చేసినది. ఈ బోర్డు చాలాసార్లు సమావేశము కాలేదని, కోరం

కాలేదని, కోరం అయినప్పటికి సమావేశము కాలేదని నిర్ణయాలు జరగలేదని మంత్రి గారికి తెలుసు. ఈ బోర్డులోవున్న సభ్యులను 3 సార్లు సమావేశాలకు హాజరు కాకుండా చేయడమువల్ల ఎక్కువమంది సభ్యులు అస్వస్థత కోల్పోయారని అంటే తిరిగి వారిని ఎన్నుకోవడాన్ని రద్దుచేయాలనే ప్రయత్నము ప్రభుత్వము చేయడము జరిగింది. ఈ పరిస్థితులలో ఎన్నికలకు 5వ తారీకు నిర్ణయించి 2700 మందికి నోటీసులు పంపించాము అని వారు చెప్పారు. మీటింగు సైకుకుముందే కాంగ్రెసు వర్కర్సు సమావేశము అనే పేరుతో లెజిస్లేటివ్ కాన్సిల్ మాజి డెప్యూటీ చైర్మన్ గారు అయిన జి. యస్. రాజుగారి నాయకత్వాన ఆ hallని అంతా ఆక్రమించుకొని కూర్చున్నారు. అక్కడకు అంత క్రితము సెంట్రల్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగావున్న ఖుద్దూస్ గారు వెళ్ళడానికి అవకాశము కలుగచేయలేదు. మిగతా డైరక్టర్సు వెళ్ళడానికి అవకాశము లేదు అని అక్కడకు ఎవరూ వెళ్ళకుండా కాంగ్రెసు వర్కర్సు సమావేశము అనే పేరుతో ఆ స్థలం అంతా ఆక్రమించుకొన్నారని చెబుతున్నారు. ఆ స్టోర్సుకు Executive Officerగా డెప్యూటీ రిజిస్ట్రారును నియమించారు. వారుకూడ ఆ స్టోర్సుకు సంబంధించిన పుస్తకాలు అధ్యక్షులైన ఖుద్దూస్ గారికి ఇవ్వకుండా జి. యస్. రాజుగారికే ఇచ్చారు అని పత్రికా వార్తలనుబట్టి తెలుస్తున్నది. సమావేశము గం॥ 2-30 నిముషాలకు అనుకొన్నారు. సమావేశ సమయానికి hall అంతా నిండి పోయి వుంది. ఖుద్దూస్ గారు, అసెంబ్లీ సభ్యులయిన డా॥ చలపతిరావుగారు పోలీసు వారిదగ్గరకువెళ్ళి ఇది సరియైనది కాదని, మీటింగు సక్రమముగా జరపాలని చెపితే పోలీసువారి సమక్షములోనే జి. యస్. రాజుగారు, చలపతిరావుగారు బాహాటముగా ముష్టియుద్ధానికి చేతులు చాచుకొని ఒకరిని ఒకరు ఛాలెంజి చేసుకొన్నారని పత్రికలలో వచ్చింది. ఆవిధముగా వాతావరణాన్ని చాల ఉద్రిక్తము చేశారని పత్రికా వార్తలనుబట్టి తెలుస్తున్నది. ఒకప్రక్క విజయవాడలో ఉద్రిక్త వాతావరణము వున్న పరిస్థితులలో 2700 మంది సమావేశమై మహాసభకు తక్కువస్థలము నిర్ణయించి, ఎటువంటి అవకాశము కలుగచేయకుండా, పోలీసు బందోబస్తు చేయకుండా, మీటింగును ఏర్పాటుచేయడం జరిగింది. ఆ మీటింగులో పుస్తకాలు అసలు అధ్యక్షులకు ఇవ్వలేదు. ఇంకొకరికి ఇవ్వడం జరిగింది. ఈ విధముగా సమావేశమైన పరిస్థితిలో పోలీసులు లాఠీచార్జి చేయవలసిన పరిస్థితి వచ్చినది. పోలీసు సమక్షములోనే ఒకరిని ఒకరు బెదిరించుకొన్నారని, జి. యస్. రాజుగారు చలపతిరావుగారిని కాలుస్తాను అని అన్నట్లుపత్రికలలో వచ్చింది. తరువాత 'నేను అనలేదు' అని contradict చేసినది పత్రికలలో వచ్చినది. ఏది నిజమో చలపతిరావుగారు చెప్పగలిగితే చెప్ప

వలసిన మనిషి ఇటువంటి పరిస్థితులలో స్టోర్సు ఎన్నికలు జరిగినవి అంటే, కొన్నింట్ మాజీ డెప్యూటీ చైర్మన్, డాక్టర్ చలపతిరావుగారి సమక్షములో ఇటువంటివి జరుగుతున్నవి అంటే ఇది ఉదాసీనముగా చూడవలసిన సమస్య కాదు.

శ్రీ జి. రంగరాజు (ఉండి) :— Point of order, Sir. ఒకవ్యక్తి పేరు ఇక్కడ ఉపయోగించి పేరు చెప్పడము, ఆ మెంబర్లో మెంబరు అయి వుంటే మాట్లాడడానికి వీలుంటుంది. అది లేకుండా మెంబరు లేక్కడ లేని సమయములో పేరు ఉదహరించి మాట్లాడవచ్చునా అని అడుగుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఈ పత్రికలలోపడ్డ వార్తలను తీసుకొన్నాను. వారు contradict చేసిన స్టేటుమెంటు చెప్పాను. నిన్న మంత్రిగారు సమాధానము చెబుతూ Advocate General opinion అడిగినట్లు, వారి opinionతో సహా ఇక్కడ పెడతాము అని చెప్పారు కాని పరిస్థితులు చిత్రముగా వున్నవి. రెండు ముఠాలు ముఖ్యమంత్రిగారి గదిలో సమావేశమయినారని, సెంట్రల్ లో ఆపరేటివ్ స్టోర్సుయొక్క nominations 12 మందిలో వారు సగం, వీరు సగం పంచుకొన్నారని appointment commitee అంతకొకరిని ఆ విధముగా పంచుకొన్నారు అని- ఈ సొసైటీలో ఇంతవరకు డబ్బు సక్రమముగా లేదని, సొసైటీ సక్రమముగా నిర్వహించబడ్డము లేదని, మిగిలిన సభ్యులకు తెలియకుండా పనులు జరుగుతున్నవని ఒకప్రక్క complaints వుంటే రెండవప్రక్క వీరంతా కలిసి ఈ సొసైటీని పంచుకొనడం జరిగింది. ఇది చాల అన్యాయమని ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—అధ్యక్షా ఇది చాల serious incident కాబట్టి ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి call attention notice ఇచ్చాము. అసలు విజయవాడ రాజకీయ వినువీధులలో ఒక క్రొత్త నక్షత్రము బయలుదేరినప్పటినుంచి అక్కడ ఇలాంటి తగాదాలు కొన్ని అప్పుడప్పుడు వినవస్తూ వస్తూ మొన్న ఇది ఒక బ్రహ్మాండమైన ప్రదర్శన రూపములో విజయవాడ పౌరులందరికి కన్పిస్తున్నది. ఈ ప్రదర్శన రూపము పత్రికలలో పోటీలద్వారాను, వార్తలద్వారాను తెలియవస్తున్నవి. ఏ పత్రిక చూసినా ఒక విషయము బోధపడుతున్నది. ఇక్కడ తగాదా ఎట్లా start అయినది అనేది Indian Expressలో చూస్తే తెలుస్తుంది.

"That trouble began right in the morning when Mr. G. Subbaraju City Congress President and his followers occupied Bhavanarayana Hall ..Mr. Raju's followers met at the Bhavanarayana Hall and elected their own Directors". ఈ hallలోనే సాయంత్రము జరుగబోయే ఎన్నికల ఏర్పాటును భగ్నము చేయడానికి, ముందే ఒక విధమైన ఉద్దేశము కల్పించుకొని వుండడంబట్టి ఉదయమే వెళ్ళి ఆ hallని వారు ఆక్రమించారు. ఈ విధముగా ఆక్రమించుకొని ప్రభుత్వము ఏమి చేస్తున్నది ఇంతవరకు మనకు తెలియదు. అటు ప్రభుత్వానికి, ఇటు ఈ విధమైన అక్రమమైన పనికి పూనుకొన్నవారికి ఏదో మిలాకత్ వుందికాబట్టి ఇలాంటివి జరిగినవి అని చెప్పి, మిగతా వార్తలనుబట్టిచూస్తున్నప్పటికి తెలుస్తున్నది, అక్కడ ఎన్నికలు జరగడానికి minutes book అధ్యక్షులదగ్గర లేదు. ఇది Executive Officer దగ్గర వున్నట్లుగా మనకు తెలుస్తున్నది. ఆధ్యక్షులు వెళ్ళి పుస్తకాలు కొన్ని ఇవ్వాలని అడిగారు. అడిగితే దానిని...

శ్రీ జి. రంగరాజు:— ఆధ్యక్షా, ఇది కోర్టులోవుండగా minutes book అలా పట్టుకొని వెళ్లారు. ఇలా పట్టుకొని వెళ్ళారు అని చెప్పడము న్యాయము కాదు.

శ్రీ టి. నాగిరెడ్డి:— Minutes book ఇవ్వలేదని పత్రికలలోవచ్చింది. ఇవి అంతా series of incidents. అక్కడున్న ప్రభుత్వ స్థానిక అధికారులు అక్కడ ఈ రోజున జరులుచేసిన రాజకీయపరమైన తతిమా ఉన్న సంబంధబాంధవ్యాలను వరుసగా తెలియచేస్తున్న కొన్ని విషయాలు ఆ తరువాత మనము చూశాము. వైకి వారు మంచే చేరుకొన్నారు. మిగతావారిని రానివ్వలేదు. రానివ్వని కారణముగా గం. 2-30 నిమిషాలకు meeting అంటే సాధారణముగా 2 గంటలకు పోతారు. ఎవరైనా ఉదయమేపోయి కూర్చుంటారా? ఇక్కడ క్యూలో food కు గాను నిలబడినట్లుగా నిలబడరుకదా. 2 గంటలకు వెళ్ళేటప్పటికి ఎవరిని లోపలకు వెళ్ళనివ్వలేదు అనేది ఒక వార్త. వీటిని పోనివ్వలేను కాబట్టి వీరు క్రిందనేవుండి ఇంకో ఎన్నిక జరిపారు. దీనిలో రెండు ప్రధానమైన విషయాలు ఉన్నాయి. అక్కడవున్న ఉద్యోగస్థులు, అక్కడవున్న పోలీసులు ఎస్కార్ట్ రాజుగారికి ఇచ్చారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్నవార్త. అక్కడవున్న ఉద్యోగస్థులు రాజుగారివైపే ప్రధానంగా నిలబడి ఈ ఎన్నికలను ఈ రూపంలో జరిపించటానికి తీసుకొన్న బాధ్యత — ప్రభుత్వం వారికి ముందే ఈ బాధ్యతను తీసుకోమని చెప్పిందా లేకపోతే ఉద్యోగస్థులే ఎగ్జిక్యూ

టివ్ ఆఫీసరుకాని, ఈ విధమైన అన్యాయమయిన ఎన్నికలు జరుగుతూవుంటే దానికి ఊతం ఇస్తే వారిమీద తీసుకొన్న చర్య ఏమిటి అనేవి ప్రధానమయినవి. ఈ ఎన్నికలను జాగ్రత్తగా పరిశీలించి ప్రభుత్వం దానిని రద్దుచేసి నూతనమయిన ఎన్నికలకు అందరూ షేర్ హోల్డర్స్ పాల్గొనేటట్లుగా జరిపించాలని కోరుతున్నాను. అప్పుడే షేర్‌హోల్డర్‌కు డైరెక్టరుగా ఎన్నికవటానికి వీలవుతుంది. ఇప్పుడు ప్రత్యేకంగా పైలు దేయుతున్న ఈ రాజకీయ నత్తత్రంయొక్క వెలుగు ఎంతో మనకు అర్థంకాదు. అందువల్ల ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే విజయవాడలో రాజకీయాలకు మాత్రం చాల ప్రమాద పరిస్థితి ఏర్పడుతుంది. మనకు ఈ ఇన్సిడెంట్ ఒక హెచ్చరిక. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని కోరుతున్నాను.

The Minister for Co-operation (Sri T. Ramaswamy) :— Sir in reply to the call attention motion tabled by Sarvashri A Sarveswara Rao and Shri V. Visweswara Rao, I would like to clarify the position as follows :—

The election to the Board of Directors for the Vijayawada Central Co-operative Stores was scheduled to be held on 5–7–1964 in the Vijayawada Town Congress Building. At about 2 p.m. on the said day election of the Office-bearers was started to have been taken place. Immediately thereafter some persons gathered at the entrance of the premises and turned unruly and got excited. Some unruly elements tried to create a situation by hurling stones and soda water bottles at each other. The police force at the spot intervened and pushed them back and dispersed them. The police did not make lathi-charge nor used tear gas to disperse the crowds. Due to prompt police intervention and adequate precautionary measures breach of peace was prevented.

In reply to the call-attention motion tabled by Sarvashri T. Nagi Reddy, Narasimharao and A. Venkateswara Rao, I would like to make the following statement :

The Government is not aware of the alleged unruly behaviour of Sri G. S. Raju or his followers. I have nothing further to add to what has been stated by me in reply to the call attention motion tabled by Sri A. Sarveswara Rao regarding the incident except add, as already stated by me, that due to the prompt police intervention and adequate precautionary measures taken in time breach of peace was prevented. As an election petition under Section 51 of the Co-operative Societies Act is pending before the Deputy Registrar of Co-operative Societies, Vijayawada and the matter being *sub judice*, it may not be proper for me to make any statement regarding the election to the Board of Directors of the Co-operative Central Stores, Vijayawada stated to have taken place on 5-7-1964. Apart from its being a matter in the Court, it is in the best interests of the contesting parties and of the public that the judicial proceedings before the Deputy Registrar of Co-operative Societies should be left unaffected by any statement to be made at this stage.

As regards the handing over of the books to one set of Directors stated to have been elected on 5-7-1964 I would like to clarify the position as follows: If the Minutes Book of the Society was in proper custody on the date of election and went from proper custody into the hands of the members who were stated to have been elected on 5-7-64 and if their names were properly entered in the said minutes book, it would be the duty of the Executive Officer of the Society to hold the Minutes Books, Records, Documents etc., of the society in his custody on behalf of the Board of Management whose names are found entered

in the Minutes Book. He cannot by withholding the Minutes Book etc., from the Board of Management prevent that Board of Management from functioning in the manner in which it has the right to function till its election is properly set aside under Section 51 of the Co-operative Societies Act if it is to be set aside.

re: Lack of Food Grains in Guntur District.

శ్రీ జి. రామస్వామి రెడ్డి :— అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా గుంటూరు జిల్లాలో మెట్ట ప్రాంతాలలో వర్షం లేక కార్యక్రమాలన్నీ స్తంభించాయి. తినడానికి తిండిలేక, పశువులకు పచ్చగాసం లేక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇది గమనించి అక్కడ కరువు పనులు కల్పించాలి, చౌక దుకాణాలు తెరిపించాలి, పశుగ్రాసం తెప్పించి అక్కడ సప్లయి చేయించాలి. లేకపోతే గైతు వ్యవస్థ స్తంభిస్తుంది. కనుక ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను

Sri A. C. Subba Reddy:— 1,114 fairprice shops have been sanctioned to function in the various districts of the State. Of these 264 are co-operatives. Fairprice shops are being sanctioned as and when reports are received from the Collectors as to their necessity in any locality. Instructions have already been issued that one fair price shop should be opened in all industrial establishments employing more than 300 workers 30 fairprice shops have been sanctioned for Guntur District and the Collector has made arrangements for opening the shops in the needy areas of the District. Arrangements have also been made for the supply of stocks required to feed these fairprice shops.

BUSINESS OF THE HOUSE

Sri V. Visweswara Rao:—Mr. Speaker, Sir, I would like to bring to your attention the assurance given yesterday by the hon. Minister for Co-operation. While replying to my question he said that he would place today on the table the opinion of the Advocate General with regard

to the Vijayawada incident. May I know whether the Minister would place it today ?

శ్రీ టి. రామస్వామి :— నిన్న పుస్తకాలు ఒక పార్టీకి ఎందుకు వెళ్ళాయి అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను. అదే సమాధానం స్టేటుమెంటులో చెప్పాను.

శ్రీమతి ఎ. కమలాదేవి :— ఇదంతా చూస్తే చాలా గందరగోళంగా కన్పిస్తున్నది. నిన్న స్టేటుమెంటు టేబుల్ మీద పెడతామన్నారు. ఇవాళ ఎన్నికలు సక్రమంగా జరిగాయని అంటున్నారు. నిన్నటికి, ఇవాల్టికి కాల్ ఎలెక్షన్‌లో భేధం వుంటే ఎలా ?

శ్రీ టి. నాగిరెడ్డి :— ఎవరి ఇన్‌ఫ్లూయన్స్ ఆయినా play చేసిందేమోనని నా భయం.

Mr. Speaker :— Anyhow he has nothing more to add.

శ్రీ టి. రామస్వామి :— Influence play చేయలేదని నేను చెబుతున్నాను.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Annual Report of the Nizam Sugar Factory for 1962-63

Sri N. Ramachandra Reddy (Deputizing for the Chief Minister) :—I beg to lay on the Table in compliance with section 619-A(2) of the Companies Act, 1956, a copy of the Annual Report of the Nizam Sugar Factory, Ltd., Hyderabad, for 1962-63 together with the Audit Report and Comments of the Comptroller and Auditor General of India.

Amendments to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963

Sri N. Ramachandra Reddy :— I beg to lay on the table a copy of Notification issued with G. O. Ms. No. 672, General Administration (Services-A), dated the 9th June, 1964, making an amendment to

the Andhra Pradesh Public Service Commission Regulations, 1963 in accordance with clause (5) of Article 320 of the constitution.

Mr. Speaker:— Papers laid on the Table.

Ruling by the Chair on the point of Order about the validity of Government amendment to Clause 3 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964

Mr. Speaker:—When yesterday, Dr. M. N. Laksminarasiah, Minister for Panchayati Raj, moved for second reading of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964 as reported by the Regional Committee, Sri P. Rajagopal Naidu, Member of the Swatantra Party, raised a point of order that the Government amendment to Clause 3, of the Bill as moved and accepted by the Regional Committee, is not within the scope of the Bill as there is no reference in the statement of Objects and Reasons in the Bill as published and since it is contrary to Rule 130 of the Andhra Pradesh Legislative Assembly Rules, has not been relevant to the subject matter of the Clause it relates, the proposed amendment should be disallowed. It was further contended by the other members namely Sarvasri Pillalamarri Venkateswarlu, Vavilala Gopalakrishnayya, K. L. Narasimha Rao, and others who supported the contention of Sri P. Rajagopal Naidu, that an amendment of this nature, should not have been moved and accepted in the Regional Committee as it is not competent to do so.

Sri A. Venkateswara Rao also was of the view that since the amendment is not within the scope of the Bill as laid down in Rule 130 (i) of the Andhra Pradesh Legislative Assembly Rules, it should not be taken into consideration by the House.

Sri Tenneti Viswanatham contended that though the Government may have powers to come forward with a Bill or with amendments to a Bill, for validating certain Acts held to be invalid by a court of Law, still it amounts to a virtual abuse of Legislative power by the Government by moving amendments of this nature setting at nought the effect of an order passed by the High Court.

Sri P. V. Narasimha Rao, Minister for Law while replying to several points raised in the course of discussion contended that the amendment objected to, by the members of the Opposition parties is not against the scope of the Bill as there is a reference to the same in the original Bill as published in sub-clause (2) of clause 2 and as the present amendment is one clarifying the same to avoid further legal complications and that it is in no way contravening Rule 130 (1) of the Andhra Pradesh Legislative Assembly Rules, as nothing alien to the scope of the Bill is contemplated by the present amendment.

Regarding the second point urged by Sri Pillalamarri Venkateswarlu, Sri Vavilala Gopalakrishnayya and others is whether the Regional Committee is competent to consider such amendments he urged that since the Regional Committee also is governed by the same rules as those of the Andhra Pradesh Legislative Assembly regarding the amendments and it is quite within the scope of the Regional Committee to consider amendments moved before it and accept or reject the same.

Dr. M. N Lakshminarasiah, Minister for Panchayat Raj stated that it is within the purview of the Regional Committee to consider amendments and that it is not correct to say that the Regional Committee connot entertain any amendment.

Thus it is seen that the two points which arise for consideration are whether

(1) the present amendment as moved and accepted by the Regional Committee is within the scope of the Bill as laid down in Rule 130 (1) of the Andhra Pradesh Legislative Assembly Rules and

(2) secondly whether the Regional Committee is competent to entertain the amendments.

These very two points were raised in the Regional Committee by several members and decided by the Chairman in the affirmative, namely that the amendment is within the scope of Rule 130 (i) of the Andhra Pradesh Legislative Assembly Rules and that the Regional Committee is competent to entertain the amendments, as otherwise this amendment could not have found place in the said Bill as reported by the Regional Committee.

There are no reasons to feel that the Regional Committee or its Chairman have acted in any way beyond the scope of their jurisdiction as I am of opinion that the nature of the present amendment is not in any way against the scope of the Bill, for the purport of the same was included in the original Bill itself and secondly as the Regional Committee is perfectly competent under Rule 164–N of the Andhra Pradesh Legislative Assembly Rules, to deal with amendments in the same manner as the Assembly, when such amendments are within the scope of the Bill and relevent to the subject matter of the Clause to which it relates.

As regards Sri Tenneti Viswanatham's point regarding the abuse of legislative power, I consider that it is more a matter for the House to consider whether to accept the

amendment or not, and not for me to express any opinion thereon.

For the above reasons, I do not see any force in the points of order raised by the several members and as such I rule them out.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—తమరు ఇచ్చిన రూలింగ్ ... రీజినల్ కమిటీ రిపోర్టు తీసుకొచ్చారు. వారి కాంపిటెన్సు క్వశ్చన్ లేదు. వారు ఆడిగారుకూడ. రీజినల్ కాన్సిల్‌లో అక్కడే డైజ్ చేయాలికాని, ఆ ప్రాపర్టీ ఏది అయినప్పటికీ ...It is the Property of the House ఈ ఎసెంబ్లీలో మొత్తం క్లాజ్ తీసుకొచ్చేటప్పుడు ఆ ఆబ్జెక్ట్సు ఉండ్ రీజన్సుకు సంబంధించికూడా ఉన్నది తేవచ్చునా లేదా అనేది శాదండి ఇది ఏమన్నా ఒక పార్టు; ఇదేమన్నా మైన్ పార్టు. దానికి తమరు ఏమన్నా కొత్తక్లాజ్ ఆక్కడ తెచ్చినటువంటి ఎమెండ్‌మెంట్ ఇక్కడ తీసుకొచ్చారు; As reported by the Regional Commettee.....This is the property of the Assembly...

Mr. Speaker:—As reported by the Regional Committee it is coming up here They have not brought any other amendment.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అది సరేలేండి. నా పాయంట్ నేను ఆర్గ్యుమెంటుకు తీసుకొచ్చానుకాని మెయిన్ పాయంట్ అదికాదు. కన్‌సెన్షన్ ఏమిటంటే ఆ రూల్స్ ప్రకారంగా శాసన సభకు ఏదైతే ఆబ్జక్ట్సు అండ్ రీజన్సు అయితే ఇచ్చారో దానికి లిమిటెడ్ గానే ఎమెండ్‌మెంట్సు ఉండాలనిఉంది. నేను అనేది ఏమిటంటే దానికి సంబంధించి ఇదికాదు. కనుక ఇది చెల్లదు అని చెప్పేసి నప్పుడు సబ్‌జక్ట్ ప్రోపర్ ఎటునుంచి వచ్చినదంటే రీజినల్ కమిటీ అన్నాను. రీజినల్ కాన్సిల్ కానివ్వండి లేక మోతే డైరెక్టుగా వాళ్లు పెట్టినాసరే అరెండూ వాళ్లే పెట్టినాసరే. నాపాయింట్—అందువల్లవారు మూవ్ చేసినట్లు తీసుకొంటున్నాను నేను. అది రీజినల్ కాన్సిల్‌లో ఆ క్వశ్చన్ వారు తీసుకొచ్చారు. అందువల్ల ఇక్కడ ఉన్నటువంటివాటిలో శాసనసభలోకికూడా బిల్లు వచ్చినప్పుడు, బిల్ మనం చర్చ చేస్తున్నప్పుడు దానికి భిన్నంగా, దానికి లిబ్‌స్టాన్షియర్‌గా ఇంకా ఎక్కువ పవర్ ఇచ్చేది తీసుకరావచ్చునా లేదా అనేది పాయింట్ నాది. కాన్సిల్‌కు నాకు ఏమీ సంబంధం లేదు. రీజినల్ కమిటీలో రెయిజ్ చేశారాలేదా అంటే దానికి రెయిజ్ చేశామని చెప్పారు. అందువల్ల అక్కడ రెయిజ్ చేశారుకనుకి మేము ఏక్సెప్టు

చేశాము ఆన్నారు. దానికి క్వశ్చన్ లేదు. అసలు నేను అడిగేది ఈ హౌస్‌కు ఒక బిల్ తీసుకువచ్చినప్పుడు ఆ ఆబ్జక్ట్స్ ఎండ్ రీజన్స్‌కు సంబంధించినదే తీసుకొని రావలసినదని క్లియర్‌గా నిన్న తమకు రూల్సులో చూపించాము. ఆ ప్రకారంగా దీనిలో కొత్తగా క్లాజులు వచ్చినట్లయితే బిల్లు చెల్లదు అని నేను మనవిచేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్:—పాయింట్ ఏమిటంటే 130లో – ఆ రూల్‌కు విరుద్ధంగా ఉన్నదికనుక – 130లో – స్కోప్ ఆఫ్ ది బిల్‌కు వ్యతిరేకంగా ఎమెండ్‌మెంట్ ఉన్నదా లేదా ఆనే పాయింట్ గురించి మనకు చర్చ వచ్చింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—రీజినల్ కమిటీ ఒకటేకాదు. ఇక్కడకూడా ఉన్నదండి.

మిస్టర్ స్పీకర్:—ఇక్కడకూడా అదేపాయంట్.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆ పాయింట్ మీదే.....

మిష్టర్ స్పీకర్:—దానికిఏమి చెప్పినానంటే it is within the scope. I feel it is within the scope of the Bill. That is my ruling.

GOVERNMENT BILLS

The Andhra Pradesh Panchayat Samithies and Zilla Parishads (Amendment) Bill, 1964
(as reported by the Regional Committee)

మిష్టర్ స్పీకర్ :— విశ్వేశ్వరరావుగారూ మీరు ఎంతసేపు మాట్లాడుతారు? 15 నిముషాలు ... ...

Sri V. Visweswara Rao:—Yes.

మిస్టర్ స్పీకర్:—ఈ విషయాన్నిగురించి. గవర్నర్స్ ఎడ్రస్‌పైన జరిగిన జనరల్ డిస్కషన్‌లో రిఫర్ చేశారు. మరి నిన్న మొన్నకూడ పంచాయితీ బిల్లుపైన రిఫర్ చేశారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—చాలాసార్లు జరిగిందండి చర్చ.

మిష్టర్ స్పీకర్:—నాకేమీ లేదు. 12-30, 1-00 లోపలనైనా మనం జనరల్ డిస్కషన్ ముగించునోని క్లాజెస్‌కు అరగంటలో ముగించుకుంటే బాగుంటుంది. '15 మినిట్సు'

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— అధ్యక్షా, మంత్రిగారు ఈ పంచాయతీ సమితి జిల్లా పరిషత్తు బిల్లును ప్రవేశపెట్టారు; as reported by the Regional committee దానిపైన చాల చర్చలు జరిగినాయి. ప్రతి దశలోకూడ కొత్తకొత్త ఎమెండ్ మెంట్సు తీసుకొనిరాబడినాయి. ఇవన్నికూడ ఎన్నో సార్లు చెప్పినప్పటికికూడ ఒకటే కారణం చెబుతూ వచ్చారు. హైకోర్టు ఇచ్చినటువంటి జడ్జిమెంటును సర్కంవెంట్ కావడానికి ఈ ఎమెండ్ మెంట్సును మేము తీసుకొచ్చామని మంత్రిగారు పదే పదే చెబుతూ వచ్చారు. సరే ఇప్పుడు మీరు రూలింగ్ కూడ ఇచ్చారు. అయితే హైకోర్టు ఈ రూలింగ్ ఇవ్వవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది. ఈ సమితులు ఇలా డిలిమిట్ చేయవలసిన అవసరం — రి డిలిమిట్ చేయవలసిన అవసరం — అట్లా చేసినప్పుడు వాటిలో కొన్ని డిమినిష్ చేయవలసిన అవసరం ఎర్పడినది అనేది ముందు ఆలోచించవలసిన అవసరం ఉంది అధ్యక్షా; కారణం ఏమిటంటే అసలు ఈ బ్లాక్సును 445 బ్లాక్సును తగ్గించేటప్పుడు ప్రభుత్వంవారు రెండు కోట్లు పైగా ఆదాయం వస్తుందనిచెప్పి, ఆ డబ్బు మేము సేకరించగలుగుతామని చెప్పారు. కాని నిన్న ప్రశ్నల సందర్భంలో చెబుతూ ఇంకా రాదని, కోటి పైగా వస్తుందని దీనివల్లమనం ఎదైతే సాధిద్దామని అనుకుంటున్నామో అది సాధ్యంకాదని చెప్పేసికూడ దీనివల్ల, స్టాఫ్ అంతాకూడ తగ్గుతుందా లేదా అంటే తగ్గదని, పేరెంట్ డిపార్టుమెంటుకు పంపిస్తామని చెప్పారు. ఆటువంటప్పుడు ఈ డిలిమిటేషన్ అనేది. బ్లాక్సును పునర్విభజన చేసినటువంటి అవసరం ఎట్లా ఏర్పడినది. ఈ పునర్విభజన సందర్భంలో అసలు ఏమైనా తాలూకాలుకాని సరిహద్దులుకాని జనాభాకాని దృష్టిలోకి తీసుకున్నారా లేదా అంటే వాటిని ఏమీ దృష్టిలోకి తీసుకొనలేదు అని ఈ ఏర్పడిన సమితులవల్ల తెలుస్తుంది. ఈ సమితులను రిడిలిమిట్ చేసే సందర్భంలో అసలు ప్రాతిపదిక లేదని. గతంలో అసలు బ్లాక్సుగా చేసేటప్పుడు ఏదో వంద చదరపు మైళ్ళను, 60 వేల జనాభా అని, ఇంకా ఇటువంటివి కొన్ని గ్రామాలు - 30. 40 గ్రామాలు అని ఉండేది. కాని ఆదిఅంతాకూడా వారికి చయవచ్చినట్లుగా ఈ రిడిలిమిట్ చేశారు. ఈ రిడిలిమిట్ చేసినప్పుడు మేము ఎసెంబ్లీలో దానిని చర్చకు పెట్టాలని, ఇది చాల ముఖ్యమైనదని దీనికి ఒక ప్రాతిపదిక ఉండాలి, తాలూకాలో, లేకపోతే సరిహద్దులో, లేక గ్రామాలో ఏదో ఒక ప్రాతి

పదిక తీసుకొని చేయమని కోరాము. కాని అటువంటిది చేయలేదు. ఇది అనేక పర్యాయాలు మార్చారు హైపవర్ కమిటి చెప్పింది, తరువాత కాబినెట్ ఒకటి చెప్పినది, అసెంబ్లీలో ఒకటి చెప్పారు. ఈ 3 కాకుండా ప్రభుత్వంవారు గెజిట్ పబ్లిష్ చేసేటప్పుడు ఎప్పుడు ఎవరుకోరితే వారికి అనుగుణ్యంగా అధికార పార్టీవారు ఆఫీస్‌లో ఉన్నటువంటివారి కోరికను అనుసరించి ఈ సమితులయొక్క సంఖ్యను పెంచుతూవచ్చారు. ఇది చర్చించవలసిన అవసరం ఉంది. అందువలన బహుశా హైకోర్టుకూడ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డరును క్వాష్ చేయడానికి ఒక కారణంకూడ అయినదేమో అనే అనుమానంకూడ ఉంది. ఎందువల్లనంటే 15వ తేదీన ఇచ్చిన జి.ఓ.ను రద్దుచేస్తూ జిల్లాపరిషత్తుల, పంచాయితీల చట్టంలోని 3-3-వ సెక్షన్‌క్రింద ప్రభుత్వానికి ఇవ్వబడిన పునర్విభజన అధికారాన్ని అంతకుముందు పంచాయతీ సమితి అస్థిత్వానికి భంగం కలిగించేవిధంగా లేక సదరు సమితి సమర్థవంతంగా పనిచేయడానికి తన బాధ్యతలను బాధ్యతలను నిర్వహించడానికి వీలులేకుండా అనికూడా చెప్పారు అసలు ఈ విధంగా సమితులు చేసినతరువాత మనకు అందరకుకూడ తెలుసు. ఎఫిషెంట్‌గా ప్రజలయొక్క అవసరాలు తీర్చడానికి సమితి ఉండాలి. అది తాలూకావారీగా ఉండాలని ఇంకో రూపంగా ఉండాలని అనేకసార్లు అనుకున్నాము. కాని ఇలాకాకుండా ఎఫిషెంట్‌గా ఉండాలని 30 వేల జనాభాతో, వెయ్యిమైళ్లో దాదాపు ఏరియాతో ఒక సమితి ఉండాలనేటటువంటిదానిని ప్రభుత్వం వారు సమితులయొక్క సరిహద్దులన్నీ పూర్తిగా మార్చేసి ఈ విధంగా చేయవలసిన అవసరం ఏర్పడినది. ఇది సరైనదికాదనిచెప్పి శాసన సభ్యులు చెప్పినప్పటికికూడా వారు దానిని దృష్టిలోకి తీసుకోలేదు. అందువల్ల సరైనది కాదని చెప్పాలి. రెండవది అసలు నిజంగా ప్రభుత్వానికి డబ్బే అవసరంకని. ఆదాయాన్ని అంతాకూడా కేంద్రీకరించి పనిచేయాలనిచెప్పి అమకుంటే అసలు సమితి పరిపాలనకు రెవిన్యూ పరిపాలనకు మధ్య ఉండే అంతర్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారా అంటే లేదు ఒక ప్రక్క తాలూకా ఎడ్మినిస్ట్రేషన్ ఉంది. రెండవప్రక్క పంచాయతీ సమితి ఎడ్మినిస్ట్రేషన్ ఉంది.

(Mr. Deputy Speaker in the Chair.)

రైతులకు అప్పులు ఇస్తాము పంచాయితీ సమితిలో అని అంటారు. వాళ్ళకు సమితిలో అప్పులు ఇస్తారని అంటే, దానికి సర్వే నంబర్లు కావాలి. ఎవరిదగ్గరకు వెళ్ళాలి? భూములయొక్క వివరాలు కావాలి. ఎవరిదగ్గరకు వెళ్ళాలి ? పట్టా transfers కావాలి. ఎవరి దగ్గరకు వెళ్ళాలి ? Survey divisions కావాలి. ఎవరి దగ్గ

రకు వెళ్ళాలి ? వీటన్నింటికికూడా తాశీల్దారు దగ్గరకు వెళ్ళాలి. అటువంటప్పుడు ఈ రెండిటిని సమన్వయపరచి, ఒక తహశీలులో ఒక సమితి ఉండే విధంగా తహశీలుగా నిర్ణయించి దానికి ప్రత్యేకమైనటువంటి పరిపాలన ఇస్తే, ఇంకా పరిపాలనా సౌలభ్యం ఉంటుందేమోనని అనుకొంటున్నారు. అటువంటి దానికేమైనా ప్రభుత్వము ప్రయత్నం చేస్తుందా ? మొత్తం రాష్ట్రమంతా సమితులు అయినతరువాత, సమితి పరిపాలన effective అయినపుడు, మేము చేస్తామని అన్నారు దానికేమైనా తీసుకువచ్చారా ? అదేమీ తీసుకురాలేదు. దానివల్ల ఈ రెండింటిని క్రోడీకరిస్తే, ఎంతో ఆర్థికంగా అవకాశము ఉన్నదని. రైతులకు ఇంకా ఉపయోగము చేయగలుగుతామని, సమితి ప్రాంతాలలో ఎక్కువ సౌకర్యం కలుగజేస్తామని చెప్పారు. అదేమైనా చేశారా? చేయలేదు. అదే విధంగా వ్యవసాయం, పంట పండాలని చెప్పుతున్నారు. మొన్ననో, నిన్ననో వ్యవసాయశాఖ మంత్రిగారు పెట్టినటువంటి reports చూస్తే, మన ఆంధ్ర దేశంలో, తెలంగాణాలోను, ఆంధ్ర ప్రాంతంలోను ఆశాటికాశాడు ధాన్యంపంట పడిపోతున్నదని, millers పడిపోతున్నారని చెప్పారు. West Godavaryలో సాంద్ర వ్యవసాయం పెట్టినాము. అక్కడ సమితి దానిని ప్రత్యేకంగా పరిశీలించి, ఎక్కువడబ్బు ఇస్తుంది, అప్పులు ఇస్తుందని చెప్పారు. సమితి పరిపాలన effectiveగా పనిచేస్తుందని చెప్పారు. మన ధాన్యంపంట పోయిందని చెప్పితే, వరదలు వచ్చినాయి కాబట్టి తగ్గిపోయిందని సమాధానం చెప్పారు. ఇవన్నీకూడా చూస్తే సమితి పరిపాలన సరి అయిన పద్ధతిలో లేదనేటటువంటిని ప్రభుత్వదృష్టికి రావడం లేదా ? దానినంతాకూడా ఒక నూతన పద్ధతులలో పెట్టవలసిన అవసరమున్నదని ప్రభుత్వము భావించడము లేదా అని అడుగుతున్నాను. ఇదివరకు సమితి పరిపాలన జరుగుతున్నటువంటి లోపాలనుకూడా చూడవలసిన అవసరం ఉన్నది అది ప్రభుత్వము చూడడం లేదు. ఏదో ఒక G O. వేయడము, ఆ G. O.ను High Courtలో కాదంటే, దానిని సరిదిద్దుకోడానికి ప్రయత్నం చేయడం జరుగుతూ ఉన్నదేగాని మరేమీ జరగడం లేదు. కాబట్టి ఇటువంటి పరిపాలనకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వము ఎక్కువగా, లోతుగా వెళ్ళి ఆలోచించడం లేదు, కాని సమితులను తమ ఆధికారములోకి చేజిక్కించుకోవాలని 18వ తారీఖున సమితి members కు ఎన్నికలు ప్రారంభం అయినాయి. 27వ తారీఖున ordinance ఇచ్చారు. దీన్నిగురించి, ఈ ordinance issue చేయడం, prorogation ఒకేనాడు జరిగిందనే issue raise చేయడం, దానిమీద discussion జరగడం అయింది. దానిమీద మీరు నిర్ణయం ఇచ్చారు. కనుక ఆ విషయంలోకి నేను పోవడం లేదు. కాని. ఏమైనప్పటికి, ప్రభుత్వానికి దూరదృష్టి లేదు.

ఏదో బండి కదలిపోతుంది కదా అనుకొంటారు. కదిలేబండిని ఎలా కదిలించాలి, ఎంతి effectiveగా చేయాలి అనేది కాకుండా, ఎప్పటికప్పుడు ఏదో ఒక order pass చేయడానికి పూనుకొంటున్నదేగాని ఆంతకన్నా ఏమీ లేదు. ఆఖరు నిముషాన పంచాయితీ సమితి ఎన్నికలు జరుగబోతున్నాయని ప్రకటించేవరకుకూడా ఏ సమితి రద్దు అయిపోతుందో, ఏ సమితి ఉంటుందో, ఏ గ్రామాలు ఏ సమితిలో కలుపుతారో, ఏ గ్రామాలు సమితిలో కలపరో ఈ ప్రభుత్వానికి ఒక స్పష్టమైన నిర్ణయం లేదు. May 15th న వచ్చింది ఈ G. O. అని అన్నారు. దీని తరువాత ఇంకొక, G. O. వచ్చింది, redelimit చేయడానికి. తరువాత ఏ యే గ్రామాలు ఏ విధంగా కలిపినారు అనేది దీని తరువాత వచ్చిన G. O. లో ఉన్నదని అనుకొంటాను. దానిప్రకారంగా చూస్తే, మే ఆఖరు లోపలో ఎప్పుడో వచ్చినాయి. జూన్ లో ఎన్నికలు జరుపుతారు అనుకొంటే ఒకవిధంగా చూస్తే, ఇదంతా ఎంతి fluid stageలో ఉన్నదంటే, ఏ నిముషమువరకు ఏది ఆలోచించడానికికూడా ఆవకాశం లేకుండా ఉండే పరిస్థితులు కలిగినాయి అనేది దీనినిబట్టి తెలుస్తుంది. అందుచేత ఈ ఎన్నికలు జరిగేటప్పుడు ప్రభుత్వము త్వరగా త్వరగా ఎన్నికలు జరపాలని ఆకుర్దా ప్రకటించిందేగాని ఇంక వేరే ఏమీలేదు అనేది స్పష్టంగా కన్పడుతుంది. ఎందుకు ఆగుర్దా ప్రకటించారో అర్థం కావడం లేదు. ఇక ఎన్నికల పద్ధతి చూస్తే, చాలా విచిత్రంగా ఉంటాయి. అనేక సందర్భాలలో నేను ప్రభుత్వదృష్టికి తీసుకొని వచ్చాను. ఒకసారి నేను కొన్ని ఘటనలుకూడా తీసుకొని వచ్చాను. నిన్న పంచాయితీ ఎన్నికలలో చింతటూరులో కాల్పులు జరిగాయని, బెలగలేరులో ఈ నాటికికూడా ఉన్న పరిస్థితులు అన్నీకూడా వారి దృష్టికి తీసుకొని వచ్చాను కాని ఈ పంచాయితీ సమితి ఎన్నికలు పద్ధతులు చూస్తే ప్రభుత్వము ఇదివరకే వాగ్దానం చేసికూడా వెనుకకు వెళ్ళింది. మేము పంచాయితీ ఎన్నికలతోపాటు పంచాయితీ సమితి ఎన్నికలుకూడా జరుపుతామని ఎన్నుకోబడినటువంటి మెంబర్సు ఆనాడే వోటు ఇచ్చేటటువంటి పద్ధతిని ప్రవేశపెడతామని చెప్పింది. పంచాయితీ మెంబర్సు ఈ votingలో పాల్గొని ఉంటే, మరొక group ఉండేదేమో అని నా అభిప్రాయము. కాని, ఈ పంచాయితీ ప్రెసిడెంట్సు, వాళ్ళు మాత్రమే members అని చెప్పడంచేత, ఇక వాళ్ళను దాయడానికి జరిగేటటువంటి పరిస్థితి అంతా చూస్తే మన three tyre system అంతా బద్దలై పోయిందేమో అనే అనుమానం కలుగుతున్నది. గాలి ఎక్కువ అయిపోయి tyres burst అయిపోయినట్లుగానే ఇది burst అయిపోయిందేమోనని అనుమానం కలుగుతున్నది. వాళ్ళను దాయడం, కొనుక్కోవడం, ఎత్తుకపోవడం ఇదంతా చూస్తే అసలు వారి ప్రాణానికికూడా ప్రమాదం ఏర్పడుతుందేమో అనేటటువంటి పరిస్థితులు ఈ పంచాయితీ సమితి ఎన్ని

కలలో వస్తున్నాయి. మనము ఏ ప్రజాస్వామ్య మూల సూత్రాలు అని, ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించడానికి ఏవై తే అవసరమని భావిస్తున్నామో, అవి పూర్తిగా కుంటుపడి పోతున్నాయి. పంచాయితీ ప్రెసిడెంట్సును దాస్తున్నారంటే, డబ్బు ఉన్నటువంటివారికి తమ డబ్బు ఎలా వినియోగించాలి అనేటటువంటిది తప్ప వేరే ఆలోచన లేదనేది దీనివల్ల సృష్టమవుతున్నది. అనాడు జరిగిందే కాదు, ఈ నాడుకూడా ప్రెసిడెంట్లను దాస్తున్నారు అనేటటువంటిది వింటున్నాము. అప్పుడప్పుడు వార్తలు వస్తున్నాయి. ఒకవైపు శాసన సభలో చర్చలు జరుపుతూ ఉంటే రెండవవైపు. High Courtలో writs ఉంటే, మళ్ళీ ఎన్నికలు రావా అనే సంజెహంతో, గతములో ఓడిపోయినటువంటి ప్రెసిడెంట్లు మళ్ళీ రావాలనే ఆదుర్దాతో కొంతమంది ప్రెసిడెంట్సును దాచేస్తున్నారు. ఈ దాయడము అనేది ప్రజాస్వామిక చిహ్నమా, లేకపోతే, అధికారాన్ని చేజిక్కించుకోడానికి, లేదు మరొక మాటలో చెప్పాలంటే, తమ పెత్తనాన్ని స్థిరస్థాయిగా చేసుకోడానికి తమ, హంగును, తమ జులుమును ప్రదర్శించడమా అని అడగవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. దీనికి అంతా ప్రోత్సాహం ఎవరు ఇస్తున్నారు? ముఖ్యమంత్రిగారు అంటారు. మేము ఎక్కువమంది ఉన్నాము కాబట్టి ఇది మా పార్టీనుంచి వచ్చిందని మీరు అంటున్నారు అది సరి అయినది కాదని అంటున్నారు. నేను వారికి ఒక విషయం చెప్పతున్నాను ఇందులో గెలిచినవారికంతా కాంగ్రెసుముద్ర ఇస్తామని, మీరు గెలిచి రాండి, మీకు మేము కాంగ్రెసుముద్ర వేస్తామని ఎప్పుడు కాంగ్రెసుపార్టీ ప్రకటించిందో తప్ప కుండా ఎవరికివారే గెలవడానికి ప్రయత్నించి, గెలిచివచ్చినవారు అంతా కాంగ్రెసు ముద్రవేసుకొనడానికి ఆ పనులన్నీ చేస్తున్నారు. ఇది పరోక్షంగా కాంగ్రెసుపార్టీ ప్రోత్సహిస్తున్నారని అంటే పెద్ద ఆశ్చర్యం లేదు. ముఖ్యమంత్రిగారు తన పార్టీని defend చేయడానికి ప్రయత్నించినప్పటికికూడా, ఈనాడు గ్రామాలలోగాని, జిల్లాలలోగాని, జరిగేటటువంటి పరిస్థితిచూస్తే, ప్రెసిడెంటును దాయడంగాని, కొనడంగాని జరుగుతున్నదంటే. ఇది ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధంగా జరుగుతున్నదికాక ప్పు మరేమీ కాదు. ఇది ప్రజాస్వామ్యము, three tyre systemఅని అనుకోవడంకాక ప్పు ఈ మూడవ tyre మధ్యలో గాలి పోయే పరిస్థితి ఏర్పడిందిగాని అంతకంటే ఏమీ లేదు. ప్రజాస్వామ్యం కనుమరుగుకుండాపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి అని నా అభిప్రాయము. అందువల్ల, ఈ పంచాయితీ ఎన్నికలలో ప్రభుత్వము మార్పులుచూడా తీసుకురారాలేదు. ప్రభుత్వము ఎంతో ఆతురతో elections జరపాలని High Court decisionను circumvent చేయడానికి చట్టముపై

చట్టము తీసుకురావడానికి ప్రయత్నము చేస్తున్నది. నిన్న మొన్న మీరు ఒక అభిప్రాయమును వెల్లడించారు, directగా ప్రజలే ఈ పంచాయితీ సమితి ఎన్నికలలో అందరినీ ఎన్నుకోవాలని కనీసం ఆలా కాకుండా పోయినప్పటికినీ, పంచాయితీ members అంతాకూడా పంచాయితీ సమితి ప్రెసిడెంటు ఎన్నికలలో పాల్గొనడానికిని, ఆరోజే ఆ ఎన్నికలు జరగడానికిని తగిన ప్రతిపాదన ఆలోచిస్తే అవి సక్రమంగా జరగడానికి అవకాశము ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

ఒక ఆఖరు విషయము. కొన్ని amendments తీసుకొని వచ్చారు ఈ amendments విషయంలో ఒకమాట చెప్పక తప్పదు. Regional Committeeలో ఒక పెద్ద amendment పెట్టారు. 42 lines ఉన్నటువంటిది, full stop, comma లేకుండా ఉన్నటువంటిది తీసుకువచ్చి పెట్టారు, దాని తెలుగు copies ఇవ్వలేదు. ఇంగ్లీషురానివాళ్ళు చాలామంది ఉన్నారు. వాళ్ళు దానిని చదివి అర్థం చేసుకోలేరు. బహుశా దానిని ప్రభుత్వము తెలుగులో translate చేస్తే, దానిని ఇతర భాషలలో translate చేసి చదువుకోవలసి వస్తుందేమో నాకు అర్థం కావడం లేదు అది అలా ఉండగా, ఇంకొకటి ఇక్కడ తీసుకువచ్చారు ఒక మాటకు నాలుగు lines పెట్టి తీసుకువచ్చారు. దానిని ఏ విధంగా చెప్పాలో తెలియడం లేదు దానివల్ల confusion కూడా ఏర్పడుతుందేమో. ప్రభుత్వముయొక్క ఉద్దేశం ఏమిటో స్పష్టంగా చెప్పుకోడానికికూడా వీలు లేకుండా అనేక అర్థాలకు అది దారి తీస్తుందేమోనని నా అభిప్రాయము. అంగువల్ల, electionsలో జరిగిన ఘటనలన్నీ, నేను మొన్ననే కొన్ని విషయాలు తీసుకొని వచ్చాను. సమితులు పునర్నిర్మాణం చేసేటప్పుడు ప్రత్యేకంగా ఏ ప్రాపాతిదిక లేకపోవడంచేత, ప్రజలను ఎంతో నిరుత్సాహపరుస్తుంది. కొన్నిచోట్ల 1 లక్షా. 80 వేలు జనాభాకు ఒక పంచాయితీ సమితి, మరొకచోట 60 వేలకు ఒక పంచాయితీ సమితి, ఈ విధంగా పెట్టడం సరి అయిన విధానం కాదని ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తూ సెలవు తీసుకొంటాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఆధ్యక్షా, ఈనాడు High Court judgmentను తలక్రిందులు చేస్తూ, ఏ బిల్లు అయితే తెస్తున్నారో, ఏ బిల్లు దానిని validate చేయడానికి తెస్తున్నారో, దాన్నిగురించి ఉదాహరణకు చెప్పుతున్నాను. గవర్నమెంటు ఒక G. O pass చేసింది. Blocksను reorganise చేయడానికి గవర్నమెంటు తన చేతిలో అధికారము తీసుకొన్నది, reorganise చేయడానికి, తమకు వ్యతిరేకమైనటువంటి వర్గాన్ని తలక్రిందులు చేయడానికి. ఈ reorga-

nisation అనేటటువంటి powerను చేతిలోనే పెట్టుకొని ఏ విధంగా వినియోగించిందో నేను ఉదాహరణకు చెప్పుతున్నాను. ఇంతకుముందు మంత్రిగారు అన్నారు– కొన్ని principles ప్రకారం reorgonise చేశామని అన్నారు. ఏ విధమైన ప్రొవిజన్ లేకుండ తమ వర్గాన్ని బలపరచుకొనుటకు ఈ reorganisation చేయబడింది; మంత్రిగారు ఏ ప్రిన్సిపుల్‌నూ అనుసరించలేదు–అనేదానికి నేను కొన్ని ఉదాహరణలు చెబుతాను. తెలంగాణాలో గూడూరు పంచాయితీ సమితి ఉన్నది. అక్కడ 15 పంచాయితీలు మాత్రమే ఉన్నవి. శ్రీకాకుళంజిల్లా అందసా సమితిలో 90 పంచాయితీలు ఉన్నవి. ఒక పంచాయితీ సమితిలో 15, రెండవ పంచాయితీ సమితిలో 90 పంచాయితీలు ఉంటే యిది ఏ విధంగా equal appointment అనేది మంత్రిగారు తెలిపి జేయవలసి యుంటుంది. ఇది ఒక్కటే కాదు. ఒక చోట 20 పంచాయితీలు, మరొకచోట 60 ఒకచోట 40, మరొకచోట 80. ఇలా ఎన్నో ఉదాహరణలు ఉన్నవి— ఇది మాకు తెలిసిన information బట్టి, మంత్రిగారు తాము ఇచ్చిన notificationతోబాటు ఒక్కొక్క పంచాయితీ సమితి ఎన్ని చదరపుమైళ్ళు ఉన్నదీ, ఎంత జానాభా ఉన్నదీ, దానికి సంబంధించి ఎన్ని పంచాయితీలు ఉన్నదీ, ఆ వివరాలు ఇచ్చి పత్రికలలోప్రచురిస్తే మేము ఏ ఆరోపణలు మంత్రిగారిమీద చేస్తున్నామో ఈ ఆరోపణలు నిజం అయ్యేదని నేనునమ్ముతున్నాను ఆ విధంగా పత్రికలలో ప్రచురించాలని మంత్రిగారిని కోరుతున్నాను– నేను చెప్పే స్టేటుమెంటును contradict చేస్తే, శ్రీకాకుళం జిల్లాలో– స్వతంత్రపార్టీ ఆధిక్యత ఉన్న జిల్లాలో ఒక్కొక్క పంచాయితీసమితినుంచి ఒక్క గ్రామంకూడా కడగాతీసి నట్లుగా ఉన్నది. కోటమెమ్మలి పంచాయితీ సమితిలో ఒక ఫిర్కానుండి రెండు గ్రామాలుతీసి మరొక పంచాయితీ సమితికి కలిపారు. చీపురుపల్లి పంచాయితీ సమితిలో ఒక ఫిర్కానుండి ఒక గ్రామంతీసి మరొక పంచాయితీ సమితిలో కలిపారు. మేక్ మహమ్మదుపురంలో ఒక ఫిర్కాలో ఒక గ్రామంతీసి మరొక పంచాయితీ సమితికి కలిపారు. కొక్కిలి పంచాయితీ సమితిలో ఒక ఫిర్కానుండి ఒక గ్రామం తీసి మరొక పంచాయితీ సమితిలో కలిపారు. నాగూరు పంచాయితీ సమితిలో ఒక ఫిర్కానుంచి ఒక గ్రామాన్నితీసి మరొక పంచాయితీ సమితిలో కలిపారు. ఎందువల్ల ఒక్కొక్క గ్రామాన్ని తీసేశారో తెలపాలి. ఏ గ్రామమైన ప్రభుత్వ పక్షానికి వ్యతిరేకంగా ఉంటే ఆ గ్రామాన్ని ఆ ఫిర్కాలో ఉంచకుండ వేరుచేశారని చెప్పాలి. ఈ చిక్కులుండి ఫిర్కాలనుకూడ విభజించారు ఒక తాలూకాలో ఉన్న ఒక ఫిర్కాను రెండుగా విభజించి పంచాయితీసమితి ఏర్పాటు చేశారు నగసారావుపేట

పంచాయితీ సమితిలో 7 ఫిర్కాలు ఉంటే full firkas ఉండి 5 ఫిర్కాలను రెండేసి చొ॥ విభజించారు. పార్వతీపురం పంచాయితీ సమితిలో ఒక్క ఫిర్కాను కూడ విభజించకుండ, సంపూర్ణంగా ఉంచలేదు. 5 ఫిర్కాలు ఉంటే విభజించి సగం సగం ఫిర్కాలను పార్వతీపురం పంచాయితీ సమితిలో చేర్చి ఉన్నారు. సాలూరు పంచాయితీ సమితిలో ఒక్క full firkaకూడా లేదు. 6 full firkasను విభజించి సగం సగం ఫిర్కాలను ఆ పంచాయితీ సమితిలో చేర్చారు. గుంటూరు జిల్లాలో 25 reorganised Panchayats ఉన్నవి. తాడికొండలో 1 firka fullగా పెట్టారు; రెండు సగం ఫిర్కాలు పెట్టారు. మంగళగిరిలో రెండు సగం ఫిర్కాలు మాత్రమే పెట్టారు. ప్రత్తిపాడులో 1 firka fullగా పెట్టారు, మూడు సగం ఫిర్కాలు పెట్టారు. రాజుపాలెంలో ఒక full firka, రెండు సగం ఫిర్కాలు పెట్టారు ఫిరంగిపురంతో 1 full firka, సత్తెనపల్లి గ్రామంనుంచి 1 గ్రామం, గుంటూరు ఫిర్కానుంచి ఒక గ్రామం, పెదకూర్వాడు ఫిర్కానుంచి ఒక గ్రామంతీసి పెట్టారు. ఒకే ఫిర్కానుంచి 3 గ్రామాలను తీసుకోవచ్చునుగదా ? ఒక్కొక్క గ్రామంనుంచి ఒక్కొక్క గ్రామం తీసి ఈ ఫిరంగిపురంలో చేర్చారు. సత్తెన పల్లిలో రెండు ఫిర్కాలు సగం సగం చేసి మరొక ఫిర్కాలో 1 గ్రామంతోకలిపి చేర్చారు. అమృతలూరులో 1 full firka పెట్టి, రెండు సగం సగం ఫిర్కాలు పెట్టి వాటితో ఇంకొక గ్రామంచేర్చి పెట్టారు. బంగోలులో 1 full firka పెట్టి, 3 సగంఫిర్కాలు చేర్చారు. మద్దిపాడులో 2 full firkas, 4 సగం ఫిర్కాలు పెట్టారు. కొరిశపాడులో 1 full firka, 3 సగం ఫిర్కాలు, బాపట్లలో 1 full firka, 4 సగం ఫిర్కాలు; వేటపాలెంలో 1 full firka కూడా లేకుండ 5 సగం ఫిర్కాలు పెట్టారు. పొన్నూరులో 2 full firkas, 2 సగం ఫిర్కాలు; సంతమాగులూరులో 2 full firkas, 2 సగం ఫిర్కాలు; నర్సారావుపేటలో రెండు సగం ఫిర్కాలు, ఈపూరులో 1 full firka, రెండు సగం ఫిర్కాలు, వినుకొండలో 2 full firkas, 2 సగం ఫిర్కాలు పెట్టారు– అంటే అర్థం ఏమిటి ? 25 పంచాయితీ సమితులలోను, 17 పంచాయతీలలో సగం ఫిర్కాలు ఎక్కువ ఉన్నవి. కొన్ని చోట్ల full firkas లేనే లేవు. ఒకే తాలూకాలో ఉండే 2 full firkasను ఒకటిగా చేయక నాలుగయిదు ఫిర్కాలను సగం సగం చేసి, ఒక సగం ఒక ప్రక్క, మిగతా చీలిక మరొక ప్రక్క ఎందుకు చేయాల్సి వచ్చింది ? దీనినిబట్టిమాస్తే ఏ విధంగా అన్యాయం చేశారో తెలుస్తుంది. తాలూకాలు ఎక్కడెక్కడ change చేశారో చెబుతాను. కోటబొమ్మాళి అనేది శ్రీకాకుళంజిల్లాలో రెండు తాలూకాలను చేర్చి పెట్టారు. సీతన్నపేట— పాలకొండ, పార్వతీపురం, ఈరెండు తాలూకాల

నుంచితీసి పంచాయితీ సమితి పెట్టారు, విజయనగరంలో కావలి, ఉదయగిరి, తాలూకాలనుంచితీసి చేర్చారు పె. గన్నవరంలో పెద్దాపురం, చాడోలు రెండు తాలూకాలలోనుంచితీసి చేర్చారు. రంగంపేటలో— పత్తిపాడు, పెద్దాపురం తాలూకాలనుంచితీసి చేశారు. కొయ్యూరు సమితిలో— చింతపల్లి, నర్సీపట్నం తాలూకాలనుంచితీసి చేర్చారు పెద్దాపురంలో— పెద్దాపురం, పత్తిపాడు తాలూకాలలోనుంచితీసి చేర్చారు. గోపాలపురం సమితిలో కొవ్వూరు, పోలవరం, తాలూకాలనుంచితీసి చేర్చారు, కోయలగూడెంలో— పోలవరం, కొవ్వూరు తాలూకాలనుంచి, ఫిరంగిపురం— సత్తెనపల్లి, గుంటూరు తాలూకాలనుంచితెచ్చి చేర్చారు. బాపట్లలో— బాపట్ల, ఒంగోలు తాలూకాలనుంచితెచ్చి చేర్చారు. వేటపాలెం సమితిలో— బాపట్ల, ఒంగోలు తాలూకాలనుంచి; గూడూరు సమితిలో గూడూరు సూళ్ళూరుపేట తాలూకాలనుంచి. విజయనగరంలో— కావలి, ఉదయగిరి తాలూకాలనుంచి; పొదలపూరులో— రాపూరు, ఆత్మకూరు తాలూకాలనుంచి; తిప్పపాడులో— దర్శి, పొదిలి తాలూకాలనుంచి; కుప్పంలో— కుప్పం, పలమనేర్ తాలూకాలనుంచి జమ్మలమడుగులో— జమ్మలమడుగు, ప్రొద్దుటూరు తాలూకాలనుంచి, మహబూబ్‌నగర్‌లో— మహబూబ్‌నగర్, షాద్‌నగర్ తాలూకాలనుంచితీసి చేర్చారు. అలాగే బండారుపాలెం సబ్—తాలూకానుంచి కొంత, చిత్తూరు తాలూకానుంచి కొంతతీసి చేర్చి మరొక సమితి చేశారు. తప్ప ఎక్కడా High Power Committee చెప్పలేదు ఈ విధంగా తాలూకాలను మార్చమని చెప్పలేదు. రెవిన్యూ డివిజన్ బేసిస్‌గా పెట్టమని— మంత్రిగారి బుర్రలో మెరిసింది— ఇలాంటి అక్రమాలు చేయడానికి. 6 ఫిర్కాలను విడతీసి చెరిసగం చేయవలసిన అవసరం ఏమి ఉన్నది ? ఇది అంతా అక్రమంగా చేసిందని తమ వర్గాన్ని బలపరచుకొనుటకు మంత్రిగారు ప్రత్యేకంగావేసిన ఎత్తు. ఆ విధంగా వేసిన ఈ re-election orderను High Court, nullify చేసింది. దానిని revalidate చేయడానికి ఈ బిల్లు తెచ్చారు. దీనిని ఏ విధంగా సమర్థించాలి ? కనుక దీనిని తీవ్రంగా oppose చేస్తున్నాము—

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట) :—అధ్యక్షా, ఇది చాల ముఖ్యమైన సమస్యలతో కూడుకొన్న బిల్లు. ఈ బిల్లు తీసుకురావడానికి ముఖ్య కారణం — ప్రభుత్వం ఆనాడు re-delimit చేస్తూ issue చేసిన G. O. ను ఇప్పుడు High Court చెల్లదు అని తీర్పు ఇవ్వడంవల్ల వచ్చిన సమస్య. ఇందులో రెండు సమస్యలు ఉన్నవి— 1) ఈ విధంగా re-delimit చేయుటకు గవర్నమెంటుకు పవర్ ఉన్నదా ?

That is one aspect of the judgment. The second aspect is whether the Government re-delimited all the blocks on the basis on which it was suggested by the Delimitation Committee. These are the two points which the Government never considered, but on the other hand they have done it on their own accord with an intention to see that the opposition political parties should not enter into the Samithis and that they should not come into power. That is the main criterion that has been taken into consideration by the Government while issuing the G. O., while re-delimitation proposals have been accepted. So when this matter was brought to the notice of the members during the last budget session, the members from the opposition demanded a discussion on the proposals that are going to be made by the Government and whether they are based on the recommendations in view of the Committee that has been formed for this purpose. I learn reliably that the Planning Minister wanted a G. O. in accordance with the views of the Government and he has instructed the then Deputy Secretary, Mr. B. K. Rao to draft a G. O. so that the Government may issue it in accordance with their wishes as they have already finalised the re-delimitation of the blocks. But it seems that he has raised an objection that the Government had no powers under Section 3 of the Panchayat Samithi Act. But however that matter was referred to some Secretary and the Secretary got it drafted then and there was a difference of opinion between the Deputy Secretary or the Secretary or so. This matter was never referred to the Legal Department. On the other hand without obtaining the opinion of the Legal Department they have issued this G. O. and we are seeing the

results of the matter. So in these circumstances, we are led to come to the conclusion that it is only out of political bias that they have issued the G. O. and that it was only out of political bias that they have bifurcated the blocks according to their own ends. For instance there are several instances that can be cited and Mr. Rajagopala Naidu has also referred to so many examples as to how the Government misused the powers.

ఏ రకంగా వారు తమయొక్క పవర్స్ మిస్ యూజ్ చేశారో ఆ సంగతి రాజగోపాల్ నాయుడుగారు అనేక ఉదాహరణలు ఇచ్చారు. అసలు డిలిమిటేషన్ కమిటీని వేసి దానియొక్క ప్రపోజల్స్ తీసుకొన్నప్పుడు దానియొక్క క్రయిటీరియాను ఎందుకు ప్రభుత్వం అంగీకరించలేదు? వారు చెప్పింది ఏమిటి? పాపులేషన్ బేసిస్ మీద (మోర్ ఆర్ లెస్) బ్లాక్స్ ఈక్వల్ గా ఉండాలన్నారు. ఆదే ప్రకారంగా పర్ కేపిటా ఇన్‌కమ్ దృష్టిలో పెట్టుకొని చేయాలన్నారు. అక్కడవున్న ఏరియానుకూడ దృష్టిలో పెట్టుకోవాలి. (మోర్ ఆర్ లెస్) అది ఈక్వల్ గా ఉండాలి అన్నారు; ఎక్స్‌క్లూడింగ్ ది ఫారెస్టు ఏరియా, ఈ మూడు క్రయిటీరియాను దృష్టిలో పెట్టుకొని వారు రికమెండ్ చేసినపుడు బ్లాకులను డివైడ్ చేసినపుడు, లేదా బ్లాకులను తగ్గించినపుడు కనీసం బ్లాకులను తగ్గించినటువంటి ప్రాతిపదికను ఒప్పుకోలేదు. పర్ కేపిటా ఇన్‌కమ్ దృష్టిలో పెట్టుకొని చేయమన్నది వారు ఒప్పుకోలేదు. స్క్వేర్ మైల్స్‌ను దృష్టిలో పెట్టుకొని చేయమన్నది ఒప్పుకోలేదు. అదేవిధంగా పాపులేషన్‌కూడ దృష్టిలో పెట్టుకొని చేయలేదు. ఇక వారు ఏది దృష్టిలో పెట్టుకొని చేశారు? కేవలం రాజకీయ కారణాలు తప్ప వేరే ఏమీలేదని మనకు స్పష్టంగా తెలుస్తున్నది. ఇటువంటి తప్పుడు అభిప్రాయాలతో, లేక తామే పవర్‌ను అట్టి పెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో యీ రకంగా యీ బిల్లు తీసుకువచ్చారు. తమకు అధికారంలేని ఒక జి. ఒ. ఇన్యూ చేశారు గ్రామ పంచాయితీ బిల్లులో, పంచాయితీ సమితుల బిల్లులోకూడ అదేరకంగా కనబడుతున్నది. ప్రభుత్వం ఎందుకు ఈ రకంగా ప్రజాస్వామ్యాన్ని మంటకలిపి, అధికారం తమ చేతుల్లో పెట్టుకోటానికి ప్రయత్నం చేయడమని అడుగుతున్నాను. డిలిమిటేషన్ కమిటీ రికమెండేషన్స్ ప్రపోజల్స్ ఒకటి, రెండు నేను చదివి వినిపిస్తాను. వారు అన్నది ఏమిటంటే —

"We suggest that the following principles should be borne in mind while delimiting the reorganised blocks —

geographical contiguity should be maintained; physical barriers like hill ranges, streams without bridges should also be taken into consideration. Population of blocks in the Taluk should be more or less equal. With regard to the location of block head-quarters —

బ్లాక్స్ హెడ్ క్వార్టర్స్ గురించి చెప్పారు. వారు ఇచ్చిన ఇంకో సూచన ఏమిటంటే—

"Detailed proposals may be formulated by the Collectors on the lines indicated after taking into consideration the views expressed by the Zilla Parishads and submitted to Government for approval."

ఏ ఒక్క ప్రపోజల్ కూడ జిల్లాపరిషత్ యొక్క మీటింగ్‌లోకి తీసుకురాబడం జరగలేదు. మేము జిల్లా పరిషత్ మెంబర్స్‌గా జిల్లా కలెక్టరును అడిగాము.

We have demanded for the proposals that are going to take place

కలెక్టర్‌లుకూడ చెప్పలేనటువంటి పరిస్థితి కల్పించారు అన్నమాట. ఇక్కడ హైదరాబాద్‌లో కూర్చుని తమ ప్రతినిధివర్గాలను పిలిపించుకొని ఎట్లా ఏవిధంగా గ్రామాలను పెట్టాలో చెప్పమని, వారిదగ్గరనుండి లిస్టును సేకరించుకొని, ఆ రకంగా మీరు డిలిమిటేషన్ చేసిన పద్ధతి ఎంతవరకు న్యాయమని అడగదలచుకొన్నాను. అట్లా చేసి యీనాడు ఆపోజిషన్‌నుండి వచ్చిన క్రిటిసిజమ్ మీరు తట్టుకోలేక దానిని వేలిడేట్ చేయటానికి అనేక పద్ధతులు, ఆక్రమ చర్యలు తీసుకోవడమన్నది స్పష్టంగా కనపడుతున్నవి. ఈ అమెండ్‌మెంట్ స్కోప్ ఆఫ్ ది బిల్‌లో ఉన్నదని ఇప్పుడే స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చారు. వాస్తవంగా ఏనాడు అయితే మీరు డ్రాఫ్ట్ చేశారో ఆనాడు హైకోర్టుయొక్క జడ్జిమెంట్ యీ రకంగా వస్తుందని మీరు అనుకొన్నారా? అబ్‌జక్ట్స్ అండ్ రీజన్స్‌లో ఆనాడు ఆరకంగా హైకోర్టులో ఉన్న మేటర్‌ను మీరు రిఫర్ చేస్తే ఏదో ప్రమాదం వస్తుంది; మీకు వ్యతిరేకంగా అవుతుంది; అని మీరు స్పీకర్ గారి దగ్గర ధరఖాస్తు పెట్టుకొని అబ్‌జక్ట్స్ అండ్ రీజన్స్‌నుండి ఆ భాగాన్ని తొలగించటానికి ప్రయత్నించారు. ఎప్పుడైతే తొలగించారో వానియొక్క అసలు ఉద్దేశ్యమే పోయింది. ఈ రకంగా అక్రమమార్గాలద్వారా ఈ బిల్లు తీసుకువచ్చి, తాము ఏ ఉద్దేశ్యంతో, ఏ రాజకీయ కారణాలతో యీ బ్లాక్స్‌కు విభజనచేయడం జరిగిందో, వాటన్నింటిని యీనాడు మీరు వాలిడేట్ చేయించుకోవటం ఎంతవరకు సమంజసమని

మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ పోర్టుఫోలియోను యీ మంత్రిగారు కొత్తగా తీసుకొన్నప్పటికీ, వారు ఇంత త్వరపడి యీ జరిగినటువంటి అన్యాయాలను వేలిడేట్ చేసేదానికి ప్రయత్నించే బనులు, వారు మెంబర్స్‌యొక్క అభిప్రాయాలు తెలుసుకొని ఏ ఏ బ్లాకులలో ఎక్కడెక్కడ అన్యాయాలు జరిగినవో తెలుసుకొని, అభిప్రాయాలు సేకరించి, జిల్లా పరిషత్‌ల అభిప్రాయాలుకూడ సేకరించి పిదప్ తే పంచాయితీ సమితుల యొక్క అభిప్రాయంకూడ సేకరించి ఎన్ని జిల్లాలలో, ఎన్ని బ్లాకులలో యీ అన్యాయం జరిగిందో, ఆ అన్యాయాన్ని సరిదిద్దటానికై వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు కొత్తగా బిల్లు తీసుకువచ్చినట్లయితే గవర్నమెంట్‌యొక్క ప్రెస్టేజ్ బాగావుండేది. కాని తప్పుడు చేసిన తప్పును వేలిడేట్ చేసుకొనటానికై ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతిమాత్రం సరిఅయినది కాదని గమనిక చేస్తున్నాను. నర్సంపేట బ్లాకులలో లక్షా 47 వేల జనాభాను దృష్టిలో పెట్టుకొని డిలిమిటేషన్ కమిటీవారు రెండు బ్లాకులుగా విభజించవలెనని రికమెండ్ చేశారు. చేస్తే — అక్కడ మూడు సార్లు ప్రపోజల్స్ వచ్చినవి. మూడుసార్లు ప్రపోజల్స్ మారాయి. హెడ్‌క్వార్టర్స్ గురించి మూడు అభిప్రాయాలు వచ్చాయి. మూడుసార్లు వాటిని మార్చటం జరిగింది చివరకు —

In the middle of the elections they have announced the re-delimitation proposals.

ఒక పంచాయితీ సమితి 50 వేల జనాభాతో రెండవ పంచాయితీ సమితి లక్ష జనాభాతో ఏర్పాటుచేశారు. ఇది ఏ బేసిస్‌మీద ఏర్పాటుచేసినట్లు? అని అడగవలసి వస్తున్నది. వారు రెండు బ్లాక్స్‌చేయాలి అన్నప్పుడు (మోర్ ఆర్ లెస్) ఈక్వల్ పాపులేషన్‌మీద, ఈక్వల్ ఏరియాలో వాటిని ఏర్పాటు చేయవలసివున్నది. కాని ఆ విధంగా చేయలేదు. కేవలం రాజకీయ కారణాలతో ఇది చేశారని మనవి చేస్తున్నాను. ఖమ్మం జిల్లాలో మూడు సమితులవున్న ప్రాంతాన్ని రెండు సమితులుగాచేసి, అపోజిషన్ వారి చేతిలోవున్న రెండు పంచాయితీ సమితులను — మళ్ళీ అపోజిషన్ వారు అధికారంలోకి రాకుండా చేయాలనే ఉద్దేశ్యంతో — అక్కడకూడ అదే ఎత్తు వేయడం జరిగింది. అక్కడ ప్రభుత్వం సక్సెస్‌ఫుల్ అయింది. ఈ అన్ని ప్రాంతాలలో పబ్లిక్ ఒపీనియన్ మీకు ప్రత్యేకంగా ఉంది. ఇక్కడి అసెంబ్లీమెంబర్స్ చాలా దానిని ప్రతిఘటిస్తున్నారు. కాంగ్రెస్‌లో ఒక సెక్షన్‌కూడ యీ ప్రపోజల్స్‌ను వ్యతిరేకిస్తున్నట్లు బయటపడింది. పబ్లిక్ ఒపీనియన్ వ్యతిరేకంగా ఉన్నప్పుడు, మీ అధికారాలకు మించి మీరు చేసినపుడు, అందులో మీకు అధికారంలేదని సెక్రటరీ-డిప్యూటీ-సెక్రటరీ బాధ్యతగలవ్యక్తి మీకు తెలిసినప్పటికీకూడ, దానిని లీగల్ డిపార్టుమెంటుకు

తెలువకుండా మీరు ఏ ఉద్దేశ్యంతో దీనిని తీసుకురావటం జరిగిందో, అది చాలాతప్పని నవి చేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం తనయొక్క నిర్ణయాన్ని ఉపసంహరించు కొని రేపు తిరిగి చర్చలు జరుపుకొని, న్యాయంగా ఉన్నదని సభ్యులందరు ఏకాభి ప్రాయానికి వచ్చినపుడు ఆ రకంగా మీరుచేయటం బాగుంటుందని నేను మీకు సలహా ఇస్తున్నాను.

పంచాయతీ సమితి ప్రెసిడెంటుల ఎన్నిక వచ్చినప్పుడు ప్రభుత్వంవారుకూడ రెండుసార్లు Session లో చెప్పారు. చెన్నారెడ్డిగారు సమితి ప్రెసిడెంటు ఎన్నికలుకూడ ఒకేరోజున జరపవలెనే ఆలోచన ఉన్నదని చెప్పారు. తీరా ఆచరణ లోకి వచ్చేటప్పటికి ఏమంత్రులు ఏరకంగా యిష్టపడలేదో మొత్తానికి ఆ proposal ను drop చేశారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగినవాడు. ఒకవేళ పంచా సమితి ప్రెసిడెంటు ఎన్నికలు జరిగి ఉన్నట్లయితే వాళ్ళను ఎత్తుకుపోయే సమస్యగాని, detain చేయడం అనే సమస్యగాని లేక యితర ఆక్రమ పద్ధతులద్వారా లోబరచు కోవడం అనే సమస్యగాని జరగకపోవు. కనీసం ఆ సూత్రాన్ని అయినా ప్రభుత్వం అంగీకరించలేదు. కనీసం ఆ సూత్రాన్ని అయినా అంగీకరించి ఈ ఎన్నికలు వాయిదా వేసుకుని ఆ సూత్రం ప్రకారం ఎన్నిక జరపండి, కొంతవరకు వ్యాయంగా ఉంటుంది. మేము మొదటినుంచి చెపుతూ వస్తున్నాము. Direct ఎన్నికలద్వారా, పంచాయతి సమితి ప్రెసిడెంటును. జిల్లాపరిషత్ చైర్మన్‌లను ఎన్నుకోమని ఆ రకమైన amendment తీసుకురావాలని 1963 లో పంచాయతి సమితి, చట్టం వచ్చినప్పుడు అనేక సవరణలు, అనేక అభిప్రాయాలు, అనేక suggestions ప్రతిపక్షంనుంచి యివ్వడం జరిగింది. కాని ప్రభుత్వం ఖాతరు చేసినదా? ఖాతరు చేయలేదు. దానికి ఏమిటి కారణం? డైరక్ట ఎన్నికలు జరిగినట్లయితే కాంగ్రెసు పార్టీకి అనేక జిల్లాలలో తమ బలం పోతుందనే వుద్దేశ్యంతో ఈ సవరణలు, ఈ ప్రతిపాదనలు ఒప్పుకోలేదు. ఇంత అనుభవం సంపాదించుకొన్నప్పటికీ ఈ ఎన్నికల పద్ధతిద్వారా ఇన్ని అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినప్పటికికూడ, ప్రభుత్వం అదే నిర్ణయాన్ని కొనసాగించడం అంటే ఎంత అన్యాయమో, అక్రమమో తమరే గుర్తించాలని నేను మనవి చేస్తున్నాను నిన్ననే మాశాము. గ్రామ పంచాయతీ చట్టంలో ప్రెసిడెంటును ఎలాగోజున ఎన్నుకోవాలంటే మళ్లీ నట్టంలో, గవర్నమెంటు అధికారాన్ని తమ చేతులలో పెట్టుకొని తమ యిష్టం వచ్చినప్పుడల్లా ఎన్నికలు జరిపేటటు వంటి క్లాజును పెట్టుకొన్నది. దానియొక్క ఉద్దేశ్యం ఏమిటి? గ్రామ పంచాయి level నుండి జిల్లాపరిషత్ level వరకు ఏ పద్ధతిద్వారానైతే నేమి కాంగ్రెసు పార్టి యొక్క బలాన్ని ఎట్లా తీసుకురావాలనే ఉద్దేశ్యమే కనబడుతున్నది కాని రెండవది

ఏమీలేదు. జిల్లా పరిషత్ ఎన్నికలు రాబోతున్నాయి. ఎక్కడెక్కడైతే తమ వర్గానికి అధికారం రాదు అని అనుకొన్నచోట్లా కొంతమంది City M.L.Cs.ను Voters గా చేర్పించి వాళ్ళను members గా చేర్పించడానికికూడ ప్రభుత్వందగ్గర ఆలోచనలు ఉన్నట్లు కనబడుతున్నాయి. ఇదేపద్ధతి కొనసాగినట్లయితే ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం అని ఘనంగా చెప్పుకుంటున్నారో అది నిజంగా ఎక్కడ ఉన్నదని అడగవలసి వస్తుంది Three tier system ఎక్కడ సక్రమంగా ఉన్నదని అడగవలసివస్తుంది ఇప్పటికైనా మంత్రిగారు ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని తమ బిల్లును withdraw చేసుకొని క్రొత్త బిల్లును సభ్యులయొక్క అభిప్రాయం, public opinion తీసుకొన్నతరువాత చేయడం చాల మంచిదని సలహాయిస్తూ యింతటితో శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యమ్. లక్ష్మణస్వామి:—ఉపాధ్యక్షా, ఈ బిల్లు size లో చిన్నది అయినప్పటికి Controversies తో పెద్దది అయిపోయింది. ప్రభుత్వం తరఫున మంత్రిగారు Statement యిస్తూ ఒక విషయం చెప్పారు. High power Committee యిచ్చిన recommendations నుంచి మీరు వేరుగా ఎందుకు పోయినారు అనే దానికి సమాధానంగా వారు చెబుతూ మేము యితర విషయాలు ఆలోచించి దేశాంతోకూడ మాట్లాడినతరువాత యిప్పుడున్న సంఖ్యను నిర్ణయించాము అని చెప్పారు. అయితే పత్రికలలోవచ్చే వార్తలనుబట్టి దేశాయి చెప్పినదానిలో 60 గ్రామాలు ఒక లక్ష జనాభాను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం జరగడం భాగా ఉంటుందని చెప్పినట్లు paperలో చూశాను, కాని కృష్ణా జిల్లాలో గుడివాడ తాలూకాలో 100కు పైగా పంచాయితీలు ఉంటే ఒకే ఒక సమితిగా ఎందుకు చేసినట్లు అని అడుగుతున్నాను. దానికి రాజకీయ కారణాలు ఉన్నాయా; దేశాయి proposal ను దృష్టిలో పెట్టుకొని చేశారా, జనాభా ప్రాతిపదికను దృష్టిలో పెట్టుకున్నారా లేకపోతే area ను దృష్టిలో పెట్టుకున్నారా, ఏ basis మీద దానిని చేశారు అని అడుగుతున్నాను. విజయవాడ తాలూకాలో వీరకమైన విభజన జరగాలి; Recommendations లో రెండుగా విభజించాలని ఉన్నది. దాని మీద నేను ఒక memorandum యిచ్చాను. ఆ memorandam లో నేను సూచించిన ప్రాతిపదికను అంగీకరించి ఉన్నట్లయితే 1,13,000 జనాభా కలిగినటువంటిది ఒక సమితి ఏర్పడి ఉండేది. కాని ప్రభుత్వం చేసిన పనివల్ల ఒక సమితి 90వేల జనాభా ఒక సమితి 1,37,000 జనాభాతో తయారైంది అయితే యిలాంటి మార్పు చేసేటప్పుడు రాజకీయ కారణమే ప్రధానంగా ఉన్నది. కంకిపాడు సమితి కూడ సమితిలో ఒక వ్యక్తిని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటుచేయడం జరిగింది.

ఆలాంటిపని చేసినప్పుడు తప్పకుండా ప్రభుత్వం తనకు ఉన్న అధికారాన్ని సద్వినియోగం చేసినదాలేదా అనేదానికి, తాము చేసినటువంటి పనులే గీటురాళ్ళుగా ఉన్నాయి. ఈ రోజు ప్రభుత్వం తనకు ఉన్న అధికారం అనే ఆయుధాన్ని ప్రజా తంత్రాన్ని న్యాయాన్ని ఖూనీ చేయడానికి ఉపయోగించింది. అందువల్లనే మరల బిల్లులో, ఏ కారణం అయినా delimit చేయడానికి పూర్తి powers ప్రభుత్వం తన చేతులలో పెట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నది. అదేగనుక జరిగినట్లయితే మరొకసారి democracyని, న్యాయాన్ని ఖూనీ చేయడానికి ఈ ఆయుధాన్ని ఉపయోగిస్తుంది. కాబట్టి యిది మీరు తీసుకోవద్దు అని ఈ సభద్వారా హెచ్చరించాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి అధికారం కావలసినమాట నిజమే అధికారం ఎక్కువ కావాలని కోరుకోవడంవల్ల వస్తున్న చిక్కు ఏమిటంటే ప్రభుత్వానికి mental balance పోతున్నది. Mental balance పోవడంవల్ల పిచ్చివాడు ఏ పని అయినా చేస్తూ ఉంటాడు. దానివల్లనే యిన్ని చర్యలు, ఈ అధికారులకు సంబంధించినవి, చట్టానికి వ్యతిరేకమైన అంశాలు అలాగే High Court Judgments కూడ మీరు వ్యతిరేకంగా వచ్చే పరిస్థితి అధికారం ఎక్కువ అవడంవల్ల వచ్చిన mental balance తప్పే పరిస్థితి వస్తున్నది. కాబట్టి అధికారం తగ్గించి ప్రభుత్వానికి స్వస్థత చేకూర్చడం చాల అవసరం. అందువల్ల ఈ బిల్లులో కోరినట్లుగా పూర్తిగా ఎప్పుడుపడితే అప్పుడు ఏ Block ను delimit చేసే అధికారాన్ని పుచ్చుకోవద్దని, అలాంటి ప్రయత్నానికి పూర్తిగా వ్యతిరేకించాల్సి ఉంటుందని చెప్పవలసి వస్తున్నది. ఎన్నికల విషయం పరిశీలించినట్లయితే, మా సమితిలో 35 పంచాయితీలు ఉన్నాయి. అందులో ఒక పంచాయతీకి stay రావడంవల్ల ఎన్నిక జరగలేదు మిగతా 34 పంచాయతీలలో ఎన్నికతరువాతచూస్తే 26 పంచాయితీలలో ఆర్థికంగా బాగా బలమైనటువంటిస్థానం ఉన్నవాళ్ళు పంచాయతీ అధ్యక్షులుగా వచ్చారు. వారు ఈ రోజు పంచాయతీ అధ్యక్షులుగా వచ్చినప్పటికికూడ సంఘంలో వారు minorityగా ఉన్నటువంటివారేనని చెప్పాల్సివస్తున్నది. Democratic Government మెజారిటీ అభిప్రాయాన్ని ప్రతిబింబించేది కాకుండా మైనారిటీ అభిప్రాయాన్ని minority section ను ప్రతిబింబించే పద్ధతిలో ఎన్నికలు జరిపి అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఈ పరిస్థితులన్ని పరిశీలించినప్పుడు Panchayat Raj Department అనేకంటే Minority Raj Department అని చెప్పడం న్యాయంగా ఉంటుంది. Minority అభిప్రాయాన్ని మాత్రమే యిది ప్రతిబింబించగలిగిన పరిస్థితిలో ఉన్నది. ఇది న్యాయాన్ని రక్షించే పరిస్థితిలో లేదు. ప్రజాతంత్రాన్ని రక్షించే పరిస్థితిలో లేదని ఈ ఘర్షణలన్నీ బుజువు చేస్తున్నాయి.

వీటన్నిటిదృష్ట్యా తప్పకుండా ఈ బిల్లులో అవసరమైన మార్పులు చేయాలనేదానికి ప్రభుత్వం ఆమోదించాలని కోరుతూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. మోహనరావు:—అధ్యక్షా, ఈ రోజు చర్చించబడుతున్న బిల్లు రాష్ట్రంలో ఉన్న అన్నినర్దాలనకూడ కలవరపెడుతున్నది. ప్రభుత్వం ఈ రకంగా ఎందుకు హడావిడిగా తీసుకువస్తున్నదో ఎవరికీ అర్థంకాకుండా ఉన్నది. ప్రభుత్వానికి majority లేదా అంటే కావలసినంత majority ఉన్నది. సమితులు పరిషత్తులలో రాలేదా అంటే ఈనాడు సమితులు, పరిషత్‌లు పాలక పక్షం అయిన కాంగ్రెసు పార్టీకి చాల సంఖ్యలో ఉన్నాయి. అటువంటప్పుడు వారి opinion తీసుకోడానికికూడ ఎందుకు జంకుతున్నదనే విషయం ఎవరికి అర్థంకాకుండా ఉన్నది. ప్రజల అభిప్రాయం తీసుకున్నట్లయితే, సమితుల పరిషత్‌ల అభిప్రాయాలు తీసుకున్నట్లయితే ప్రభుత్వం ఆలోచించే విధానానికి వ్యతిరేకంగా ఉంటుందనే భయంచేతనే హడావిడిగా యిటువంటి సవరణలు తీసుకువచ్చే పరిస్థితికి ప్రభుత్వం తయారైందని నామటుకు నేను చెప్పక తప్పను.

మా వరంగల్లు జిల్లాకు సంబంధించినంతవరకు 15 బ్లాక్సుగా చెయ్యాలని హైపవర్ కమిటీ ఒక సూచన చేయడం జరిగింది. 15ను 13కు తగ్గించారు. ఆ తర్వాత ఇక్కడ కూర్చున్న మంత్రివర్గంయొక్క వత్తిడివల్లనో, లేక యితరులయొక్క ఒత్తిడికారణంగానో, దీనిని 14 చేయడం జరిగింది. చేసిన సమితి అయినా ప్రజలకు అనుకూలంగా, సౌకర్యంగా వుందా? అంటే అదేమీ అర్థంకాని పరిస్థితిగా డిలిమిటేషన్ చేయడం జరిగింది. ఒక బ్లాకును క్రాస్ చేస్తూ యింకొక బ్లాకు రావలసిన అవసరమేర్పడింది. ఒక బ్లాకు హెడ్‌క్వార్టర్సు రెండుమైళ్లు వుంటే మధ్యలో యిరవైమైళ్లు వుంటే మధ్యలో యిరవైమైళ్లు దాటి యింకో బ్లాకుకు రావలసిన అవసరం ఏర్పడింది. ఇంక, యిది ప్రజలకు ఏరకంగా సౌకర్యంగా వుంటుందో ఆలోచించండి. ఈ పద్ధతులలో యివి చేయడం జరిగింది. ఈ నాడు యీ అంశాలన్నిటిని తీసుకువచ్చి శాసన సభను ఆమోదించమంటున్నారు. ఆ విధంగా గాకుండా హైకోర్టు నిర్ణయాన్ని దృష్టిలో వుంచుకుని, ప్రజలయొక్క అభిప్రాయాలను దృష్టిలో వుంచుకుని, దీనిని పునరాలోచించి తాపీగా, ప్రజలకు శాంతివరకైనా లాభదాయకంగా వుండే విధంగా చేయడం అవసరమని, హడావుడిగా చేయవలసిన అవసరం లేదని, దీనివలన ప్రభుత్వపు ప్రతిష్ఠ దెబ్బతింటుందని ఆనుకోవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. లేకపోతే వున్న ప్రతిష్ట పోవడమేగాక, అభాసుపాలు కావడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కనుక, దీనిని వెంటనే రద్దుచేసుకుని, సావధానంగా ఆలోచించిన

తర్వాత, మొత్తం ప్రజలయొక్క ఆమోదాన్ని పొందేవిధంగా తీసుకువస్తే అప్పుడు ప్రజానీకానికి కొంతవరకు మేలు కలగడానికి అవకాశముంటుంది.

ఇక, సమితులయొక్క సంఖ్యను నిర్ణయించేటప్పుడు 15, 25 నుండి 53, 54 గ్రామాలవరకు పెంచడం జరిగింది. 28 గ్రామాలెక్కడ! 53 గ్రామాలెక్కడ! ఇక జనాభాచూస్తే లక్షాయాభైవేలు ఒకచోట 20, 25 వేల జనాభాతో ఒకచోట పెట్టారు. ఇది ఏ ప్రిన్సిపుల్ ప్రకారంగాచేశారో తెలియదు. ఈ విషయాన్ని తిరిగి ఆలోచించవలసి వున్నది. ఇప్పటికే చాలా రిట్సు వేయబడ్డాయి. ఇంకా వేస్తామంటున్నారు. తిరిగి హైకోర్టు విరుద్ధంగా తీర్పు యిస్తే అప్పుడు పునరాలోచించే దుర్గతి పట్టడంకంటే యిప్పుడే మంచి చెడ్డలన్నీ ఆలోచించి చేయడం మంచిదని మీ ద్వారా మనవి చేస్తున్నాను దీనిని మార్చుకొనవలసిన అవసరమున్నదని మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

•

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అధ్యక్షా, హైకోర్టు జడ్జిమెంటులో వారువ్రాస్తూ 'in the result' అన్నారు. ఆ 'in the result' అనేదానికి అనేక కారణాలు యిచ్చివుంటారు. నేను యిది ఎందుకు చెబుతున్నాను అంటే — ఏదయినా టెక్నికల్ గ్రౌండ్‌పై హైకోర్టు ఏదయినా ఆర్డర్ క్వాష్‌చేస్తే దానిని రివాలిడేట్ చేసుకొనడం న్యాయం. రిట్ పిటిషన్‌లో ఈ డిలిమిటేషన్ ఒకవిధమైన రాజకీయ దృష్టితో చేశారని స్పెసిఫిక్‌గా ఎలిగేషన్స్‌చేశారు. పాప్యులేషన్‌తో సంబంధంలేకుండా, జియోగ్రఫికల్ కంటిన్యుయేషన్‌తో సంబంధంలేకుండా, యిష్టంవచ్చినట్లుగా ఒకదానికొకదానికి సంబంధంలేకుండా చేశారనేది వారు attack చేసిన ground. ఈ విధంగా వారి power exceed అయిందనేకారుకాబట్టి ఆ substanceలోనే బాగా లేదు. కేవలం ఒక టెక్నికల్ రీజన్‌తో యిది క్వాష్ చేయలేదు. వారు చేసినపని సవ్యంగా లేదని, ప్రజలకు చాలా యిబ్బందికరంగా ఉన్నదని, హైపెన్షన్ పవర్ కమిటీ చేసిన సూచనలతోటిదాని సంబంధంలేకుండా చేశారని యింతలోని కారణాలు. ఇవన్నీ లెక్కి 'in the result' అని వారువ్రాశారు. అందువల్ల తామే దృష్టితో తెచ్చారో తెలుసుకొనడానికిగాను హైకోర్టు జడ్జిమెంటులో relevent portions అయినా యివ్వండి అన్నాం. Relevent portions కూడా మావద్ద లేవు అన్నారు. ఇది చాలా ఆశ్చర్యకరమైన పరిస్థితి. ఇది కేవలం టెక్నికల్ రీజనే అయితే నేను అందరినీ బ్రతిమలాడుకునేవాడిని. టెక్నికల్ రీజన్‌కాబట్టి మనం అట్టే చెప్పక్కరలేదు అని. కాని substance లోనే బాగా లేదు. చేసింది న్యాయంగా లేదని చేసిన

ఎలిగేషన్స్ అన్నీ పరిశీలించి తేమయొక్క పవర్స్ అన్నీ exceed అయిపోయి మార్పులు చేశారని చెప్పబడింది. అందుచేత న్యాయమైన దృష్టితో మేము చెప్పేది పరిశీలించాలని మాయొక్క కోరిక. ఇదంతా అయిపోయిందిగదా! అయిపోయిన దానిని నెలిడేట్ చేద్దాం అంటే హైకోర్టు దృష్టికి వచ్చినప్పటికి, ఇందులో అన్యాయాలు జరిగినవనే కారణాలవల్ల క్వాష్ చేసిన పరిస్థితులు తెలిసిన తర్వాత మేము తిరిగి ఆదే రివేలిడేట్ చేస్తామని యిప్పుడు మంత్రిగారు చెప్పడంమాత్రం న్యాయం కాదు. ఏ కారణంచేత హైకోర్టువారు యిది క్వాష్ చేశారనేది చూసి, వాటిలో ఎక్కడ అన్యాయాలు జరిగినవో గమనించి వాటిని సెట్ రైట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. గవర్నమెంటు అన్నది ఒక పార్టీకోసం అనిగాని, ఒక గ్రూపు కోసం అనిగాని ఏర్పడినదికాదు. ఒకప్పుడు పార్టీ రీ-ఆర్గనైజేషన్‌లో ఏ వ్యవహారాలు వచ్చినప్పటికీ, మొత్తంమీద అడ్మినిస్ట్రేషన్‌లో న్యాయన్యాయాలు దృష్టిలో వుంచుకుని చేయవలసినదని నేను వినయ పూర్వకంగా మంత్రిగారికి చెబుతున్నాను. దేశం అంతటాను గగ్గోలు అయిపోయిన వ్యవహారం అన్నిపక్షాలనుంచి వచిన complaints చూసి మీరు ఒక conclusion కు రావచ్చు. ఏమని? ఈ బ్లాకులయొక్క పునర్నిర్మాణం న్యాయంగా జరగలేదు అని. న్యాయంగా జరగలేదనే ఆభిప్రాయానికి తాముకూడావస్తే వాటిని న్యాయంగా చేయవలసిన విధాయకం గవర్నమెంటుపై వున్నదని మనవి జేస్తున్నాను. దీనితో ఏమీ ప్రమాదంలేదు. మూడునాలుగు నెలలు కలెక్టర్ చేతుల్లో పెట్టి, లేక బి.డి.ఓస్. స్పెషల్ అడ్మినిస్ట్రేషన్ క్రింద పెట్టి న్యాయంగా డిలిమిటేషన్ అంతా చేసి ఎలక్షన్స్‌అన్నీ నడిపించవలసిందని కోరుతున్నాను. ఇందులో యింకొక విషయంకూడా వున్నది. ఇప్పుడు వారు క్వాష్ చేసిన వాటిలో రిడిలిమిటేషన్ కాని సమితులుకూడా వున్నాయి. ఉదాహరణకు కర్నూలు జిల్లాలో, కర్నూలు సమితి కోడుమూరు సమితి, నందికొట్కూరు సమితి, ఆత్మకూరు సమితి వున్నవి. వీటిలో మార్పు చెయ్యలేదు. చెయ్యకపోయినా సహవాసదోషంవల్ల, ఈ జి ఓ రద్దుచేయడంవల్ల యివికూడా చెడిపోయినవి. నే నేదో విషయాలు అపోజిషన్ పార్టీలోవుండి చెబుతున్నవనుకోవద్దు. ఇన్నివిధాలైన complaints అన్ని పక్షాలవై పునుండి వస్తున్నప్పుడు ఏమి చేయాలి! న్యాయం జరిగేట్లుగా చూడాలి. క్లాజువారీ చర్చవచ్చినప్పుడు తాము అవకాశం యిస్తే యిందులోని యిబ్బందులన్నీ నేను వివరంగా చెబుతాను. ఈ జనరల్ డిస్కషన్‌లో నేను వినయపూర్వకంగా మనవిజేసేది—న్యాయం చేయండి. పేరు వుంటుంది. కొత్తగా ఎలక్షన్స్ పెడితే నష్టం వస్తుందని అనుకోకండి. సమితికి 50 మందికో 60 మందికో T.A. యిస్తే యివ్వవలసివస్తుందితప్ప అంతకంటె పోచ్చుఖర్చుకాదు. ఒకప్పుడు న్యాయందృష్ట్యా ఖర్చు

ఆనే ఆర్డ్యుమెంటుకూడా తీసుకురాకూడదు. అందరికి సంతోషం, సంతృప్తియివ్వండి. మీ చేతికి యీ పంచాయతీరాజ్ వచ్చిందికాబట్టి న్యాయం కలగజేశారనే ప్రతిష్ట కూడా కల్పించుకోవలసిందిగా నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటస్వామి (పరుచూరు) :— అధ్యక్షా, ఈ సమరణబిల్లు హైకోర్టు తీర్పుదృష్ట్యా తేవడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. హైకోర్టుకు చాల మంది వెళ్ళారు. మంత్రివర్గంమీదనో, మరొకరిమీదనో కక్షతో కాదు. దాదాపు 60, 70 సమితులనుంచి రిట్ పిటిషన్స్ పడ్డాయి. చాల అక్రమమైన పద్ధతిలో బంపిణీ చేయడం, గ్రామాలను విభజించడం, ఎన్నికలు జరపడం జరిగిందని. దానిని రద్దుచేస్తూ హైకోర్టు తీర్పు యిచ్చింది. ప్రభుత్వం యీ విధమైన పక్షపాత దృష్టితో చేసిందని హైకోర్టు క్వాష్ చేస్తూ తీర్పు యిచ్చింది కాబట్టి మంత్రివర్గం కాకి పోయినా, కనీసం దానికి సంబంధించిన మంత్రిగారయినాసరే రాజీనామా యిచ్చి వారి prestige కాపాడుకొని, తరువాత సక్రమపద్ధతిలో వీటిని జరిపిస్తారనుకున్నాము. లోగడ మనకు ముఖ్యమంత్రిగావున్న సంజీవరెడ్డిగారు కర్నూలు బస్ రూట్స్ విషయంలో ఢిల్లీలో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని పత్రికలలో చూడడంతోనే రాజీనామా యిచ్చారు. అది మొన్ననే జరిగింది కాబట్టి మరచిపోయి వుండరు. ఆ సాంప్రదాయాన్నిబట్టి తప్పకుండా రాజీనామా యిస్తే అదీ జరగలేదు. మానీ వున్న అనామలీస్ అన్నీ -- హైకోర్టు ఒక స్థూలమైన జడ్జిమెంటు యిచ్చినప్పుడు— మొన్న గవర్నరు ఆడ్రసుమీద జనరలు డిస్కషనులోకూడ ఏ యే జిల్లాలలో ఎట్లా అన్యాయాలు జరిగాయో చెప్పాను. గుంటూరు జిల్లాలో ప్రత్యేకంగా చాలా అన్యాయాలు జరిగాయి. బాపట్ల బ్లాకు ఏరియాలో హెడ్ క్వార్టర్సు పెట్టలేదు. పేరు బాపట్ల, కాని బాపట్ల బ్లాకులో బాపట్ల లేదు. బాపట్ల పొలిమేరచుట్టూ ఒక గ్రామం కూడ లేదు. బాపట్ల ఫిరాకులో, మధ్యలో పెట్టవలసిన కేంద్రాన్ని బాపట్లలో పెట్టారు. బ్లాకులన్నిటిని పునర్విభజనలోకూడ అన్యాయాలు చేశారు. ఈ డిలిమిటేషనులో హైకోర్టు తీర్పుదృష్ట్యా ప్రభుత్వానికి ఛాన్సు వచ్చింది కాబట్టి అనామలీస్ లేకుండా చేస్తే కొంత తృప్తిగా వుంటుంది. మీరు ఎన్ని విమర్శలు చేసినా మేమే కదా చెలుస్తున్నది అని బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారనుకోండి. కావచ్చు, కాని ఒంగోలు తాలూకాలోవున్న గ్రామం రెండు బ్లాకుల హెడ్ క్వార్టర్సుదాటి మూడవ బ్లాకు హెడ్ క్వార్టరుకు వచ్చి బ్లాకు మెంబరుగావుండి పనిచేయాలంటే— అసలు ఆ మెంబరులకే విశ్వాసం లేకుండా పోయింది. ఇదివరకు గ్రామాలలో ఇవి ప్రజల కోసం పెట్టారు, ప్రజాసేవకోసం వికేంద్రీకరణ వుంది అనుకునేవారు. కాని, దీనిని

చూస్తే దండయ్యగారి రాజ్యం జ్ఞాపకం వస్తోంది. చాలామంది నవ్వుకుంటున్నారు. ఆయనగారి రాజ్యంలో పగలును రాత్రి, రాత్రిని పగలు చేశారట. ఒంగోలు తాలూకాలో గ్రామం బాపట్ల బ్లాకులో, బాపట్ల తాలూకాలో గ్రామం ఒంగోలు బ్లాకులో లేకపోతే తెనాలి బ్లాకులోవేసి– దండయ్యగారి రాజ్యం జ్ఞాపకం చేసే పద్ధతిలో పరిపాలన జరుపుతున్నట్లు వుంది. కొత్త మంత్రిగారైనా అనామలీస్ సరి చేయకుండా చేయడం చాల విచారకరమైన విషయం. కొంచెం సైము తీసుకొని యివి సరిచేసి చేస్తే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను. ఇది ప్రతిష్టకు సంబంధించిన సమస్య కాదు. ప్రతిష్ట ఏమీ పోదు, ఇట్లా చేస్తే ప్రతిష్ట యింకా పెరుగుతుందనేదికూడా ఉన్నది. ఇన్ని ఒడుదుడుకులతో– మళ్ళా సుప్రీంకోర్టుకు పోతామని అంటున్నారు. అసెంబ్లీమీదనే విశ్వాసం పోయే పరిస్థితికూడా వుంది. హైకోర్టులనుకూడా అసెంబ్లీవారు రద్దు చేస్తారా అని ప్రజలు అనుకోవచ్చు కాబట్టి ప్రశాంతంగా సరైన పద్ధతిలో చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా. ఈ బిల్లుగాని, పంచాయతి సమితులు ఏర్పాటుగాని ఎందుకు తెచ్చారనేది కాగితం చదివితే అర్థం అవుతుంది. ఆర్. సి. నం. 1796 – 64 హెచ్. సి. పంచాయతి సమితి ఆఫీసు, నర్సారావుపేట 6-7-64 మీటింగు నోటీసు— (కాగితం సైకి చూపించెను—) ఇదంతా ఒకటే కాగితం, అతికించలేదు. నర్సరావుపేట పంచాయతిసమితి సర్వసభ్య అర్జంటు సమావేశం 6-7-64 సాయంకాలం రెండు గంటలకు నర్సారావుపేట పంచాయ సమితి కార్యాలయంలో జరుగునుగాన సభ్యులందరూ సమావేశమునకు హాజరు కావల సిందని యిందుమూలముగా కోరడమైనది. అజెండా..... అయినది.

యన్. వెంకన్న,
బ్లాక డెవలప్ మెంట్ ఆఫీసరు. 7-7-64.

అజెండా

ఒకటినుంచి ఏడు వరకు గల అన్ని స్థాయీసంఘాలను ఏర్పాటు చేయుట,

దానిక్రింద

పార్టీ మీటింగు నోటీసు

నర్సారావుపేట పంచాయతి సమితి కాంగ్రెసుపార్టీ సర్వసభ్య సమావేశం/4-7-64 ఉదయం 8 గంటలకు నర్సారావుపేట శ్రీ కాసు వెంగళరెడ్డి, బి. ఎ., బి. పి. గారి భవనంలో జరుగునుగాన పార్టీ సభ్యులంతా హాజరుకా ప్రార్థన.

ఎన్. వెంకటేశ్వరరెడ్డి,
పార్టీలీడరు.

అజెండా

ఒకటినుంచి ఏడువరకుగల ఈన్ని స్థాయిసంఘాలు నెలకొల్పడంగురించి, తదితర ముఖ్య విషయాలు.

అధ్యక్షా, ఇది తమకు పంపిస్తున్నాను. వారికి నకలుమాత్రం యివ్వండి. ఒరిజినల్ యివ్వవద్దు. దీని అర్థమేమంటే - ఈ క్రింది భాగానికి పై భాగానికి కావాలి. బ్లాక్స్ ఆస్ని వేశారు. కాంగ్రెసువారికి కావలసిన పనులు బి. డి. ఒ. అజెండా— ఇక్కడ సెక్రటేరియట్‌లోవున్న గుమాస్తాలు, సెక్రటరీ చేశారు. అంతకంటే తేడా ఏమీ లేదు. ఇది పైలులో వుంచాలనికూడా మనవి చేస్తున్నాను. ఇది పాసేయడానికి వీలులేదు. దీనిమీద ఎంక్వయిరీ చేస్తారా ? బి. డి. ఒ. ఏ మీటింగుకు పంపిస్తాడు ? ఎలక్షను మీటింగుకు పంపిస్తాడా లేక కాంగ్రెసు కమిటీ ఎలక్షను మీటింగుకు పంపిస్తాడా ? రెండింటికి పంపించాడు. కాంగ్రెసు- ఎవరికి కావలసిన కాగితాలు వ్రాసుకోడానికి- యీ ఆఫ్టలు ఎందుకు, ఆర్డి నెన్సు ఎందుకు ? హైకోర్టు ఎందుకు, అసెంబ్లీ ఎందుకు, మనకు ఈ క్షోభ ఎందుకు ? లక్ష్మీనరసయ్యగారో, చెన్నారెడ్డగారో ఏది వ్రాస్తే అది అవుతుంది అని బిల్లు పెట్టితే మేము ఇట్లాగే యింటికి పోతాము...

శ్రీ ఎన్. ప్రసాదరావు :— గోపాలకృష్ణయ్యగారికి ఆ కాగితం ఎట్లా వచ్చింది ?

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఇదంతా ఒక కాగితంమీదనే వున్నదా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ, ఒకటే కాగితంమీద వుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— అది అంతంటిక్ పేపరేనా అని ప్రసాదరావుగారడుగుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— నేను ఛాలెంజి యిస్తాను. ఒక్కటే కాగితం, సంతకం వున్నది. ప్రసాదరావుగారు నామీద అనుమానముండి అడగలేదు, మీరు కన్ఫర్మ్ చేసుకోడానికి అడిగారు

దీనిమీద వెంకటేశ్వరరెడ్డి, పార్టీలీడరు సంతకం చేశారు. ఇవి కాంగ్రెసు బ్లాకులా లేక సమితి బ్లాకులా ? మొట్టమొదట బిల్లు తెచ్చారు. నోటిఫికేషను...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఆ కాగితం ఇట్లా యివ్వండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— నేను సంతకంతూడచేసి యిస్తున్నాను. (సంతకంచేసి డిప్యూటీ స్పీకరుగారికి పంపించెను).

మొదట డిలిమిటేషను, ఇంకొక కాగితంలో రి డిలిమిటేషను— ఆ తరువాత యింకొకపదం ఏమి వస్తుందో నాకు తెలియదు. దేనికి యీ బ్లాకులు నిర్ణయించారు ? గుంటూరు జిల్లాలో సత్తెనపల్లిని మునిసిపాలిటీగా డిక్లేర్ చేశాము కాబట్టి ఎలక్షనులు లేవని మొదట చెప్పారు. తరువాత పంచాయితీ సమితిలోకి ఫిరంగిపురంలో కలిపామని చెప్పారు. ఎలక్షను జరుపుతాం అన్నారు. ఈ ఎలక్షన్లు జరిగిన తరువాత ప్రశిడెంటు ఎట్లా ఉండగలుగుతాడనే ప్రధానమైన point ఉంది. ఇపుడు ఎవరు అధికారంలో ఉన్నారు ? హైకోర్టు రూలింగ్‌లో—

The power vested in the Government under section 3 is quashed not only to the extent delimitation of blocks affects abolition of samithis but also to the extent that such abolition affects any constitution of other samithis. దాని ప్రకారం ఎలక్షన్లు అయినవారు రద్దు అయినారు. ఆఫీసులు మాత్రం ఈరోజున ప్రశిడెంట్ల చేతుల్లోనే ఉన్నాయి. వారు దిగాలా, అక్కరలేదా ? లేక contempt of court క్రింద హైకోర్టువారికి నోటీసులు ఇవ్వవలసి వస్తుంది, హైకోర్టు జడ్జిమెంటు రానిదే ఇది మా చేతికి వచ్చినవుడు ఏమి చేయాలనేది question ? ఈ శాసనం ఎంత అన్యాయంగా ఉన్నదంటే అయూబ్ ఖాన్‌గారి basic democracy మాదిరి ఉంది. ఎలక్షన్లు నా ఇష్టవచ్చినట్లు చేసుకుంటాము, వారితో బాటే

ఎలక్ట్ చేసుకున్నవారు కలిసి వోటు చేయాలన్నారు. ఇంకా ప్రజా స్వామికంలో జవం చావలేదు కాబట్టి కొంతైనా చూపించారు. ఆ అనుమానం తీరడానికి ఈ ప్రభుత్వం delimitationవల్ల తమకు కావలసిన పరిస్థితులు కల్పించుకున్నదితప్ప ఇంకొక విధంగా కాదు. ఇపుడు కొన్ని చెబితే హైకోర్టుకుపోయే వారికి సుప్రీం కోర్టుకు పోయేవారికి అవకాశం లేకుండా చేస్తామనే భయం ఉంది. వారుచేసిన ఆవకతవకలు ఇంకా పూర్తి కాలేదు. పాపం ఇంకా పండలేదు పాపం ఎవరు చేశారు, నాకు తెలియదని లక్ష్మీనరసయ్యగారు అంటున్నారు. పాప ఫలితం మీరు అనుభవిస్తున్నారు కనుక పాపం చేసినవారుకూడా రాజీనామా ఇవ్వండి అంతాకలిసి మూసీ నదిలో స్నానం చేయండి! అపుడు బైటకువస్తే దేశం అంతా హాయిగా ఉంటుంది. మమ్మల్ని ఎందుకు పాప పంకిలంలో ముంచుతారు? డెమాక్రసీ గొంతుక నొక్కిపారేస్తున్నారు! ఒకటిన్నర రోజుల నోటీసుతో ఆర్డినెన్సులో దానిని తెస్తే ఏది శాసనసభ అవుతుందా? దానికి ఉన్నవలసిన గౌరవం ఇస్తున్నారా? సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సరాసరి అమ్లైతే అవుతుందా, లేదా అని చూడకుండా సంజీవరెడ్డిగారు రాజీనామా ఇస్తే దేశం అంతా బాగా ఉంది అన్నారు. ఆ సాంప్రదాయానికి సంబంధించిన మనుష్యులేకదా వారు! ఆయనతోపాటే ఆ సాంప్రదాయాన్ని మూటకట్టుకుని ఢిల్లీలో యమునలో స్నానం చేయాలని అన్నారా- మీరుమాత్రం మూసీలో స్నానం చేసేటట్లు? మాట్లాడ్డానికి ఏమీ విషయం కనబడడం లేదు. అన్యాయంగా గొంతు పిసికినవాణ్ణిగురించి ఏమి చెప్పాలి? సెక్రటేరియట్ గురించి మనకు ఎందుకువచ్చిన తిప్పలు! వారు ఏమి వ్రాయాలంటే అది వ్రాస్తారు, లేకపోతే ఉద్యోగం తీసేస్తారు. లేకపోతే ఒక ఊరునుంచి మరొక ఊరుకు transfer చేస్తారు, వాళ్ళ తోక మేము విచారించనక్కర లేదు, ప్రజలకు ఉన్న హక్కును శాసనసభకు ఉండే హక్కును ఏ పూటకు ఆ పూట ప్రాస్కీకరించి brute majorityతో ఇట్లా చేసుకుంటూ పోతుంటే ఫాసిజంకు దారితీయడం తప్ప డెమాక్రసీ కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి :—అధ్యక్షా, ఏ ముహూర్తాన ఈ బిల్లు ఈ శాసనసభలో ప్రతిపాదించబడినదో కాని అన్నీ విఘ్నాలే, అన్నీ తొందరలే, ఆఖరుకు హైకోర్టు తీర్పు ఇవ్వవలసి వచ్చింది, దానికి కారణాలు ఏమిటి? ఈ బిల్లు drafting చాల తప్పుగా ఉందని నేను భావిస్తున్నాను. Bill draft చేసేటపుడు ముందు దానిని హైకోర్టు న్యాయమూర్తులతో బార్ కవున్సిలు అధ్యక్షులతో అటువంటి expertsకు ఒకసారి చూపితే బాగుంటుంది, తర్జన భర్జనలు, వేళాకోళం ఇక్కడ

తీసుకువచ్చేబదులు legal expertsకు చూపితే బాగుంటుంది. హైకోర్టు న్యాయమూర్తులను నియమించేటప్పటి మాదిరిగానే Bar లోపల A.–1గా ఉన్నవారినే తెచ్చి ఒకమందు Law Secretaryగా recruit చేస్తే బాగుంటుంది కాని ప్రమోషన్ కీతిగా వచ్చేవారిని పెట్టవద్దని మరొకసారి మనవి చేస్తున్నాను, సమితుల పునర్వ్యవస్థీకరణ, పునర్విభజన చేయవలసిన అగత్యం ఎందుకు ఏర్పడింది ? ఇటువంటిది మద్రాసుకు ఏర్పడలేదు; మైసూరుకు ఏర్పడలేదు; బొంబాయికి ఏర్పడలేదు. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు తీసుకురావలసి వచ్చింది ? ఇందులో కొంత మైక్యం మిగులుతుంది అన్నారు. ఎంత వ్యయం తగ్గుతుందయ్యా అంటే 30 లక్షల రూపాయలు. చిన్న సూచన చేస్తున్నాను ప్రభుత్వం దానికి ఒప్పుకుంటే వెంబడే ప్రతిపక్షాలు దానికి ఒప్పుకుంటాయి. మన స్కూల్సులో ఒక్కొక్క క్లాసులో 40 మంది పిల్లలు ఉండాలని అన్నారు. ఒక్కొక్క క్లాసులో 100 మంది చొప్పున పెరిగితే సగంమంది ఉపాధ్యాయులు తగ్గుతారు; వ్యయం తగ్గుతుంది. ఆ విధంగా చేయదలచుకున్నారా ? అట్లా అయితే మాకు అభ్యంతరం లేదు. పిల్లలకు చదువు చెప్పాలని లేదు, ఇన్ని స్కూల్సు పెట్టాము, ఇంతమంది పిల్లలకు విద్య నేర్పుతున్నాము, నేర్చుకున్నారా లేదా అనేది మా concern కాదు— ఈ రకంగానే బ్లాకు జనాభాను రెట్టింపు చేయడంలో ఆలోచించారని అనుకుంటాము. మేము బ్లాకులు పెట్టాము, పంట పండలేదు, పశువులు మంచిని రాలేదు, భూసారం పాడైపోయింది, అరణ్యాలు నాశనం అయిపోతున్నాయి, చెట్లు చేపలు పెట్టడం లేదు, కాటకపరిస్థితులు దేశంలో ఏర్పడ్డాయి. అయినా బ్లాకులు మాత్రం విస్తరించాయి. అసలు బ్లాకులు ఇంత పెద్దవి చేయడం తప్పు. కేంద్రప్రభుత్వం ఆక్షేపణ చెప్పింది. అయినా మొండి శిఖండి కీతిగా మనం పట్టుమాత్రం వదులుకోలేదు మనకు భల్లూకం పట్టు, నాశనం అయిపోయినా ఫరవాలేదనే పట్టు పట్టే తత్వం మనకు ఉంది. కోతి మిఠాయిగల సురాయిలో చేయి పెట్టినట్లు ఉన్నది. ఎస్. కె. డేగారు వచ్చి ఒప్పుకోను అన్నారు, మనికి రాదు అన్నారు. అయినా మన ప్రభుత్వం లెక్క పెట్టలేదు. అయినా ఏదో నచ్చచెప్పారు. అయినను వాపసు తోలేశారు. బ్లాకులు ఇంత పెద్దవి చేయడంవల్ల ఉత్పత్తి తిగ్గుతుంది. దానికి కాంగ్రెసు సంస్థయే responsible కావాలని మనవి చేస్తున్నాను ఇపుడు బ్లాకుల ఎలక్షన్ విచారణలోకి వచ్చింది. గోపాలకృష్ణయ్యగారు చాల సవ్యంగా అన్నారు It has been a false democracy. పాకిస్థాన్‌లోని basic democracy కంటే అధ్వాన్నంగా తయారైనది. గ్రామ పంచాయితీ సర్‌పంచ్‌కు ఎన్నిక అవుతుందో కాదో, ఒక జీపు, పెద్ద పూలదండ— మొన్నటి నాగేశ్వరరావుకు సన్మానం చేసినపుడు ఎంత పెద్ద పూలదండ వేశారో

అంత పెద్దది— తీసుకుని ఒక జీపు కారువద్ద ఒక భూస్వామి అక్కడకు వచ్చి ఉంటాడు. ఎలక్షన్ కాగానే ఆ పూలదండ ఆయన మెడలో పడుతుంది; అంతే క్షణంలో అదృశ్యంఅవుతాడు. మరల ఎన్నికనాడేకనిపిస్తాడు. ఒక గుంపుగాజీపులలో పెట్టుకొని గొర్రెల గుంపును తెచ్చినట్లు, కంబడి 50 మందిని బందోబస్తు పెట్టుకుని— ఒక్కొసారి అయిదువందలమందికూడా ఉంటారు— తెచ్చి అధికారం తమ హస్తగతం చేసుకున్నారు. ఈ అధికారం ఎందుకు? జీపులు ఉంటాయి. పెట్రోలుఉంటుంది. బడ్జెటులో అనుగ్రహం పంచిపెట్టడానికి అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయులు ఉంటారు. గ్రామ సేవకులు ఉంటారు వీరందరిని ఆక్కరికు వచ్చినపుడు ఎన్నిక లకు వాడుకుందామనే ఈ డ్రేకంతప్ప దేశ సౌభాగ్యం, అభివృద్ధి, అధికోత్పత్తి కావా లని చేసినదేమీ కాదు. హైకోర్టు తీర్పుప్రకారం 321 బ్లాకులలోను ఎన్నిక జరి పితే ప్రతి బ్లాకు రు. 10లు కంటె ఖర్చుకాదు. ఆర్. డి. వో. హోదాలో; కుర్చీలో కూర్చుంటాడు; నామినేషన్లు తీసుకోవాలి; ఎలక్షన్ పూర్తి చేయించాలి. మరి 3210లు కోసం ప్రభుత్వం తర్జనభర్జనకు అవకాశం ఎందుకు ఇస్తోంది? ఇప్పుడు ఎన్నికై వచ్చిన పెద్దమనుషులు. reactionary elections కాకుండా పోతే కాంగ్రెసుకు నష్టం అవుతుంది.

శ్రీ ఎన్. ప్రసాదరావు :— అధ్యక్షా, హైకోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత క్రొత్త పరిస్థితి ఏర్పడిందని మాట్లాడిన వారందరు చెప్పారు. ఈ క్రొత్త పరిస్థితిలో మామూలు సాంప్రదాయాలప్రకారం ఇదివరకే ప్రభుత్వం, High Court judgment ఇచ్చినపుడే రాజీనామా ఇవ్వవలసి ఉంటుంది. ఆ సాంప్ర దాయాలమీద వారికి గౌరవం లేనందువల్ల రాజీనామా ఇవ్వలేదు. ఈ జడ్జిమెంటు వచ్చినప్పటికి దానిని తమకు అనుకూలంగా మార్చుకోడానికి తాము ఏమీ తప్పుచేయ లేదని ఇందులోనుంచి బైట పడడానికి చాలా డొంక తిరిగుడు ప్రయత్నాలు చేస్తు న్నారు. ఈ జడ్జిమెంటులో మాపై malafides ఉన్నట్లు వ్రాయలేదు. కాబట్టి సద్దుద్దేశంతో చేశాముకాబట్టి చట్టంలోని సెక్షన్‌ను పొరపాటుగా అర్థం చేసుకో డంలో తప్పుగా వ్యాఖ్యానించడంలో వచ్చిన technical చిక్కుగా ప్రభుత్వం తమ చర్యను సమర్థించుకోడానికి ప్రయత్నం చేస్తోంది. కాని వాస్తవం మాత్రం దాదాపు ఏ చట్టంమీదగాని ఏ ఎన్నికలమీదగాని యింతమంది యింత పెద్ద ఎత్తున High Courtకి writs వెళ్ళినటుపంటివిమాత్రం లేవు. మామూలుగా చట్టాన్ని అన్యాయంగా తప్పుగా పొరపాటుగా వ్యాఖ్యానించి అమలు పరచడమే కాకుండా ప్రభుత్వం అమలు పరచడంలో దురుద్దేశ్యంతో అమలు జరిపిందని అందరికీ తెలుసును.

ఇంత పెద్ద controvercy మన రాష్ట్రంలో ఏర్పడింది అంటే దానికి ప్రధానమైన కారణం ప్రభుత్వం ఎన్నికలను బ్లాకుల విభజనను దురుద్దేశ్యంతో చేయాలని అనుకోబట్టి. అయితే ఈ దురుద్దేశ్యం ఏమిటి ? ఏ రూపంలో ఉంది అన్నప్పుడు మనకందరికీ తెలిసినట్లుగా శాసనసభలో యిదివరకు చెప్పాము, ఇప్పుడు చెబుతున్నాం. ప్రతి సందర్భంలోకూడా బ్లాకు విభజన తమ పార్టీకి అనుకూలంగా యితర పార్టీలకు వ్యతిరేకంగా చేసే దురుద్దేశంతో బ్లాకు విభజన జరిగింది. ఈ దురుద్దేశాన్ని ఎదుర్కొనడం కోసం మార్గం లేదు. ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా వినరని తేలిపోయిన తరువాత, కలెక్టరుకి ఎన్ని చెపి, నా వినరని తేలిపోయిన తరువాత గత్యంతరంలేని పరిస్థితులలో High Courtకి వెళ్ళారు. ఒకటి చట్టవిరుద్ధముగా జరిగిందని ఆక్కడ ఫీల్డుమీద విభజన జరిగేటప్పుడు అన్యాయం జరిగింది, ప్రభుత్వం దురుద్దేశ్యంతో వ్యవహరించింది. ఈ రెండు కారణాలవల్ల వెళ్ళారు. చట్టానికి లోబడి జరిగిందా, పైబడి జరిగిందా అనే విషయాన్ని considerationలోకి తీసుకున్నప్పుడు చట్టానికి విరుద్ధముగా జరిగింది. అక్కడ అన్యాయంగా జరిగిందని దృష్టిలో పెట్టుకుని వారు తీర్పులు యిచ్చారు. అసలు చట్టానికే విరుద్ధముగా జరిగినప్పుడు ఏ బ్లాకు విభజన ఎంత అన్యాయంగా జరిగిందనే పరిశీలన వారికి చేయవలసిన అవసరం లేకపోయింది. అందువల్ల బ్లాకు విభజన రెండు కారణాలవల్ల జరిగినప్పుడు తమ పార్టీకి లాభం చేసుకొనడం అనే ప్రత్యేకమైన దురుద్దేశంతో చేసినప్పుడు ఆటువంటి దురుద్దేశము చట్టరీత్యా ధర్మరీత్యా విరుద్ధముగా జరిగిందన్నప్పుడు ప్రభుత్వం High Court తీర్పుననుసరించి రాజీనామా ఇవ్వవలసి ఉంది. అయితే ఆడిమాండు High Court జడ్జిమెంటులో వాయిలేదని సమర్థించుకున్నారు. వాయకపోవచ్చు. నిజంగా ఆ మాట వాస్తవే బ్లాకుల విభజన దురుద్దేశముతో జరిగిందని జడ్జిమెంటులో వాస్తవే వారుమాత్రం ఇదివరకే రాజీనామా ఇవ్వవలసి ఉండేది. రాజీనామా ఇవ్వకపోతే వారికి ఏమీ గౌరవం ఉండేది కాదు. వాయలేదు కాబట్టి అది యివ్వాళ debatable pointగా మన ముందు మిగిలింది. వాయకపోయినప్పటికీ దానిలో అర్థం ఉందరికీ తెలుసును. ప్రభుత్వానికికూడా తెలుసునని మనవి చేస్తున్నాను. సవరణబిల్లు తీసుకొని వచ్చినాడే సెక్షను 3కి కూడా సవరణ తీసుకు వచ్చారు ఇదివరకు లేనటువంటి అధికారాన్ని సెక్షను 3కి సవరించడంద్వారా ఉత్తరోత్తరా ఎప్పుడైనా అధికారం పొందడంకోసం మొదటినుంచీ ఉంచుకోవడంకోసం తీసుకురావడం జరిగింది. ఆనాడు, amending bill తీసుకువచ్చిననాడే ప్రభుత్వానికి తెలుసును. చట్టానికి విరుద్ధముగా చేసినామని అర్థమయినది. ప్రజలందరు దీనిమీద గోల పెడుతున్నారు.

సమితులన్నిను ఈ విధముగా అన్యాయంగా విభజన జరిగిందని గమనించిన తరువాతనే ఆ సవరణబిల్లు తీసుకొనిరావడం జరిగింది. ఆంతకుతప్ప ఇందులో కారణం లేదు. అది అయిపోయిన తరువాత లీగల్‌గా వారికి justification యిందులో ఎక్కడ ఉంది. High Court జడ్జిమెంటు యిచ్చిన తరువాత అన్యాయంగా విభజన జరిగిందన్నతరువాత విభజనను లీగలైజ్ చేస్తూ సవరణకు సవరణ తీసుకుని రావడం న్యాయమా అని అడుగుతున్నాను ఎప్పుడైతే చట్ట విరుద్ధంగా జరిగిందని తీర్పు వచ్చిందో బ్లాకుల విభజన ఫీల్డుమీద తికమకలుచేసి వారి పార్టీకి అనుకూలముగా చేసిన అన్యాయ విభజనను పునర్విచారింపకుండా దానిని న్యాయంగా మార్చడానికి న్యాయ శాస్త్రంలో ఇరికించడానికి వారికి ఏమీ authority లేదు. దీనిని న్యాయశాస్త్రి రీత్యా సమర్థించుకోలేకపోవడమే కాకుండా political గాకూడా సమర్థించుకోలేరు. ఇంత పెద్ద అన్యాయం జరిగిన తరువాత జరిగినదానిని rectify చేయడానికి మొత్తం Houseను oppositionను confidenceలోకి తీసుకుని వార్డు విభజనకు stay చేసి తిరిగి విభజించడానికి న్యాయంగా చేయడానికి సక్రమమైన principle పెట్టడానికి ప్రభుత్వం ఆలోచనచేస్తే ఇందులోనైనా కొంత గౌరవం ఉండేది. అన్ని రీతులా ప్రజల అభిప్రాయాన్ని చట్టంయొక్క విధిని రాజకీయ ధర్మాన్ని తిరస్కరించి ఈ సవరణ తీసుకువచ్చారు కాబట్టి దీనిని వ్యతిరేకించడంతప్ప మరొక మార్గం లేదు.

శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు) :—ఇప్పుడు పనముందున్న బిల్లుపై రెండురోజులు అసెంబ్లీలో తర్జన భర్జన జరగడం రీజియనల్ కమిటీకి వచ్చిన సందర్భంలో రీజియనల్ కమిటీ విషయంలో స్పీకరు రూలింగు యిచ్చారుగాని ఇక్కడకూడా తర్జన భర్జన జరగడం amendment కి అవకాశం యివ్వకపోవడం రీజియనల్ కమిటీకి ఏబిల్లువచ్చిందో ఆ బిల్లురూపంలో హైకోర్టు తీర్పుని దాచి పెట్టడం అప్పుడు రీజియనల్ కమిటీకి దాని విషయంలో అవకాశం యివ్వకపోవడం జరిగింది. ఇప్పుడైనా ఇక్కడకు రావడం ఉంటే తెలంగాణాలో గాని ఆంధ్రప్రదేశ్‌లోగాని సమితుల యొక్క డిలిమిటేషన్ సమస్య వచ్చినప్పుడు సమితులను ఎక్కువ చేయడం జరిగింది. మూడురోజులక్రితం ముఖ్యమంత్రిగారు ప్రశ్నలకు జవాబు చెబుతూ అసెంబ్లీ నియోజకవర్గాలను విడదీసే సందర్భంలో కమిటీ సరిగా అమలుపెట్టలేదు. యిష్టంవచ్చినట్లు నియోజకవర్గాలను విభజించిందని వారు feel అయినారు. అదే విధముగా సమితులను విభజించినప్పుడు జరిగింది. ప్రభుత్వం దానిని సరిగా చూడకుండా యిష్టంవచ్చినట్లు అధికారంలో ఉన్నవారిని ఎవరు ఎవరు మెజారిటిరావాలి ఏ విధముగా తాము అధికారంలోకి రాగలుగుతామని అనుకున్నారో ఆ విధముగా సమితులను విభజించడం జరిగింది. మిగతా సభ్యులు చెప్పినప్పుడు ఏ సమితులను ఏ విధముగా విభజించారో

వివరంగా చెప్పడం జరిగింది. రిజర్వేషన్ నిర్ణయించినప్పుడు సమితి ఏ రిజర్వుడు అని ఏది షెడ్యూల్డు కులాలవారికని నిర్ణయించినప్పుడు వాటినికూడా అనుకూల వర్గమైన ప్రెసిడెంటు రారని అనుకున్నారో ఆ రిజర్వేషనుకూడా తీసివేశారని జనరలుగా ప్రకటించడం జరిగింది. ఖమ్మంజిల్లాలో రిజర్వుడు అని ప్రకటించిన సమితిని జనరలు చేయడం జరిగింది. ఇదంతా జరిగిన తరువాత సమితి ప్రెసిడెంటు ఎన్నికలు జరిగిన తరువాత తప్పనిసరి అయి ప్రభుత్వానికి ఎన్నివిధాలు చెప్పినా వినినప్పుడు పంచాయతిబోర్డు ఎన్నికలు జరిగి సమితి ఎన్నికలు జరిగిన తరువాత తప్పనిసరి అయి హైకోర్టుకి పోవడం జరిగింది. హైకోర్టు నిర్ణయం జరిగింది. హైకోర్టు తీర్పువచ్చిన తరువాతనయినా కనీసం ప్రభుత్వం తిరిగి పంచాయితి బోర్డు ఎన్నికలను పెట్టవలసిన పనిలేదు. ప్రభుత్వానికి డబ్బుఖర్చవుతుంది కాబట్టి వీలులేక పోలే లేకపోవచ్చు. సమితి సమస్య వచ్చినప్పుడు డిలిమిటేషన్ సక్రమంగా చేయలేదని, చేసినవికూడా ఆకర్షరూపంగా కాకుండా చేశారు కాబట్టి ఆర్టులో లేదు కాబట్టి పెట్టనేరదని హైకోర్టు తీర్పుయిచ్చారు. దానినిబట్టి ఏ సమితులను డీలిమిటేషన్ చేశారో ఆ సమితులకే తిరిగి ఎన్నికలు జరిపే అవకాశంఉంది. ఆ ఎన్నికలను జరపడానికి ప్రభుత్వం ఒప్పుకొనక పోవడానికి కారణం ఏమిటి ? సమితి ఎన్నికలలో ప్రభుత్వానికి అయ్యేఖర్చు ఏమీలేదు. ఏ మెంబరు పోటీచేయదలచుకున్నారో ఆయన సభ్యులను కాచడం ఖర్చుపెట్టడం యిది వరకు జరగనే జరిగింది. మునుముందు ఆ సభ్యులే ఖర్చు పెట్టుకుని పోటీచేయబోతున్నారు. సమితి ప్రెసిడెంటుగా వారికి ఖర్చవుతుందిగాని ప్రభుత్వానికి చిల్లిగవ్వ ఖర్చుకూడా లేదు. చివరకు తిరిగి సమితి ఎన్నికలను జరపడానికి ఒప్పుకోకుండా హైకోర్టుతీర్పును తూలనాడుతూ అనుకున్నట్లు చేయాలనే ఉద్దేశ్యంతో దీనిని మార్చడం మునుముందు సమితులను డిలిమిటేషన్ చేసే అధికారం తీసుకుంది. ఏ సమితిగాని యిష్టం ఉన్నప్పుడు పదిమైళ్ళ దూరంలో ఉన్న గ్రామాలను ఇంకో సమితిలో పెట్టవచ్చు అట్లా పెట్టినప్పటికి సమితి ఎన్నికలు జరుగుతుందా అంటే జరగదు ఇప్పుడున్న సమితి క్రిందకు move చేసినప్పుడుగాని కొన్ని గ్రామాలను వేసినప్పుడుగాని ఆ సమితిలో ఉన్న ప్రెసిడెంట్ ఉంటాడని ప్రకటించవచ్చును. లేదా తిరిగి ఎన్నికలు జరపవచ్చు. అనుకూలంగా ఉన్న ప్రెసిడెంటు ఉంటే ఆ చైర్మన్ను ఉంచుతారట ఇష్టంలేని సమితి ఎన్నికలు జరగవు. ఇది సరియైనదికాదు. తిరిగి డిలిమిటేషన్ చేయాలనుకున్నా ఆ సమితిక్రిందనే చేయాలి. ఎప్పుడో అయిదు సంవత్సరాల వరకు పంచాయతిబోర్డు ఎన్నికలు జరపరు. ఆ సందర్భంలో మార్చుకుంటే బాగుంటుందిగాని సంవత్సరానికి, ఆరునెలలకు తమ యిష్టం వచ్చినప్పుడు మార్చి ఎన్నికలు జరపడానికిగాని లేక అదే ప్రెసిడెంటును

ఊరుచడానికి గాని ఏవరు తమచేతిలో తీసుకున్నారు. జిల్లాపరిషత్తు ఎన్నికలు ఉన్నాయి. ఆపుచేశారు. రాబోయే జిల్లా పరిషత్తు ఎన్నికలలో మన ఆక్టులో ఏముంది. ఆ జిల్లాలో వోటరుగా ఉండి ఆక్టివుంటే M.L.C. అయినప్పుడు అక్కడ ఉండవచ్చునని ఉంది. ప్రభుత్వం ఏమి మార్పుచేయ బోతున్నదో తెలియదుగాని, నిన్న, ఇవ్వాళ 15 రోజులలో సమితి ఎన్నికలైన తరువాత కొంతమంది M. L. C. లను ఆజిల్లాలో వోటరుగా చేర్పించారు. ఇది ఎక్కడి న్యాయమో ఆలోచించాలి. న్యాయంగా జరగాలంటే ఎన్నికలలో మెజారిటీ వచ్చిన వారికి జిల్లా పరిషత్తు పోయే అవకాశం ఉండాలి. అట్లా లేకుండా వోటరుగా చేసే అవకాశం యిప్పుడుకూడా యివ్వడం నెలలో వోటరుగా చేరినవారికి జిల్లా పరిషత్తులో నమోదు కావడం, జిల్లాపరిషత్తులో వోటుచేసే అధికారం యివ్వడం సరియైనదికాదు. ప్రభుత్వం మొదట ఆక్టు చేసినప్పుడు తప్పో ఒప్పో చేసింది. దానిని ఇపుడు పరచడానికి ప్రయత్నం చేయాలి. దానిని వమ్ముచేయడం సరియైనది కాదు. ఇప్పటికైనా తిరిగి సమితి ఎన్నికలు జరపాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఆది ఏమి పద్ధతోకాని ప్రభుత్వము ఎప్పుడు ఏ చట్టము తెచ్చినా ఆ చట్టానికి కొద్దిరోజులలోనే ఆ మెండుమెంటు రాక తప్పదు. ఆది ఏమి పద్ధతోకాని ప్రభుత్వము ఏ చట్టము తెచ్చినా ఆ చట్టము రాజకీయాలను దృష్టిలో పెట్టుకొనే కాని అందులోని న్యాయాన్యాయాలను విచారించి లేదు. ప్రభుత్వము ఏ చట్టము తెచ్చినా ఆ చట్టములో సర్వాధికారాలు తమకు వుండాలనే అభిప్రాయము తప్ప జనరల్‌గా కొన్ని సూత్రాలు అయినా పెడదామనే అభిప్రాయము ఊసకు అయినా వుండదు. అందుచేత పంచాయతీ సమితి అనే దానిని ఒకటి ఏర్పాటు చేసేదానికి హక్కువుంది అన్నపుడు కనీసము delimitation చేసినపుడు ఇంత జనాభాను బట్టో లేక ఇప్పుడున్న administrative area ని బట్టో పంచాయతీ సమితిని విభజిస్తాము అనేకనీస సూత్రాలు లేకుండా మాఇష్టము వచ్చినట్లు మా ఇష్టము వచ్చినచోట ఇష్టము వచ్చిన పద్ధతిలో పంచాయతీ సమితి ఏర్పాటు చేస్తాము అనే డిక్లేటోరియల్ పవర్సుతో కూడిన చట్టము తీసుకొని రావడము ఈ ప్రభుత్వానికి అలవాటు అయినది. ఈ అలవాటు గురలవాటుగా పరిణమించి ఒక G O. ని pass చేశారు ఆ G.O రాకముందే డెప్యూటీ సెక్రటరీ గారు చెప్పారట. ఆ G. O. సక్రమముగాలేదు అని legal గా పనికి రాదని చెప్పినా లెక్కచేయకుండా ఇటువంటి అభిప్రాయము వచ్చినది కదా ఇది నిజమేనా అని Legal Department ను అయినా కనుక్కోకుండా సర్వాధికారము వారి చేతులలో వుందికదా అనిచెప్పి ఈ నాడు ప్రభుత్వము తనఇష్టమువచ్చినట్లు delimi-

tation చేసి దానిని అమలు జరపడానికి ఒక జి. ఓ.ను అమలుజరిపినది. ప్రభుత్వము ఆ జి. ఓ. ప్రకారము చేసినది తప్ప ఈ విధమైన పద్ధతి మంచిది కాదని తీవ్రమైన నిందారోపణలతో మొన్న High Court దానిని రద్దుచేసినది. ఆ జి. ఓ. రావడమే న్యాయము కాదు ఇది పద్ధతి కాదు. డిపార్టుమెంటులో వున్న ప్రధాన డెప్యూటీ సెక్రటరీగారు ప్రభుత్వానికి చెబితే ప్రభుత్వము దానిని ఖాతరు చేయలేదు. అది నిజమా కాదా అని ప్రభుత్వము Legal Departmentని ఎందుకు కనుక్కోలేదు. దానికి ఒకే కారణము కన్పిస్తోంది. ఆ కారణము ఏమిటి? "మాకు బుర్రలోకి delimitation చేయాలని ప్రవేశించినది, లీగలా కాదా అనే సంగతి మాకు అవసరములేదు. మాకు హక్కు వుంది. High Court వ్యతిరేకిస్తుందా మాకు ఇంకొక హక్కు వుంది. మెజారిటీ వుంది కాబట్టి మేము ఎట్లాగూ అసెంబ్లీలోకి వస్తాము, అసెంబ్లీలో వచ్చి మా రోడ్ రోలర్ మెజారిటీతో ఎన్ని కేకలు పెట్టినా, ఎంత సవ్యమని నిరూపించినా ఆబ్జెక్షన్‌ను ధిక్కరించి pass చేయగలము" అనే పద్ధతిలో దీనిని తీసుకువచ్చి దీనిని అమలు జరపాలని చేసే ప్రయత్నము ప్రజాస్వామ్య పద్ధతి కాదు. Formal democracyయే కాదు. ఆ democracyకి content లేకపోతే అది democracy కాదు. పద్ధతి లేకపోతే ఆ democracy ఈ విధముగా వెర్రితలలు వేస్తుంది అని వారికి చెప్పదలచుకున్నాను. ఉదయము మంత్రిగారికి కోపము వచ్చి నేను కొంచెము dignifiedగా ప్రవర్తించలేదని అన్నారు. నేను మంత్రిగారిని అతుగుతున్నాను. ఇంత undignifiedగా ఈ చట్టానికి సంబంధించినంతవరకు ప్రభుత్వము ప్రవర్తించినదే దానికిగాను ప్రభుత్వము ఈనాడు దేశానికి అసెంబ్లీకి తుమాపణ కోరుతుందా, తుమాపణ చెప్పకుంటుందా, చెప్పకోదు. ఎందుకంటారు. ప్రభుత్వానికి ఇలాంటిది సర్వసామాన్యమైన కార్యక్రమాలు కాబట్టి ఇలాంటి పొరపాట్లు అలవాట్లుగా పరిణమించినవి కాబట్టి తప్పొప్పులు కన్పించవు కాబట్టి ప్రభుత్వానికి undignifiedగా కన్పించలేదు. అసెంబ్లీ దగ్గరకు రాకుండానే G. O.ని pass చేశారు. ఇప్పుడు వచ్చింది. ఎట్లా వచ్చారు. Time ఇవ్వకుండా కనీసము amendmentsని అయినా move చేయడానికి అయినా రీజినల్ కమిటీకి time ఇవ్వకుండా ఆదరా బాదరా ఈ బిల్లును pass చేయాలనే చేస్తున్న ప్రయత్నము ఇది గౌరవప్రదమా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఈ బిల్లును hurry-burryగా pass చేసి వీరు చేసిన తప్పులన్నిటిని ఈ చట్టముద్వారా నిర్వహించుకోవాలని చేస్తున్న ప్రయత్నము చాల ప్రమాదము అని, ఇప్పటికైనా సరే మంత్రిమండలి జాగ్రత్తగా ఆలోచించి వారు తెచ్చిన ఈ క్లాజును రద్దుచేసి, తిరిగి పంచాయితీ సమితి ఎన్నికలు జరిపితే High Court pass చేసిన strictures

నుంచి కనీసము ప్రభుత్వము కొంచెము నేర్చుకోవలసినది నేర్చుకొన్నది అని అనిపించుకొంటారు. లేకపోతే undignified behaviourలో, undignified పద్ధతిలో ఈ బిల్లును pass చేసే మార్గము డెమక్రసీకి చాల ప్రమాదము అని హెచ్చరిక చేస్తూ ఈ చట్టము మొత్తముగా ఆ కారణముచేత వ్యతిరేకించవలసిన అవసరము మాకు కన్పిస్తున్నదనే విషయాన్ని తెలియచెప్పదలచుకొన్నాను.

Sri R. Dasaratharama Reddy (*Kovur*) :—Mr. Speaker, Sir, the Panchayat Samithis and Zilla Parishads have been in existence for a number of years. From experience gained by people connected with the administration thereof as well as the Government and also several members of this House, it has been unanimously felt that large sums of money are being wasted and therefore an election was necessary. The Government have, therefore, examined this proposal and thought of reducing the samithies without in any manner impairing their efficiency and at the same time saving large sums of money which were being spent on administrative expenses and utilising the same for the purpose of development. This has been a principle accepted by the Government at the instance of all parties and several members of this House as well as outside. It is, therefore, to bring out this principle that they appointed a high-level committee. The High-level committee went into the question and decided on reducing the number of samithis by another process than what has ultimately been decided upon by the Government. Therefore, the question of reduction is a principle which has been accepted and which is in consonance with the wishes of all the members of the House. So, the other point for consideration is, after that matter has been decided, the distribution has to be made; naturally, any distribution by a body will not be identical with a distribution by another body, however high-level body that may be. Naturally, there

will be some difficulties and one cannot convince that a decision made by one body is just and will be acceptable to everyone. Similar is the case with regard to a judgment. The matter that has now gone before the High Court has come before a particular bench. The bench also found difficulty in coming to a decision. Both the sides have advanced arguments, weighty arguments, and the bench itself took considerable time to come to a decision. If the matter had come to another bench, probably the decision would have been different or even if the Government should dispute this judgment and take it to the Supreme Court, the result might be different, but that is not the way in which the Government looked at this judgment. It has given the greatest respect to the judgment and to the bench that delivered it. It has taken the judgment in right spirit and, therefore, what is duty of the Government now when it found that a notification that is used by it has been decided by the court to be not lawful ? The judgment did not go into the merits of this case except with regard to the G. O. and its efficiency in law. There were allegations made in the writ petitions that there was also lack of *bona fides* on the part of the Government. No doubt, a litigant who goes before the court is entitled to make all allegations in the hope that one or the other might come to his help. I am not speaking anything about the *bona fides* of the distribution; that is not the matter on which anything is given in the judgment. Some learned members have referred that in the judgment strictures have been passed. To the best of my knowledge, the judgment did not deal with those aspects, of the *mala fides* or the *bona fides* of the distribution. The only matter about which the judgment refers to whether the Govern-

ment had power. While one side said they had ample power the other side stated that it is necessary to have legal power or sanction of the Legislature by law. The High Court found that law was necessary and therefore said that the G. O. that has been issued is *ultra vires*; on the basis of the G. O., the Government cannot arrogate to itself a power which it did not get legally from the House. With the greatest respect to the judgment and without going frivolously to the Supreme Court or something, I would say the Government has decided to bring in this legislation. In another case which has gone to the Supreme Court from the Cuttak High Court, there was this contention raised and the Supreme Court has observed in the judgment that no doubt the judgment must be respected, but it is also the duty of the Legislature to rectify the defects, if it is possible for them to do it and if they have got the legal legislative competency. So, the only matter for consideration is, in bringing this amendment, whether this House is competent to bring this amendment to rectify the defect. That is done *bona fidie*. Subsequently, the other question has arisen that the Government when it brought the original bill, did not include in it, the validity of elections; that has been surrepetitiously brought in under their influence when the matter went to the Regional Committee. No doubt, there may be two opinions on the question whether it is proper to hustle through the matter and have the legislation without giving reasonable chance to the hon. Members, as provided under bye-laws. That is a differest aspect but my submission at this stage is there is lot of *b da fides* on the part of the Government in bringing this amendment also. I am

stating at this stage that it is open to the Government even now, after this session is over, to prorogue this House and to request the Governor to issue an ordinance to validate the elections. That is exactly what has been done in the Cuttak municipality elections. Elections have been found to be invalid. A litigant who went to the court succeeded. Soon after an ordinance was issued. Subsequently, when the ordinance was being attacked, in order to bring legislation, a bill was also in the House. It was very unfortunate that leave of the House was not given to introduce the Bill which was anologous and on the same lines as the ordinance but all the same the ordinance also lapsed later. The matter went up to the Supreme Court. The Supreme Court found that an ordinance is as good as a law made by the Legislature; it has got full powers and efficacy and therefore, what has been validated will endure even after the expiry of the ordinance. Therefore, now I would submit if the Government really wants to validate the elections, without taking the consensus of opinion of this House, it is open to them after the session is over to prorogue the House and issue an ordinance validating all these elections and never more come before this House for that purpose because an election which is validated will endure; it does not require continuous legislation. That is the law of the land for which all my friends have great respect and that is the law as enunciated by the Supreme Court. I would, therefore submit that when the Government is seeking the help of this House in the matter of regularising what they thought was *bona fide* or proper but what has been found by a competent authority to be illegal, there is no reflection on the Government, there is no

reflection on the High Court. It is only a question of a legislative body respecting the decisions of the court; it is not a question of flouting the judgment; it is not a question of invalidating the judgment. The Supreme Court has held, by validating all irregularities, it is open to us to invalidate the judgment of a court; that is our privilege. It is no reflection upon the High Court; it is showing the greatest respect to the High Court. Therefore, my submission is, in bringing this legislation, the Government has done its best and is *bona fide*.

Then, the next matter for consideration is, several members have stated that the opinion of officers has been flouted I can say from reliable sources and from statements made elsewhere that statement is not correct. As fas as this is concerned, it is after all an opinion. Even the Law officers might err. The hon. Speaker is aware that some time ago when we were disputing about the rights of river waters, each Government had its own legal officers. The Advocate General has advised each Government that it has got a strong case which certainly cannot be true. The legal advisers of three States have given different opinions, conflicting with each other, and each Government tried to assert its right thereof but the legal officers of the Central Government gave a different opinion saying that our rights were not correct. Therefore, my submission is that even a judgment you cannot say is correct. Judgments go wrong; they are over-ruled, but a judgment is final and has to be obeyed, as long as it is there and is not set aside. It is in that spirit we have taken the judgment and Government has come before us seeking the help of this House for the purpose of administering the

law. Of course, hon. members have stated that the panchayat administration is not good; of course, it is a different matter. If they think that the panchayat administration and democracy is not established-as a matter of fact, democracy is not furthered by these institutions — it is certainly open to them to move for the repeal of the Act. There is no grievance about it. I agree with them that several irregularities and illegalities are committed. They are all besides the point.

I thank you for giving me this opportunity

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Point of order, Sir ఎవరైనా తమ హక్కులు పోయినప్పుడు కోర్టుకు వెడితే వారందరినీ litigant అనటం న్యాయంకాదేమో ?

Sri R. Dasaratharama Reddy :— "Litigant ' is not an unplarliamentary word; it is a legal term. A person that litigates is a litigant. I have not used it in the ordinary sense in which a common man understands. It is a legal expression. A person that litigates is a litigant. I have not expressed anything else. If it is understood differently I apologise.

(*Sri Vavilala Gopalakrishnayya rose*—)

Mr. Deputy Speaker :— If it is understood differently, he has apologised. It is a legal term which he has used. He has given explanation for that and he has apologised if you take it otherwise but it is a legal term which he has used and there is no objection for it.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ఈ బిల్లు రీజినల్ కమిటీలో ఎమెండ్ మెంట్ తీసుకువచ్చి ఎంత తొందరగా పాస్ చేయబడిందో ఇక్కడ వారి ఉపన్యాసాలవల్ల ఖచ్చితంగా తెలుస్తున్నది. మొట్టమొదట జి. వో.ను చూపించి

చటం, జి. వో. సభ్యులకు సరైన టైమ్‌కు అందచేయకపోవటం, కేబినల్ కమిటీలో జి. వో. విషయం ప్రస్తావించకపోవటం జరిగింది. దీనితోబాటు High Court యొక్క జడ్జిమెంటు ఆడిగినప్పటికీ అది ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధం కాలేదు. ఆ జడ్జిమెంటు కాపి ఇచ్చివుంటే దానిలో వుండే వాదాన్ని అర్థం చేసుకొనటానికి వీలు అయ్యేది. మంత్రిగారుకూడా చదివి వుంటే దానిలోవున్న implications అర్థం చేసుకొని బిల్లు ప్రవేశ పెట్టటానికి వీలు అయ్యేది. ఇంత తొందరగా ఈ బిల్లును ఎమెండ్‌మెంట్ ఫారంలో తీసుకు రావలసిన అవసరం ఏమి వచ్చిందో తెలియటం లేదు. Retrospective effectతో amendment తీసుకువచ్చారు. అట్లాగే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో బిల్లుకూడ తీసుకురావటానికి అధికారం ఉన్నప్పుడు అలా తీసుకురాకుండా ఈవిధంగా ఎందుకు చేశారో అర్థం కావటం లేదు. ముఖ్యమంత్రి గారు ఈ జడ్జిమెంటును చదవకుండా ఈ బిల్లును తీసుకురావడం సవ్యంగా లేదని మనవి చేస్తున్నాను. నాగిరెడ్డిగారు చెప్పినట్లు లా డిపార్టుమెంటును కన్‌సల్ట్ చేయకుండా ఫరవా లేదు, High Court interfere కాదు అనే ఉద్దేశంతో జి. వో. తీసుకు వచ్చి పాస్ చేస్తున్నారు. డిలిమిట్ చేయటానికి ఒక High Power కమిటీని వేశారు. కమిటీవారు అన్నిచోట్లకు తిరిగారు. కొన్ని రికమెండేషన్సు ఇచ్చారు. హైపవర్ కమిటీవారిచ్చిన రికమెండేషన్స్ ఎన్ని మార్చారు. ఎందువల్ల మార్చవలసి వచ్చిందవి అడుగుతున్నాను. వారు కొన్ని బ్లాకులను అట్లాగే వుంచాలని చెప్పినా, దానిని ఖాతరు చేయకుండా ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు మార్చటం జరిగింది. బ్లాకులు మార్చిన తీరును చూస్తుంటే గ్రామస్థులు కొత్త బ్లాకు హెడ్ క్వార్టర్సుకు పోవాలంటే ఎన్నో మైళ్ళు చుట్టూ తిరిగి వెళ్ళవలసి వస్తున్నది. ప్రజలు అనేక కష్ట నష్టాలకు గురి కావటం జరుగుతున్నది. నందిగామా తాలూకా తీసికొంటే ఆక్కడ నాలుగు బ్లాకులు వున్నాయి. ఒక బ్లాకును అసలు ముట్టుకోలేదు. అది చిన్న బ్లాకు. ఆక్కడ వున్నవారికి గవర్నమెంటుమీద వత్తిడి, ఇన్‌ఫ్లూయన్స్ తీసుకువచ్చే శక్తి వున్నది కనుక దానిని చిన్నది అయినప్పటికీ ముట్టుకోలేదు. మిగిలిన బ్లాకులను చాల అపసవ్యంగా మార్చారు. ఒక బ్లాకును మరొక బ్లాకును కలిపేటప్పుడు కంటిగ్యుటి వున్నదా, లేక సౌకర్యాలు వున్నాయా అనేవి ఏవీ చూడకుండా కలిపారు. నందిగామాలో కొన్ని గ్రామాలు కంచికచెర్లకు కలిపారు. ఆక్కడకు పోవాలంటే మధ్యలో ఏరు దాటాలి. అది దాటాలంటే పదిహేను మైళ్ళు ప్రయాణం చేయాలి. అర్థం లేకుండా డిలిమిట్ చేయడం జరిగింది. దానికి సంబంధించి హైకోర్టులో రిట్ పిటిషన్స్ పడ్డాయి, పడుతున్నాయి, ఎన్నో పెండింగ్‌లో వున్నాయి. మంత్రులకు అత్మబంధువులయినవారు రిట్ పిటిషన్స్ వేయటం జరిగింది. మంత్రులయొక్క బంధువులు, కొడుకులు రిట్ పిటిషన్స్ వేసే పరిస్థితి ఉన్నదంటే మన ప్రభుత్వ పరిపాలన

ఎలా వున్నదో సీరియస్ గా ఆలోచించాలని మనవి చేస్తున్నాను, ఇప్పుడు వున్న రిట్ పిటిషన్స్ తేలితే ప్రభుత్వం ఏమి చేయబోతున్నది, ఆర్డినెన్స్ చెల్లదని వేసిన రిట్ పిటిషన్ను హైకోర్టు ఎలాచేసి దానిని ఇన్ వాలిడ్ చేస్తే ప్రభుత్వం ఏమి చేయబోతున్నదని అడుగుతున్నాను. హైకోర్టులో వున్న రిట్ పిటిషన్స్ విషయం తేలిన తరువాత సమగ్రమయిన శాసనం తీసుకువస్తే ఇంత ఎక్కువ ఆవకతవకలు జరగటానికి వీలు లేదని మనవిచేస్తున్నాను. హైకోర్టు జడ్జిమెంటుకు ఎంతో గౌరవం ఇచ్చామని కాంగ్రెసు తరపునుండి కొందరు చెప్పారు. గౌరవం వైకి రాకుండా జడ్జిమెంటును పాతేశారని అనిపిస్తున్నది. హైయెస్ట్ రిగార్డు ఇచ్చి డీసెన్ట్ బరియల్ గా ఇచ్చారని నాగిరెడ్డిగారు అంటున్నారు. బి.డి.ఓ. గారికి డెప్యూటీ సెక్రటరిగారి సంతకంతో ఒక ఆర్డర్ పంపించడం జరిగింది. The Collectors are therefore requested to issue necessary instructions to all the Block Development Officers that the elections to the Standing Committee of the panchayat samithis need not be proceeded with pending the issue of further instructions. Standard Committee elections ఆపమనా High Court యొక్క judgment, High Court judgment మీరు supply చేసినటువంటి కాగితంలో ఏమి ఉంది.

In the result, the notification G. O. Ms. No. 532 dated 15-5-1964 of the Panchayat Raj Department of the Government of Andhra Pradesh, which is the only notification that is impugned, being *ultra vires* the powers vested in the Government under S. 3 (3) and 2 (b) is quashed not only to the extent the delimitation of the Block affects the abolition of the Samithi but also to the extent that such abolition affects the reconstitution of other Samithis.

Blocksఅన్ని abolish అయిపోయినాయంటే ఒక Standing Committee elections ఆపేస్తే బ్లాక్స అన్నీ abolish అయిపోయినట్లేనా ? అక్కడ President ఏమన్నా ఉత్తరువు చేయడానికి వీలున్నదా, లేదా ? Presidents చాన్జెస్ తీసుకున్నారు కనుక గతనెల 30 తారీకునే చాన్జెస్ తీసుకున్న తరువాత వారు presidentగా ఉన్నారా, పోయినారా ? ఈ రోజు ఉన్నటువంటి High Court యొక్క ఉత్తర్వు ఏమిటి ? వాళ్ళందరునుకూడ అక్కడనే ప్రెసిడెంట్లుగా

ఉండేటట్లయితే మరి High Court యొక్క judgment respect చేసిన ట్లేనా ? అసలు ఇది High Courtలో చూచుకున్నట్లయితే ఒక వేళ contempt of Court క్రింద వస్తుందేమో ఆలోచించవలసినటువంటి అవసరం ఉన్నది మాత్రం నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందువల్ల ఈ విధానం చూచినప్పుడు మాత్రం ఏ విధంగానూ దీనిని మీరు High Court judgmentను respect చేసినట్లు ఎక్కడా కూడాను అవుపడలేదు. అంతేకాదు. ఈ blocks delimit చేయడంలో దీనిలో మీరు తీసుకున్న అధికారంమాట ఎంత విపరీతంగానే, విద్వేషంగాను ఉన్నాయో ఆలోచించండి. తొందరపడి మీరు ఇవన్ని draft చేస్తూఉండడం వల్ల వచ్చినటువంటి చిక్కు. బ్లాకు ఉండాలంటే ఈనాటికైనా ఇంత population ఉండాలి; ఇన్ని గ్రామాలు ఉండాలి, ఇన్ని పంచాయితీలుండాలిగా యింత యేరియా ఉండాలి, contiguty ఉండాలి అని ఏమన్నా రాశారా అంటే ఏమీ రాయలేదు. గవర్నమెంటు తన ఇష్టంవచ్చినప్పుడు తనకు వీలుగా ఉన్నప్పుడు ఎట్లా పడితే అట్లా చేయడానికి High Court judgment ఉన్నాసరే లేకపోయినాసరే ఇవి లేవని భావించి చేయడానికి అధికారాలు తీసుకోవడం ప్రారంభించారు. దీనికి ప్రాధాన్యత ఏమిటి, మళ్ళీ తిరిగి మీ ఇష్టం వచ్చినట్లు చేసేటప్పటికి దానికి ఇబ్బందులు కలుగజేయడమే తప్ప దానిలో ఏమీ ఉండదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందుచేత దీనిలో ఇచ్చినటువంటి ఎమెండు మెంటుకూడ దానివల్ల వచ్చేటటువంటి ప్రజలకు వారికి అనుకూలంగా ఉండే విధంగా బ్లాక్సును divide చేసేందుకు

(*Mr. Speaker in the Chair*)

అందుకు వీలుగా ఉంటుందని చెబుతున్నాను ఆధ్యక్షా, ఇప్పుడు పంచాయితీ ఎన్నిక కొండ ప్రెసిడెంటుగారికి ఒక నోటీసు ఇచ్చారు. Standing Committee elections జరగవని మాత్రమే నోటీస్ ఇచ్చారు. అంటే ఏమిటి ? Is there still a President ? మీరు ఇచ్చినటువంటి ఉత్తర్వువల్ల ప్రెసిడెంటు ప్రెసిడెంటుగానే ఉంటాడు, మిగిలిన వ్యవహారాలు జరుగుతూ ఉండవచ్చు. ఆకడ పంచాయతీ సమితి జనరల్ బాడీ సమావేశాలు జరుపవచ్చు. ఇవన్నీకూడ జరపడానికి ఏమన్నా యిచ్చినటువంటి ఉత్తర్వు ఆటంకం లేదు అని మీరు ఇచ్చినటువంటి ఉత్తర్వు వల్ల ఈ Standing Committee elections మాత్రమే జరగకుండా ఆగిపోయితప్ప అంతకన్న ఏమీ జరగదు. అందుచేత మీరు High Court judgmentను ఏవిధంగా నుrespect చేయడం లేదనేటటువంటి విషయం స్పష్టంగా మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. తరువాత constitution of the blocksలో వాటిని ఏర్పాటు చేయడంలోకూడ ఈ amendment ద్వారా మీ ధోరణి మాత్రం ఎక్కడా సవ్యంగా లేదు. ఇప్పటికైనా కూర్చొని బ్లాక్ అంటే ఎలా ఉండాలి, దీని స్వరూపం ఎలా ఉండాలి అని ఏమన్నా పెట్టడానికి పూనుకున్నారా ? ప్రతి

5 సంవత్సరాలకు ఒకతడవ High Power Committeeని వేసి వారికి ఏదో అధికారాలు ఉన్నాయని చెప్పి వారు తిరిగి వచ్చిన తరువాత మీరు చెప్పినది సరిగా లేదని పాపం వాళ్ళను అగౌరవపరచి తిరిగి ఇంటికి పంపించేటటువంటి కార్యక్రమం తప్ప ఇంక ఏమి ఉన్నదని నేను అడుగుతున్నాను. అందువల్ల గవర్నమెంటు ఇన్ని విపరీతమైన అధికారాలు తీసుకోవడం ఎక్కడా సరిగా లేదు. ఇంకొక విషయం చెప్పి ముగిస్తాను ఇంకో విషయం మనం చూడవలసిన అవసరం ఉన్నది. దానిలో ఇంకొకటి ఏమి చెప్పారంటే ఎవరైనా ఈ బ్లాక్‌లో ఉండేటటువంటి సభ్యులు 6 నెలలుకనుక లేకపోయినట్లయితే అతను ఎందువల్ల పోయినాడో ఎక్కడకు పోయినాడో పోలీసు, ఆడేదో scheduled tribes వాళ్ళకోసం ఏదో file open చేస్తారట, ఏట్లా అని చెప్పి గవర్నమెంటు దగ్గరనుంచి తీసుకోవాలిట. లేకపోతే సభ్యత్వం ఊండదట ఇది ఏమి విడ్డూరమో నాకేమీ బోధపడడం లేదు. అంతే కాకుండా ఇట్లాంటివి అనేకమైనటువంటివి దీనిలో తొందరపాటుతో తీసుకొచ్చిన provisions అనేకం ఉన్నాయి వాటన్నింటిని సరి చేయవలసినటువంటి అవసరం ఉన్నది అందువల్ల దీనిని ప్రతిఘటించాల్సిన అవసరం ఉన్నది. దీనికి రీజినల్ కమిటీలో ఒక సక్రమమైనటువంటి చర్చలు సరిగా జరగలేదని అనేక రిపోర్టులు ఇక్కడ మనం ఉపన్యాసాలు విన్నాముకనుక మళ్ళీ దీనిని రీజినల్ కమిటీకి పంపించినట్లయితే మళ్ళీ High Court ఉత్తర్వు దగ్గరనుంచి వాళ్లు అంతా తిరిగి పరిశీలనచేసి వాళ్ళకు దీనివల్ల ఏవిధంగా ఎఫెక్టు కాబోతున్నదో, దానివల్ల ప్రయోజనాలు ఏమిటో అర్థంచేసుకోవడానికి వీలు ఉంటుంది కనుక ఆరకంగా చేయాలని నేను కోరుతూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్షా, పంచాయితీ ఎన్నికలు పంచాయతీ సమితి ఎన్నికలు జరిగిన తరువాత ఎందుకు ఈ శాసనాన్నిగురించి కానివ్వండి కొన్ని ఆపోజిషన్ పార్టీలవారు చాల బాధపడుతూ అనేక ప్రయత్నాలుచేసి ఏదో ఘోరమైనటువంటి నేరం జరిగినదని, పొరపాటు జరిగినదనే టటువంటిది ప్రజలదృష్టికి ఆ మాదిరి రూపంలో తీసుకొనిరావడానికి ప్రయత్నంచేస్తున్నారనేది మనందరికిబాగా తెలుసు దానివిషయంలోకి నేను ఇప్పుడు పోనవసరంలేదు. వారికి కోపంగావుంటే ఉండవచ్చు కాని 1,2 విషయాలు మనం సమగ్రంగా ఆలోచించమని నేను ప్రార్థిస్తున్నాను ఈసభాపర్వంనుంచి అనేక సార్లు శాసనసభచర్చలలో వచ్చినపుడు పంచాయతీ సమితులు వగైరాలలో సిబ్బంది ఎక్కువగా ఉన్నది, అనవసరంగా జీప్‌లు వేసుకొని తిరుగుతున్నారు. వీళ్ళను కార్యక్రమాలు, ప్రజలకు ఉపయోగపడేటటువంటి డబ్బు తక్కువగావుండి ఏదైనా మనం ఎక్కువ డబ్బును save చేసి ప్రజల ఉపయోగానికి గైతులకు బాధలకు ఇంకో కార్యక్రమానికో, ఇంకో కార్యక్రమానికో గ్రామాదులు బాగుపరచుకోడానికో ఉపయోగిస్తే బాగుంటుందనే టటువంటిమాట 1, 2 సార్లు కాదు, 3 సార్లు కాదు మా పక్షంనుండేకాక అన్ని పక్షాలనుండి వచ్చినటువంటి

వాదన. ఇది నీకు ఒక సారి జ్ఞాపకంకూడా చేస్తున్నాను ఉభ్యత్తో. ఇప్పుడు జరిగినటువంటిదికాదు. సుమారు సంవత్సరం సంవత్సరంన్నర కాలంక్రితం పంచాయితీరాజ్య మినిష్టరుగా ఉన్నటువంటి డాక్టర్ చెన్నారెడ్డిగారు అప్పుడు మేము 1964 జూన్ అదాయం మేము పంచాయతీ election లు ఈ పంచాయితీ decentralization కార్యక్రమంలో ఉన్నటువంటి సంస్థలకు ఎన్నికలు జరపాలని మేము నిశ్చయించుకున్నప్పుడు ఆ ప్రకారం కట్టుబడి ఉంటామని చెబుతున్నాను. మరి ఎందుకనో ఎన్నికలు కావాలి, కావాలి అని కోచేటటువంటి పార్టీలుకూడాను ఈ శాసన సభావేదికనుంచి మీరు వాయిదా వేయండి. 6 నెలలు వేయండి, సంవత్సరం వేయండి అని చేసినటువంటి వాదనకూడా జ్ఞాపకం చేస్తున్నాను. దానిని మేము నిరాకరించినాము. మేము అన్నమాటకు కట్టుబడి అనుకున్నప్రకారం 64 middleలో ఎన్నికలు జరుపుకున్నాము. ఈ వాదం ఎప్పుడైతే వచ్చినదో–నిజమే–దీనిలో కొంతవరకు సత్యం ఉన్నదేమో మనం గ్రహించవలసి ఉంటుంది, ఊరికే సిబ్బందికి మనం ఖర్చు పెట్టుకొనేదానికంటె లేకపోతే కేవలం బ్రిక్ ఇండ్ మోర్టార్‌కు ఖర్చు పెట్టుకొనే దానికంటె దీనిలో ఏమైనా కదించి కొంచం ఖర్చునుకనుక తక్కువచేసుకున్నట్లయితే ఈ డబ్బును ప్రజలకు ఉపయోగం నిమిత్తం నేను ఇదివరకు చెప్పినట్లు గ్రామాదులలో అనారోగ్య పరిస్థితులున్నాయి, గ్రామాదులలో వీధులేమిటి, లేకపోతే roads ఏమిటి చిన్న village communications ఏమిటి ఇవన్నీ ఇబ్బందిగా ఉన్నాయి. ఈ డబ్బును కొంతవరకు save చేసుకొని ప్రజలకు ఉపయోగం నిమిత్తం ఖర్చు పెట్టుకుంటే బాగుంటుందనేటటువంటి మాట శాసన సభ్యులయొక్క అభిప్రాయాలను గౌరవించి ఆ మాటను ఆలోచించడం జరిగింది. జరిగిన తరువాత ఇది ఒకరోజున ఒక మంత్రివర్గం లేక ఒక వర్గ సభ్యుడు లేకపోతే ఒక పార్టీవారో కేవలం కూర్చుని ఒక రోజున ఇన్నీ చేసినాము అనేటటువంటి మాటకూడా కాదు. ఒక సారి, రెండుసార్లు ఎన్నో సార్లు చర్చలు ఈ సభ్యులతో, అపోజిషన్ పార్టీ సభ్యులతో అనేకమైనటువంటి చర్చలు జరుపుకొని, తరువాతకూడాను regional conferance జరుపుకొని పంచాయితీ representative అయినటువంటి సమితి అధ్యక్షులు కానివ్వండి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు కానివ్వండి వాళ్ళతోకూడ సంప్రదించిన తరువాతనే దీనికి ఒక High Power Committee వేసి వాళ్ళుకూడ ఆలోచించినతరువాత రాష్ట్రంలో ఉన్నటువంటి 443 blockను 290కి కుదించవలసినదని, దీనివల్ల మొట్టమొదట non-recurring expenditure లో 2 కోట్లు రూపాయల పైచిలుకు వస్తుంది, recurring expindeture లో సుమారు 60 లక్షల రూపాయలు వస్తుందని ఎప్పుడైతే నుంచించారో ఇది బాగానే ఉన్నది, ఇంత డబ్బును మనం వృధా చేయడం ఎందుకు ఇది ఏదైనా ఇంకో ఉపయోగార్థం పెట్టుకుంటే బాగుంటుంది అనేటటువంటి నిర్ణయం జరిగింది. ఆ తరువాత Cabinetకూడా ఆలోచించినారు. కేవలం ఒక సారే మనం ఎక్కువగా cut చేస్తే నష్టం, 113 కైనా limit చేసుకుందాము అనే

టటువంటి మాటపై 290ని 306కు పెంచుకుందామని అన్నాను. 306 మనం నిర్ణయించుకొన్నాక S. K. Dayగారు అనేక మైనటువంటి ఉత్తరాలు వ్రాసినారు. ఆధ్యక్షా ఇక్కడ పంచాయితీరాజ్ మినిష్టరుగారికి— మీరు ఇట్లా తగ్గిస్తున్నారు, మీరు తగ్గిస్తే మాకు డబ్బు కొరత అపుతుందేమో, డబ్బుకొరత కావస్తుందేమోనని టటువంటిమాట అక్కడనుంచి రావడం, చర్చలు జరుపుకోవడం, రాత్రి మా స్వగ్రామంలో, అంటే నేను ఉండేడటువంటి ఇంట్లో S. K. Deyగారు, తిరువాత వారి Secretaryగారు, వారి Officers పంచాయితీరాజ్ మినిస్టర్ నేను మా officers రాత్రి 12 గంటలకు 1 గంట వరకుకూడాను 2 రోజులు చర్చ చేసినతరువాత వారి అభిప్రాయం ప్రకారం దానిని 320కో, 321కో పెంచడం జరిగిందని మనవి చేస్తున్నాను. నేను ఎందుకు ఇవన్నీ చెబుతున్నానంటే ఏదో ఇది ఒకరోజున అంతా తుదించి ఎవరికో అనుకూలంగా ఉండడానికి ప్రయత్నం చేశారు అనేటటువంటి మాట వచ్చి ందికనుక అది చాల పొరపాటైన మాట అని చెబుతున్నాను ఏదో దురదృష్టమో అదృష్టమో ఒక High Court judgment వచ్చినంత మాత్రాన ఏదో పొరపాటు అయిపోయింది అక్రమము అయిపోయింది అన్యాయము అయిపోయింది అంతా తలక్రిందులయిపోయింది అనేటటువంటిమాట, వారి వాదానికి వారు పంచాయితీ ఎన్నికలతో పొందినటువంటి ఫలితానికి అది ప్రతిఫలం కావచ్చును కాని ఇంకొకటి కాదని నేను ఖచ్చితంగా మనవి చేస్తున్నాను. ఆధ్యక్షా, ఏ law చేసినప్పటికి, మనం ఒక అభిప్రాయంతో చేస్తూ ఉంటాము. Legislation is a reflection of the people's will ఏదో కొన్ని చట్టాలు చేస్తాము. వాటి interpretation High Court గాని, Supreme Courtనాని ఇంకొక విధంగా తీసుకొని వాడడం సహజం, అదేమీ మాట కాదు. ఈరోజునే ఆంధ్ర పదేశ్‌లో ఈ ఒక్క case లోనే ఎక్కడైనా ఒక బ్రహ్మాండమైన పొరపాటు జరిగితే, తప్పకుండా దానినిగురించి మనము ఆలోచించవలసింది. నేను పెద్ద విషయాలలోకి పోనవసరం లేదు- ఒకటి కాదు, రెండు కాదు. ఎన్నో సందర్భాలు ఉన్నాయి. అసలు Inam Legislation లో 3 (2) Section ఎన్ని సార్లు మారింది. ఎన్ని సార్లు judgments మారినాయి ! నేను ప్రశ్నిస్తున్నాను. మనము జమీందారీ abolition చేయాలని అనుకొన్నాము. జమీందారులకు ఇంత హక్కు ఉండడానికి వీలులేదని అనుకొన్నాము. దానికి మనము legislation చేసినాము. చేసిన తరువాత, Supreme Court వారు, equitable compensation అది justifiableగా ఉండాలని, అది courtలో వాదించడానికి అవకాశం ఉండాలని చెప్పినారు. అది మన అభిప్రాయానికి వ్యతిరేకంగా ఉన్నది. ఇది justifiable కాదని చెప్పినాము. నిన్నగాక మొన్న 17th Amendment వచ్చింది. మాకు తెలుసు కోర్టులో ఉన్నటువంటి తీర్పు. Legislation కాదు, lawనుకూడా మార్చడం చాలా సులభము. Constitution మార్చినాము నిన్నగాక మొన్న,

3(2) (d) Sectionను మార్చినాము. Agricultural Relief Actను retrospective effectతో, 1938లో చట్టముచేసి 1937 నుంచి అన్వయిస్తుందని చెప్పినాము. చెప్పాలంటే, దీనికి వందలకు, వేలకు ఉదాహరణలు ఉన్నాయి. ఏదో ఒక చట్టము చేశాము. అందులో by implication ఉందని మనము అర్థం చేసుకొన్నాము. వారేమో implication ఉంటే చాలదు, ఒక express provision ఉండాలనేటటువంటి అభిప్రాయానికి వచ్చారు. అధ్యక్షా, మనకు తెలిసిందే, High Court వారు చేసినదానిని ఇంకొక Bench వారు దానిని కొట్టి వేయడము, లేకపోతే ఈ Bench వారు చేస్తే, Supreme Court వారు దానిని కొట్టివేయడము, Supreme Court వారు చేసిన తీర్పును మళ్ళీ Supreme Court వారే మార్చుకొనడము ఇవన్నీ సహజంగా జరిగేటటువంటివి. కాబట్టి ఏదో High Court judgment వచ్చినంతమాత్రాన, బ్రహ్మాండమైన నేరము, పొరబాటు చేశారనేటటువంటి అభిప్రాయము ఏదైతే ప్రజలకు కల్పించాలనేటటువంటిది చేస్తున్నారో అది చాలా పొరబాటు అని మనవి చేస్తున్నాను. నిజంగా ఇప్పుడు మిత్రులు దశరథరామారెడ్డిగారు చెప్పినట్లు High Court తీర్పు ఎప్పుడైతే ఈ మాటకు ఉద్దేశం ఉండదు, express provision ఉండాలి అని చెప్పినప్పుడు, దానిని గౌరవించి మనము చట్టమనకు amendment తెచ్చుకోవడం సహజమైనటువంటిది, న్యాయమైనటువంటిది సాధారణంగా జరిగేటటువంటిది. అందువల్ల దాన్ని గురించి పెద్దగా ఉపన్యాసాలు చేయడం, అందులో నాగిరెడ్డిగారు ప్రతిదానికి ఆవేశము తెచ్చుకొంటారు. వారు strictures అన్నారు. ఏమి judgment చదివి వారు strictures అని అంటున్నారని అడుగుతున్నాను. ఏదో Deputy Secretaryగారు ఒకటి ట్రాన్స్లేట్ చేస్తే దానిని Ministerగారు భాతరుచేయలేదని అన్నారు. ఎక్కడనుంచి వచ్చింది ఈ information అంటున్నాను. ఆ information ఎట్లా తెలిసిందని అంటున్నాను. అసలు ఎక్కడ ఉన్నది ? ఏమీ అర్థంలేకుండా...

శ్రీ టి. నాగిరెడ్డి :— ఎక్కడనుంచి తెలిసింది అనేది కాదు. అసలు అది వాస్తవమా కాదా ? ఎక్కడనుంచో తెలిసింది. అది వాస్తవము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— మీరు కొంచెము ఓపిక పడితే మంచిది. శాసన సభలో ఒకరు మాట్లాడేడప్పుడు ఓపిక ఉండాలి అదికూడా చెప్పుతాను కదా. అది లేదని మనవి చేస్తున్నాను. అటువంటిది జరగలేదు, జరగవలసిన అవసరం లేదు. ఇంకొకటికూడా చెప్పుతున్నాను. కొన్ని తాలూకాలలో five blocks ఇదివరకు ఉన్నాయి, లేకపోతే four blocks ఉన్నాయి. దానిని మూడు చేయాలి. లేకపోతే ఒక తాలూకా five blocks ఉన్నాయి. దానిని మూడు చేయాలి. అప్పుడు naturalగా కొన్ని గ్రామాలలో, కొన్ని firkasలో

మార్పులు చేయక తప్పదు. వేరే గత్యంతరం లేదు. మూడుకోట్ల, 68 లక్షల population అన్నారు. అది divided by 321 అంటే 60-1/2 మను ష్యులు ఒక దానికి వస్తారు. ఆ మాదిరే చేస్తారా అంటే అది వేరే విషయము. కాని కొన్ని సిద్ధాంతాలు లేకుండా ఏదో arbitrary గా చేశారు అనేది మేము ఒప్పుకో డానికి వీలులేదు అని మనవి చేస్తున్నాను. Tribal blocks అక్కడకూడా ఉండాలి. Tribal Blocksలో 4 వేలు population ఉండనివ్వండి, పాతిక వేలు population ఉండనివ్వండి, వారు వెనుకబడినటువంటివారు కాబట్టి వారి అభి వృద్ధి కార్యక్రమానికి మనము ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. అక్కడ Special B.D.O.ను వేయాలి. అక్కడ Tribal Presidentను, Vice Presidentను ఎన్నుకొనేటట్లు మనము చేయాలి. ఇంకొకరు వచ్చేటట్లయితే, వాళ్ళకు స్థానం దొర కదు. వాళ్ళ అభివృద్ధికి అవకాశము దొరకదు అని మనము నిర్ణయము చేసుకొన్నాము. అంతేకాకుండా ఏదైతే agricultural production ఉన్నదో, లేకపోతే Animal Husbandry production ఉన్నదో, Village Level Workers ఉన్నారో, ఈ బ్లాకులు తగ్గినప్పటికినీ, వారి సంఖ్య తగ్గడానికి వీలు లేదని అనుకొన్నాము. Primary Health Centres, వాళ్ళ సంఖ్య తగ్గడానికి ల్లలేదని అనుకొన్నాము. ఇదివరకు శాసనసభలో వ్యక్తపరిచారు. అనవసరమైనసిబ్బంది ఉన్నదని వాళ్ళకు 1°2 వేస్తున్నారు, 2కి 3 వేస్తున్నారు ఇదంతా అవసరమనిఒక్కొక్క సమితిలో 40 మంది ఉద్యోగస్థులు ఉన్నారని, ఒకసారి సంఖ్య చెప్పారు. ఇది అవ సరమని మనము అనుకొన్నప్పుడు, మనము దానిని ఆలోచించవలసిన అవసరము ఉన్నదా లేదా ? మనము ఈ రెండుకోట్ల రూపాయలు కానివ్వండి, అందులో వచ్చే టటువంటిది సంవత్సరానికి 50, 60 లక్షల రూపాయలు recurring కానివ్వండి. ఇది మళ్ళీ గ్రామాలకు పంచాయితీ సమితులకు వాళ్ళకు ఇస్తాముతప్ప ఇది తీసుకొని మళ్ళీ ప్రభుత్వ బొక్కసములోకి పెట్టుకుందామనే ఉద్దేశం లేదని మేము స్పష్టం చేయడం జరిగింది. కాబట్టి నేను ముఖ్యంగా మనవి చేసేది, ఈ legislation కావచ్చు, ఇంకొక legislation కావచ్చు, High Court దానిని కొట్టేయ వచ్చుగాక, వారికి అది న్యాయం అని తోచినప్పుడు High Court కొట్టివేస్తే అప్పుడు Legislature ఏమి చర్య తీసుకోవలసి యుంటుందో అది తీసుకొంటుంది, అవసరమనుకొంటే. మనము ఎప్పుడూ ఒక విషయము ఆలోచించాలి, మన intention clear గా ఉన్నదా లేదా అని. మన intention clear. 450 బ్లాకు లను మనము కుదించాలని అనుకొన్నప్పుడు, that is our policy. ఆ policy చేసుకొంటున్నప్పుడు, తప్పకుండా దానిని అమలు పరచవలసిన బాధ్యత ప్రభుత్వా నికి ఉన్నది. ఆ చట్టాన్ని రూపొందించడంలో, Sections draft చేయడంలో

వారికి ఒక అభిప్రాయం ఏర్పడి ఉండవచ్చు. అదికూడా పొరబాటని చెప్పడానికి వీలులేదు. High Court judgment వచ్చినతరువాత మనము అనుకోవాలి, ఏదైనాసరే వారు స్పష్టంగా చెప్పినారు, వారి interpretation అని. మనము అది basisగా పెట్టుకొని Legislation చేయవలసిన అవసరం ఈ శాసనసభకు ఉన్నది. వారు ఏమని చెప్పినారు. వారు ఏదో corporate body, perpectual seal ఏదో ఉన్నది. అటువంటిదానికి ఒక express provision లేనిదే మంత్రివర్గమునకు అధికారము లేదని చెప్పినారు. It is almost a technical point, interruption of a particular section. It is possible that some other High Court or the Supreme Court may come to a diffierent conclusion or may confirm their decision. The point is when once a decision is given ..... High Court నుంచి ఒక decision వచ్చినప్పుడు వ న intention మనము అమలు జరుపుకోవాలని అనుకొన్నప్పుడు amendment తప్ప Legislativeకు ఇంకొక గత్యంతరం లేదు. కాబట్టి అది చేసినారు. అందువల్ల ఏదైతే పొరబాటని అంటున్నారో అది కొంచెము బాగా లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అన్ని points cover చేసి మాట్లాడినతరువాత, నేను మాట్లాడనవసరంలేదని అనుకొంటున్నాను.

శ్రీ పి. సత్యనారాయణ :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఏదో principles ప్రకారం Blocks ఉండాలి, ప్రత్యేకంగా Tribal Blocks ఉండాలని చెప్పినారు. మొన్న ఈ అసెంబ్లీలోనే ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఖమ్మం జిల్లాలో seven tribal blocks ఉన్నాయని చెప్పారు. కాని అక్కడ వాస్తవంగా మొదట Tribal Blocksగా declare చేసినటువంటి బూర్గంపాడు, అశ్వారావుపేట Blocksను ఇప్పుడు generalగా మార్చివేశారు. మొన్న ఎన్నికలు generalగానే జరిగినాయి. ఈ మార్పులు అకస్మాత్తుగా ఎందులు జరిగినాయండి ?

Mr. Speaker :—There is one amendment given notice of by Sri Pillalamarri Venkatcswarlu to recommit the Bill to the Regional Committee. Are you moving that amendment, Sri Pillamarri Venkateswarlu ?

Sri Pillalamarri Venkateswarlu :—Yes, Sir.

Sri Pillalamarri Venkateswaalu :—Sir, I beg to move .

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964 (as reported by the Regional Committee) be recommitted to the Regional Committee".

Mr. Speaker :—Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అధ్యక్షా, ఇది చాల simple amendment. ప్రభుత్వానికి అందరికీ ఉపయోగపడేటటువంటిది. Regional Committeeలోకూడా సక్రమంగా, ఆ procedure అంతాకూడా జరిగి, దాని మీద అనుమానాలు ఏమైనా వ్యక్తపరుస్తూవచ్చారు. Regional Committeeలో ఇది చర్చించినప్పుడు, ఈ G. O లు పాపము వారిదగ్గరలేవు. High Court udgment లేదు. ఈ operative portionకూడా లేదు. ఏమీ లేకుండా వారు చర్చించవలసినటువంటి అవసరం వచ్చింది. అలా కాకుండా మళ్ళీ Regional Committeeకి పోయేటట్లయితే, వాళ్ళు ఆలోచించి మళ్ళీ మనముందు వారి recommendations పెడితే ఎక్కువ ఉపయోగంగా ఉంటాయి. మన మంత్రి వర్గానికికూడా దానివల్ల కొంత వ్యవధి వస్తుంది. అప్పుడు ఇంతకంటె చక్కటి formలో ఈ బిల్లు రావడానికి అవకాశం ఉంటుంది గనుక దీనిని Regional Committeeకి పంపించాలని సూచిస్తున్నాను.

Mr. Speaker :—Your amendments are disallowed.

Sri T. Nagi Reddy :—Why, Sir ?

Mr. Speaker:—I will tell you the reason. Your amendment is to the effect that the Bill be circulated for eliciting public opinion thereon. Under Rule 128-E (2) "When the member-in-charge moves that the Bill as reported by the Regional Committee be taken into consideration, any member may move, as an amendment, that the Bill be recommitted to the Regional committee." - not for again

sending to the Select Committee. At this stage there is no question of referring to the Select Committee or for public opinion.

Sri Vavilala Gopalakrishnayya :– In page 14 of the book "Decisions from the Legislature form November 1956 to February, 1962", there is a ruling that "The Assembly is entitled to send a Bill to a Select Committee after it has been considered by the Regional Committee." మళ్ళీ చదువుతున్నాను.

"The Assembly is entitled to send a Bill to a Select Committee after it has been considered by the Regional Committee."

Mr. Speaker:— Why all this? I am allowing your amendments and putting them to vote. Let us not waste much more time. We have got only 20 more minutes and we have to finish this Bill. If it is s question of my giving a ruling, I have to study the whole thing and give my ruling and then it takes a lot of time. Now whatever you want to speak you can finish.

Sri T. Nagi Reddy:—Sir, I beg to move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964 (as reported by the Regional Committee) be referred to a Select Committee for consideration and report to the Assembly."

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964 (as reported by the Regional Committee) be circulated for eleciting public opinion thereon."

Mr. Speaker:—Amendments moved.

Sri T. Nagi Reddy :—The question is when we are asking the Bill to be sent to the Select Committee, it looked as though the Chief Minister had told us that everything has been done only after discussion in the Assembly or outside the Assembly with the Opposition parties and with the Panchayat Samithis and so on and so forth. We were not at all against the reduction of Samithis from the number in which they were existing to a smaller number. We were not against that. The whole point is the way in which Samithis have been reduced to this number;-the way in which power has been u ed to reduce certain Samithis and keep them in smaller population or smaller area and increase the population and the areas of certain other Samithis in the process of constitution is now what is being discussed. సమితుల సంఖ్య తగ్గించాలనేది అందరమూ అంగీకరించాము. నాకు కూడ అంగీకారమే. అందుచేత ఎట్లా తగ్గించాలనేది discuss చేయలేదుకదా? అయినప్పుడు ప్రభుత్వం చేసిన తగ్గింపు సక్రమంగా లేదు, కారణాలతో లేదు, ఆ కారణంచేత ఈ బిల్లులో చాల క్లాజెస్ మార్చాల్సి వస్తుంది, అందువల్ల దీనిని సెలక్ట్ కమిటీకి పంపితే జాగ్రత్తగా పరిశీలించి, విషయాలు జాగ్రత్తగా చర్చించి నిర్ణయానికి రాగలుగుతారు. ఇప్పుడు ఈ విధంగా హర్రీ బర్రీగా చేస్తే బాగుండదు. ముఖ్య మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నష్టం లేదు— 10, 15 రోజులు సెలక్ట్ కమిటీకి పంపి జాగ్రత్తగా codifiedగా చర్చించడానికి పూనుకుందాము. అప్పుడు ఈ excitement లేకుండా- వారన్నట్లు నాకు అప్పుడప్పుడు excitement వస్తుంది కొంచెం, పని సక్రమంగా లేకపోతే excitedగా ఉంటాను— పని సక్రమంగా జరగటానికి సెలక్ట్ కమిటీకి పంపుతారా అని ..

Mr. Speaker:—Perhaps sometimes, excitement is also necessary to create life in the House. Now I am putting the amendment of Sri Pillalamarri Venkateswarlu and others to vote.

The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment Bill) 1964, (as reported by the Regional Committee) be recommitted to the Regional Committee".

The amendment was declared negatived.

A poll was demanded and the House divided thus ;

(Ayes : 50; Noes : 92; Neutral : Nil)

The amendment was negatived.

Mr. Speaker :—I am putting the amendments of Sri Nagi Reddy to vote :

The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964 (as reported by the Regional Committee) be referred to a Select Committee for considerotion and report to the Assembly".

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964 (as reported by the Regional Committee) be circulated for eliciting public opinion thereon".

The amendment was declared negatived.

A poll was demanded and the House divided thus :

(Ayes : 50; Noes : 92; Neutrals : Nil.)

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964 as reported by the Regional Committee be read a second time.

The motion was declared adopted.

The Opposition pressed for a division.

The House divided :

(Ayes : 91; Noes : 49; Neutrals : Nil.)

The motion was adopted.

Mr. Speaker :-There are nine amendments for clause, given notice of by Sri Pillalamarri Venkateswarlu and others.

Sri N. Prasad Rao :—For Second reading itself we have given amendments, i.e., for "elicting public opinion" and to "refer to a Select Committee".

Mr. Speaker:—That amendment is signed by all of you.

Sri N. Prasad Rao:-That is only in to regard to Regional Committee. My amendment is to refer the Bill to theSelect Committee and public opinion.

Mr. Speaker :—You want me to put that also to vote. It is all right; and the result is also known !

CLAUSE 2

Sri N. Prasad Rao :—Sir, I beg to move :

Delete clause 2.

Mr. Speaker :—Amendment moved.

Sri Pillalamarri Venkateswarlu :—Sir, I beg to move :

In clause 2 delete the words "shall be deemed always to have been substituted".

Mr. Speaker :—Amendment moved.

Sri M. Lakshmanaswamy :—Sir, I beg to move :

In sub-section (2) of new Section 3 after the word "Government" insert the words "with the consultation of concerned Samithis and Zilla Parishads".

Mr. Speaker :—Amendment moved.

Sri P.llalamarri Venkateswarlu :—Sir, I beg to move :

Delete sub-section (3) of New Section 3.

Mr. Speaker :—Amendment moved.

Sri P. Rajagopala Naidu :—Sir, I beg to move :

Add the following as new proviso after existing proviso in sub-section (3) of New Section 3 :-

"No such notification shall whatsoever take or have effect unless sufficient opportunity of not less than three weeks time is given to make objections thereto (if any)".

Mr. Speaker :—Amendment moved.

Sri T. Nagi Reddy :—Sir, I beg to move :

Substitute the following for sub-section (1) (i) of New Section 3.

"(i) Declare any area in the Taluk to be a block having geographical contiguity, the population and area of which is more or less equal in relation to other blocks after obtaining the opinion of the members of the Panchayat committees of that Block and having given due consideration and weight to their opinion and specify the name of the block".

Add the following at the end of sub-section (2) of New Section 3 :-

"Provided that the Government, before it decides, to redelimitate any Block or part thereof, the opinion of

the Panchayathi Samithi shall be obtained and due weight shall be given to their opinion and if 2/3rd members oppose the decision of the Government, redelimitating shall not take place.

Provided further that their redelimitating shall not take place within a period of ten years".

"Delete the proviso to sub-section (3) of New Section 3".

Mr. Speaker :—Amendments moved.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move :

"Delete sub-clauses (3) and (5) of New Section 3."

Mr. Speaker :—Amendment moved.

Mr. Speaker :—I will put all the amendments to vote.

Sri T. Nagi Reddy :— There is one Government amendment also. Let the hon. Minister move it and explain its purpose, Sir; then our amendments will be explained by us if he does it first, because then we will be able to understand what exactly they mean by this particular amendment.

Sri M. Lakshminarasayya :—Sir, I beg to move :

'To sub-section (2) of new section 3 to be substituted by clause 2, the following shall be added, namely :-

'Where as a result of such redelimitation of Blocks or formation of new Blocks, the entire area comprised in an existing Block is added to one or more Blocks, the said existing Block shall stand abolished.

Mr. Speaker:—Amendment moved.

శ్రీ. యమ్. యన్. లక్ష్మీనరసయ్య :— అధ్యక్షా, కొన్ని Blocks redelimitation చేసినప్పుడు, ఏదైనా portion add చేసినా subtract చేసిన, కొత్త Block form అయినపుడు పాత Block stands cancelled, abolished.

శ్రీ టి. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఇంతకుముందే నేను మూచాయగా బ్లాక్ డిలిమిటేషన్ గురించి కొన్ని విషయాలు చెప్పాను. అందుకనే చాలా క్లియర్‌కట్‌గా, డిటెయిల్డ్‌గా ఉన్న అమెండ్‌మెంటును మీ ముందర పెడుతున్నాను. మా అమెండ్‌మెంట్ ఏమిటంటే—

"Substitute the following for sub-section (1) (i) of New Section 3.

'Declare any area in the Taluk to be a Block having geographical contiguity, the population and area of which is more or less equal in relation to other Blocks after obtaining the opinion of the members of the Panchayat Committees of that Block and having given due consideration and weight to their opinion and specify the name of the block."

ఇదీ మా అమెండ్‌మెంట్, ఈ అమెండ్‌మెంట్ పెట్టవలసిన అవసరము ప్రభుత్వానికి కూడా మంచిదని నా అభిప్రాయము. సర్వాధికారులు ప్రభుత్వం తీసుకొనేదానికి బదులు, ఒక బ్లాక్‌ను డిలిమిట్ చేసేటప్పుడు, దానికి కొన్ని ప్రిన్సిపుల్స్‌ను మనం ఇన్ యూమరేట్ చేసి, ఆ ప్రిన్సిపుల్స్‌కు లోబడి బ్లాకును డిలిమిట్ చేస్తే మంచిదనే అభిప్రాయాన్ని చట్టంలోనే పెడితే-ఆ ప్రిన్సిపుల్స్‌ను మనమందరం అంగీకరించినందువల్ల-వాటికి లోబడి జరిగినటువంటి బ్లాక్స్ డిడిమిజన్‌లు సాధారణంగా అందరు అంగీకరించటానికి వీలువుంటుంది. డిలిమిటేషన్ కమీషన్ వున్నదికదా, వారు డిలిమిటేషన్ చేస్తూ వుంటారు అని మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. డిలిమిటేషన్ కమిషన్ ఎంతో మంది సభ్యులతో కూడి, ఎంతోమంది సభ్యులు చర్చించి, వారు న్యాయం అనుకొన్నది చేస్తారు. అది తప్పు కావచ్చును, ఒప్పు కావచ్చును. నేను అంగీకరిస్తున్నాడిని చెప్పను. కనీసం అందులో ఒక డెమాక్రటిక్ ప్రొసీజర్ అనేది ఒకటి వున్నది. ప్ర

